ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
7-7-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 158 పేజీలు: 12 వెల: 8.00

**తుపాకితో కాల్చుకొని అగ్నివీర్ ఆత్మహత్య**
**పిడుగుల వాన.. 24 గంటల్లో 9 మంది మృతి**
5లో

**అధికారులతో ఓ కమిటీ, మంత్రులతో మరో కమిటీ**

**రెండు దశల తర్వాత అవసరమైతే సిఎంల చర్చలు**

**డ్రగ్స్, సైబర్ నేరాల కట్టడికోసం అదనపు డిజిలతో సమన్వయ కమిటీ**

**చంద్రబాబు, రేవంత్ బృందం మధ్య గంటన్నర పైగా సాగిన చర్చలు**

**మీడియాకు వివరాలు వెల్లడించిన భట్టి విక్రమార్క, సత్య ప్రసాద్**


శనివారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో సమావేశమైన సిఎంలు చంద్రబాబు, రేవంత్, ఏపి మంత్రి అనగాని సత్యప్రసాద్

## హైదరాబాద్‌లో కొన్ని భవనాలు ఇవ్వండి: చంద్రబాబు
## ఉన్న స్థిరాస్తులన్నీ తెలంగాణవే: రేవంత్
## ఐదు గ్రామాలపై ఏపి సానుకూల స్పందన!
## ఆసక్తికరంగా సాగిన ఏపి, తెలంగాణ సిఎంల సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై6:** శనివారం సాయంత్రం ప్రజాభవన్‌లో ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమా వేశం ఆసక్తికరంగా సాగింది. గంటా 45 నిమిషాల పాటు సాగింది. నిర్ణీత సమయం 6 గంటలకే సమావేశాన్ని ప్రారంభించారు. సమావేశ ప్రారంభానికి 15 నిమిషాల ముందుగా ప్రజాభవన్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, పరిశ్రమలు,ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, బీసీ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,సిఎస్ శాంతికుమారి,పలువురు ఐఎఎస్ అధికా రులు వరుసగా చేరుకున్నారు. ఆరు గంటల సమయానికి ఏపి సిఎం చంద్రబాబునాయుడు ప్రజాభవన్‌కు చేరుకోగానే సిఎం రేవంత్,డిప్యూటీ సిఎం భట్టి,తెలంగాణ మంత్రులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. బొకేలు అందజేసి నమస్కారాలు చెప్పి ప్రజాభవన్‌లోకి తీసుకెళ్లారు. సమావేశ మందిరంలో ఇరు ముఖ్యమంత్రులు ఒకరినొకరు శాలువలతో సత్కరించుకుని బహుమతులను >>2

# విభజన సమస్యలపై 3 కమిటీలు


మీడియాతో మాట్లాడుతున్న తెలంగాణ డి.సిఎం భట్టి విక్రమార్క

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై6:** తెలుగు రాష్ట్రాల ప్రజలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్న తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీ ఆసక్తికరంగా సాగింది. పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న విభజన అంశాల పరిష్కారం కోసం ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నారా చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డి సమావేశం కావడం తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ఆసక్తిని నెలకొల్పింది. శనివారం సాయంత్రం ప్రజాభవన్‌లో గంటా 45 నిమిషాలపాటు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. సిఎంల సమావేశం ముగిసిన అనంతరం తెలంగాణ,ఏపీ మంత్రులు సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి అనేక అంశాలపై సిఎంల సమావేశంలో లోతుగా చర్చించినట్లు వెల్లడించారు. కమిటీల ద్వారా విభజన సమస్యలకు పరిష్కార మార్గాలు అన్వేషిస్తామని తెలిపారు.'గత పదేళ్లుగా పరిష్కారానికి నోచుకోని అంశాలపై సమావేశంలో మాట్లాడుకున్నాం. ఈ సమావేశంలో అనేక అంశాలపై లోతుగా చర్చలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనకు సంబంధించి ఇరు రాష్ట్రాలకు చెందిన అపరిష్కృత అంశాలపై త్వరితగతిన చర్చించుకుని ముందుకు వెళ్లాలన్న ఆలోచనతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు.విభజన చట్టంలోని పెండింగ్ అంశాలకు ఈ సమావేశంలోనే పరిష్కారం లభిస్తుందని మేం ఆశించలేదు. కాకపోతే వీటికి పరిష్కార మార్గాలు చూపించడానికి విధానపరమైన వ్యవస్థలు ఏర్పాటుకు రెండు రాష్ట్రాల సిఎంలు సహా ప్రతినిధుల బృందాలు కూలంకషంగా చర్చించి ఒక నిర్ణయానికి వచ్చామని తెలిపారు. ముందుగా రెండు రాష్ట్రాలకు చెందిన అధికారులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీ వేయాలని నిర్ణయించాం. ఈ కమిటీలో ఇరు రాష్ట్రాల సిఎస్ స్థాయి అధికారులు,రాష్ట్రానికి ముగ్గురు ఉన్నతాధికారుల చొప్పున సభ్యులు ఉంటారని, ఈ కమిటీ మరో రెండు వారాల్లో సమావేశమై వారి >>2

## 23న కేంద్ర బడ్జెట్



### 22 నుంచి పార్లమెంటు సమావేశాలు ఆరంభం

**న్యూఢిల్లీ,జులై 6:** కొత్తప్రభుత్వం కొలువుదీరినవేళ ఎన్డీయే సర్కారు పూర్తికాలపు బడ్జెట్‌ప్రవేశపెట్టేం దుకు సిద్ధం అవుతోంది. బడ్జెట్ సమావేశాలు ఈనెల 22వ తేదీనుంచి ఆగస్టు 12వ తేదీవరకూ జరుగుతాయని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్‌రిజిజు ప్రకటించారు. 23వ తేదీ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెడ తారు. మూడోసారి ప్రధానమంత్రిగా బాద్యతలు స్వీకరించిన నరేంద్రమోడీ ప్రభుత్వంలో తొలి బడ్జెట్ వస్తోంది. గడచిన ఫిబ్రవరిలో తాత్కాలిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. లోక్‌సభ ఎన్నికల కారణంగా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఆమోదించారు. ఏప్రిల్ జూన్ మధ్యకాలంలో జరిగిన సమావేశాల్లోనే ఈ బడ్జెట్ ఆమోదం పొందింది. కొత్త బడ్జెట్‌లో ఆర్థికలోటును తగ్గించడంపైనే ఫోకస్ పెట్టాలని ఈసందర్భంగా మంత్రికి ఆర్థికరంగ నిపుణులుసూచించారు.

ఉపాధికల్పన మరింత వృద్ధిసాధించేందుకువీలుగా ప్రభుత్వం అనేక కొత్త పాలసీలను కూడా తీసుకు వస్తోంది. ప్రభుత్వం ఇప్పటికే ఆర్థికలోటు ఈ సారి బడ్జెట్‌లో మరింత తక్కువగానే ఉంటుందని తెలిపింది. మూలధన వ్యయం పెంచడం, ప్రైవేటు రంగ పెట్టుబడులనుప్రోత్స హించడంతోపాటు వినియోగరంగంలో వృద్ధిని నమోదుచేయాలని సూచించారు అలాగే ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకాన్ని కూడా కార్మిక ప్రత్యక్ష సంబంధం ఉన్న రంగాలకు విస్తరించేందుకు యోచిస్తోంది. టెక్స్‌టైల్స్, లేబర్‌వంటి శాఖలకు పిఎల్‌ఐను వర్తింప చేయడంద్వారా ఉపాధి కల్పన మరింతపెరుగుతుం దని తెలుస్తోంది.

ఇప్పటికే ఆర్థికశాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో వివిధశాఖల కార్యదర్శులు ఈసమావేశాల్లో తమతమ అభిప్రాయాలు వెల్లడించారు. ఆర్థిక వ్యవహారాలు, రెవెన్యూ, ఆర్థికసేవలు, కార్పొరేట్ వ్యవహారాలశాఖల కార్యదర్శులతోపాటు ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు కూడా బడ్జెట్ సమావేశాల్లో పాలుపంచుకుంటున్నారు. ఈసందర్భంగా పారిశ్రామిక సంఘాలు దేశీయ ఉత్పత్తి రంగానికి 15శాతం రాయితీతో కూడిన పన్నురేటును అమలు చేయాలని సిఫారసుచేసాయి. మేకిన్ ఇండియా కార్యాచరణను మరింత పటిష్టంచేసేందుకు పన్ను రాయితీలు పెంచాలనిసూచించారు.


# రహదారులకు మహర్దశ

## రూ. 25 వేల కోట్ల పెట్టుబడులతో రోడ్ల నిర్మాణం, అనుసంధానం

**అమరావతి-హైదరాబాద్ నడుమ ఆరులేన్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే**

**ముప్పవరం, అమరావతి మధ్య 90 కి.మీ. రహదారి నిర్మాణం**

**అనుమతి ఇచ్చిన కేంద్రం: సిఎం చంద్రబాబు**




**విజయవాడ, జులై6, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో అమరావతి ఔటరు రింగ్‌రోడ్డుతో సహా పలు కీలక ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సముఖ తను వ్యక్తం చేసింది. అమరావతి- హైదారాబాద్ మధ్య ఆరు వరసల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణానికి అనుమతినిచ్చింది.రాష్ట్రంలో ఔటం ‘రింగ్ రోడ్డుతో సహా పలు కీలక రహదారుల ప్రాజెక్టులకు కేంద్రం అనుమతినిచ్చింది.ఈ అంశాలన్నింటిపై సిఎం చంద్రబాబు నాయుడు కీలక సమాచారాన్ని తెలిపారు.ఈ సమాచారమంతా మీడియాకు ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యాలయం అధికార యంత్రాంగం వెల్లడించింది.ఎక్స్ వేదికలో చంద్రబాబు రోడ్ల ప్రాజెక్టులకు, రాష్ట్రంలోని అన్ని కీలక రహదారుల అనుమతి లభించిన విషయాన్ని వెల్లడించారు.

సిఎం చంద్ర బాబు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించి ప్రధాని నరేంద్రమోడీతో సహా పులువురు కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర అబివృద్ధి సహకరించాలని కోరారు. ఈ క్రమంలోనే ఆయన పలు రహదారుల ప్రాజెక్టులను కేంద్రం ముందు ఉంచినట్లు వెల్లడించారు. జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో జరిపిన చర్చల్లో ప్రభుత్వ ప్రతిపాదనలకు అనుమతి లభించింది. సిఎం చంద్రబాబు సమాచారాన్ని అనుసరించి అమరావతి ఓఆర్ఆర్ ప్రాజె క్టును భూసేకరణ సహా మొత్తం రూ.20-25వేల కోట్లుకుపైగా నిర్మాణ వ్యయాన్ని భరించేందుకు కేంద్రం ముందుకు వచ్చింది. విజయవాడ తూర్పు బైపాస్ రోడ్డు ప్రతిపాదనకు ఆమోదంతెలిపింది. అమరావతి, హైదరాబాద్ మధ్య మెరుగైన అనుసంధానం కోసం ఇప్పుడున్న జాతీయ రహదారికి ప్రత్యామ్నయంగా 60-70కిమీటర్లు దూరం తగ్గే విధంగా సిక్స్ లైన్లు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణా >>2



## రేపటి నుంచి ఉచిత ఇసుక

**ప్రభాతవార్త, జులై 6, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా:** రాష్ట్రంలో ఈ నెల 8వ తేది సోమవారం నుండి నూతన ఉచిత ఇసుక సరఫరా విధానాన్ని అమలుచేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లలను ఆదేశించారు.విజయవాడ క్యాంపు కార్యాలయం నుండి ఆయన ఉచిత ఇసుక సరఫరా విధానంపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు ఈ సమావేశానికి ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, డిఎస్పీ డి.మేరీ ప్రశాంతి,పశ్చిమ జిల్లా నుండి కలెక్టర్ సి.నాగరాణి, జాయింట్ కలెక్టర్ సివి.ప్రవీణ్, జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల పాల్గొన్నారు. ఇసుక రీచ్‌లు రాష్ట్రంలో అధికంగా పశ్చిమ,ఏలూరు జిల్లాల్లోనే వున్నాయి.పశ్చిమలో ఆరు ఓపెన్ రీచ్‌లు కలవు ఆచంట మండలం కరుగోరుమిల్లి,కోడేరు,పెనుగొండ మండలంలో సిద్ధాంతం వన్ అండ్ టు నడిపూడి వన్ అండ్ టు ఉన్నాయని తెలిపారు. అబ్బిరాజుపాలెం, మాధవాయపాలెం, యలమంచిలిలంక, దొడ్డిపట్ల, చించినాడలో ఐదు డీసిలిటేషన్ పాయింట్లు వున్నాయి. పశ్చిమలో భీమవరం, ఉండి, >>2

# 'వైద్యం, ఆరోగ్యం' ప్రక్షాళన



### గత ప్రభుత్వ విధానాల కారణంగా ఈ రంగంలో పెరిగిన అలసత్వం
### వెంటనే గట్టి చర్యలు తీసుకుంటాం: మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,జూలై 6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గత ప్రభుత్వం అనుసరించిన విధానాల కారణంగా వైద్యఆరోగ్యరంగాల్లో అలసత్వం నెలకుందని తెలిపారు.రోగుల సేవల పట్ల నిర్లక్ష్యం ప్రబలిందన్నారు. ఈ వ్యవస్థను ప్రక్షాళన చేసి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌ను సాధిస్తామని ఏపి వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.విజయవాడలోని భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో జరిగిన శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకల్లో ఆయన కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాసవర్మతో కలిసి పాల్గొన్నారు. యనమల కుదురులో ఆరోగ్య కేంద్రాన్ని (ఆయుష్మాన్ సెంటర్) మంత్రి సత్యకుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా విజయవాడలో మీడియాతో సత్యకుమార్ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను నిలబెట్టే ఆస్పత్రులు నిజమైన దేవాలయాలు అన్నారు.అటువంటి దేవాలయాల పవిత్రను కాపాడే దిశలో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ఆసుపత్రి నిర్మాణానికి సహకరించిన వెలగపూడి ట్రస్ దాతృత్వం వెలకట్టలేనిదన్నారు. ఆరోగ్యరంగంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తామన్నారు.నీట్ పరీక్షల్లో అవకతవకలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

డయేరియా వంటి సీజనల్ వ్యాధుల నివారణకు దృష్టి సారించామని వివరించారు. గ్రామాల్లో కలుషిత నీటితో అతిసార కేసులు ప్రబలుతున్నాయన్నారు. పరీక్షలు నిర్వహిస్తే 240 చోట్ల కలుషిత నీరు కారణమని తేలిందన్నారు, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాకాలంలో ప్రజలు కాచి చల్లార్చిన నీరు తాగాలన్నారు. ఏ నీరు పడితే అది తాగి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు.రాష్ట్రంలో గత అయిదేళ్ల ఆర్థిక విధ్వంసం అన్నిరంగాల్లో జరిగిందన్నారు.అన్ని మంత్రిత్వ శాఖలుఈ ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయన్నారు.వైద్యరంగంలో అనేక అక్రమాలు, అవకతవకలు జరిగాయి. వీటిపై >>2

# మావోయిస్టు దళ కమాండర్ అరెస్టు

**పేలుడు సామాగ్రి స్వాధీనం**

**ఓ సానుభూతి పరుని కూడా అరెస్టు చేసిన పోలీసులు**

**చింతూరు జూన్ 6 ప్రభాతవార్త:** చింతూరు పోలీసులు సిపిఐ(మావోయిస్టు) పార్టీకి చెందిన పిపిసియం దళకమాండర్ సోడి బామన్, జడ్డి నాగేశ్వరరావు అనే సానుభూతిపరుడిని శనివారం అరెస్టు చేసి,వారి వద్ద నుంచి పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్టు ఒయస్‌డి మహేశ్వర్‌రెడ్డి వెల్లడించారు. చింతూరు పోలీసు స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఒయస్‌డి మాట్లాడుతూ స్పెషల్‌పార్టీ పోలీసులు, సిఆర్‌పియఫ్ బలగాలు కూంబింగ్ నిర్వహిస్తుండగా ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులను ఆనుకోనిఉన్న మల్లంపేట అటవి ప్రాంతంలో >>2

# డిఆర్‌ఎం వినీత్‌సింగ్ అరెస్టు


రైల్వే డిఆర్‌ఎం వినీత్ సింగ్ సహా మరో నలుగురిని అరెస్టు చేసి కోర్టుకు తీసుకెళ్తున్న సిబిఐ అధికారులు

### ద.మ. రైల్వే గుంతకల్లు డివిజన్‌లో భారీ అవినీతి వ్యవహారం
### మరో నలుగురు రైల్వే సిబ్బంది, ఇద్దరు రైల్వే కాంట్రాక్టర్లను కూడా అరెస్టు చేసిన సిబిఐ

**గుంతకల్లు రైల్వే, జులై 6 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ చరిత్రలో తొలిసారిగా డిఆర్‌ఎంగా పని చేస్తున్న డివిజనల్ రైల్వే అత్యున్నత అధికారి వినీత్‌సింగ్ సహా మరో నలుగురు రైల్వే సిబ్బందిని, లంచం ఇవ్వజూపిన ఇద్దరు రైల్వే కాంట్రాక్టర్లను కేంద్ర నిఘా సంస్థ సిబిఐ అరెస్టు చేసింది. ఈమేరకు న్యూఢిల్లీకి చెందిన సిబిఐ అవినీతి నిరోధక విభాగం-111, డిప్యూటీ ఎస్పీ జైకుమార్ భర్టియ అదనపు డిఆర్‌ఎంకు సూచన ప్రాయంగా తెలియజేశారు.

భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 61(2)-బిఎన్ఎస్, అవినీతి నిరోధకచట్టం, 1988 (2018సవరణ) లోని సెక్షన్ 07, 08, 09, 10, 12ప్రకారం దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్‌గా పనిచేస్తున్న వినీత్‌సింగ్‌తో పాటు సీని యర్ డిఎఫ్ఎంగా పని చేస్తున్న కుందా ప్రదీప్ బాబు, గతంలో గుంతకల్లు సీనియర్ డిఇఎస్ కో-ఆర్డినేషన్‌గా పనిచేస్తూ, ప్రస్తుతం సికింద్రాబాద్‌లో డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ ట్రాక్‌గాపని చేస్తున్న యు.అక్కిరెడ్డి, స్థానిక ఇంజినీరింగ్ విభాగంలో ఆఫీస్ సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న ఎం.బాలాజీ, స్థానిక గతిశక్తి విభాగం చీఫ్ ప్రాజెక్టు మేనేజర్ కార్యాలయంలో అకౌంట్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న డి.లక్ష్మిపతి రాజులతో పాటు రైల్వే అధికారులకు లంచం ఇవ్వజూపిన హైదరాబాద్‌కు చెందిన రహమతుల్లా, బెంగళూరుకు చెందిన రమేష్‌కుమార్‌రెడ్డి అనే రైల్వే కాంట్రాక్టర్లను కూడా అరెస్టుచేసి, కర్నూలు ఎసిబి కోర్టులో హాజరు పరిచేందుకు తీసుకెళ్లారు. >>2



హైదరాబాద్‌లోని ప్రజాభవన్ వద్ద సిఎం చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న తెలంగాణ సిఎం రేవంత్, డి.సిఎం. భట్టి

# రహదారులకు మహర్దశ


>> నికి కేంద్రం ప్రాథమికంగా అనుమతినిచ్చింది. శ్రీసత్యసాయి జిల్లాలోని కొడికొండ నుంచి మేదర మెట్ల వరకు తలపెట్టిన ఎక్స్‌ప్రెస్‌వేని అమరావతితో అనుసంధానిస్తూ, మేదరమెట్ల-అమరావతి మధ్య 90 కి.మీ పొడవైన గ్రీన్‌ఫీల్డ్ హైవేని నిర్మించాలన్న ప్రతిపాదనపై అనుకూలరీతిలో కేంద్రం స్పందించింది. ఓఆర్ఆర్ సహా ఈ రహదారుల నిర్మాణం ఆరంభమయితే రెండు, మూడు ఏళ్లలోనే పలు మార్పులు వస్తాయి. రాజధాని అమరావతితో పాటు, మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో కొత్తదనం శోభిస్తోంది. మౌలిక వసతుల కల్పన కూడా వేగంగా ముందు సాగుతాయి. అభివృద్ధి వేగవంత అవుతుంది. ఆర్థికకార్యకలాపాలు బలీయమై, ముందుకు సాగుతాయి. అమరావతికి మెరుగైన అనుసంధాన ఏర్పడితే, పెట్టుబడిదారులు వరుసలు కడతారని సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. లక్షల సంఖ్యలో ఉపాధి అవకాశాలు ఏర్పడతాయి. ఇన్నర్‌రింగ్ రోడ్డు(ఐఆర్ఆర్) ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వ విరమించుకుంది. విజయవాడ - హైదరాబాద్ మధ్య ప్రస్తుతం 270.7 కిమీటర్లు పొడవైన జాతీయ రహదారి ఉంది. దాన్ని ఆరు వరుసలకు విస్తరించేందుకు కేంద్రం అంగీకారం తెలిపింది. అమరావతి-హైదారాబాద్ మధ్య దూరం తగ్గించేందుకు, నేరుగా కనెక్టివిటీ ఏర్పడేందుకు, గ్రీన్‌పీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. దేశంలో ప్రస్తుతం రూ.వేల కోట్ల వ్యయంతో 20కిపైగా ఎక్స్‌ప్రెవేల నిర్మాణం జరుగుతుంది. హైదారాబాద్, అమరావతి మధ్య ఎక్స్‌ప్రెస్ హామీ విభజన చట్టంలోను ఉంది. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణానికి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆమోదం తెలిపారు. ఇది కార్యచరణకు నోచుకుంటే ఇప్పుడున్న హైవేపై వత్తిడి తగ్గుతుంది. అమరావతి-హైదారాబాద్ మధ్య దూరం 60-70 కిలో మీటర్లు వరకు తగ్గుతుంది.

విజయవాడ తూర్పు బైపాస్ రహదారి ప్రతిపాదనకు కేంద్రాన్ని అనుమతినివ్వా లని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. విజయ వాడ వెస్ట్‌వైపు నుంచి చిన్న అవుటపల్లి నుంచి కాజా వరకు 47,8 కిలో మీటర్లు ఆరులైన్లు రహ దారి నిర్మాణ దాదాపుగా తుదిదశకు వచ్చింది. ఈ క్రమంలో విజయవాడ ఈస్ట్ బైపాస్ రోడ్డు ప్రతిపాదనకు ఆమోదంతెలపాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. ముప్పవరం - అమరావతి మధ్య 90కిలో మీటర్లు రహదారి నిర్మాణ ప్రతిపాదనకు సముఖత వ్యక్తమైంది. వీటిన్నంటికి కేంద్రం అంగీకరించింది. సంబంధింత అంశాలు కార్యచరణకువస్తే రాష్ట్రం పురోగతి దిశలో ముందుకు దూసుకుని పోతుందని సిఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

# కమాండర్ అరెస్టు

>> వీరు ఇరువురు తారసపడటంతో బలగాలు వెంబడించి పట్టుకున్నాయని, వారి వద్ద ఉన్న సంచులను తనిఖీచేయగా ప్రెజర్‌కుక్కర్, గ్రేనేడ్లు 2, వైర్లు, ఇనుపముక్కలు, బ్యాటరీ స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. సోడె భామన్ దాదాపు 24 ఘటనల్లో పాల్గొన్నట్టు విచారణలో వెల్లడి అయ్యిందని ఆయన తెలిపారు.

ఈ విలేకరుల సమావేశంలో చింతూరు సిఐ గజేంద్ర, యస్.ఐ.శ్రీనివాస్ ,సిఆర్‌పియఫ్ ఎసి యం.రాధ పాల్గొన్నారు.



చంద్రబాబుకు జ్ఞాపికను బహూకరిస్తున్న రేవంత్, భట్టి

# సమస్యలపై 3 కమిటీలు

>> స్థాయిలో పరిష్కారం లభించే అంశాలపై చర్చిస్తుందన్నారు. ఉన్నత స్థాయి అధికారులతో కూడిన కమిటీ ద్వారా అనేక సమస్యలు పరిష్కరించుకుంటామన్నారు. ఈ ఉన్నత స్థాయి అధికారుల కమిటీ ద్వారా కూడా పరిష్కారం కాని అంశాలు ఏమైనా ఉంటే రెండు రాష్ట్రాల మంత్రులతో కూడిన మరో కమిటీని వేయాలని నిర్ణయించామని తెలిపారు. అపరిష్కృత అంశాలపై ఈ మంత్రుల కమిటీ సమావేశమై చర్చిస్తుందని, మంత్రుల కమిటీలో పరిష్కారమైన అంశాలను ముఖ్య మంత్రుల స్థాయిలో అంగీకరించడం జరుగుతుందన్నారు. ఒకవేళ మంత్రుల కమిటీ ద్వారా కూడా పరిష్కారం కాని అంశాలుంటే ముఖ్యమంత్రుల స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, అక్కడ పరిష్కారమార్గం కనుగొనాలని నిర్ణయించామని వివరించారు. ఈ విధంగా మొత్తం మూడు దశల్లో సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణ సిద్ధం చేశామని, సిఎంల సమావేశంలో ప్రాథమికంగా తీసుకున్న నిర్ణయం ఇదేనన్నారు.

ఇక, ఇదే సమావేశంలో మరో అతి ముఖ్యమైన నిర్ణయం కూడా తీసుకున్నామని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా యాంటీ నార్కోటిక్స్ డ్రైవ్ చేపడుతోందని, అడిషనల్ డిజి స్థాయి అధికారి నేతృత్వంలో ఓ వ్యవస్థను ఏర్పాటు చేసి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా కఠిన నిర్ణయాలు తీసుకున్నామని, సైబర్ క్రైమ్ అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. యాంటీ డ్రగ్స్, సైబర్ నేరాల కట్టడి కోసం రెండు తెలుగు రాష్ట్రాలు సంయుక్తంగా కార్యాచరణ చేపట్టాలని నిర్ణయించాం' అని భట్టి విక్రమార్క వెల్లడించారు. గంజాయి, డ్రగ్స్‌ను, సైబర్ నేరాలను అరికట్టేందుకు అదనపు డిజిపిస్థాయి అధికారులతో రెండు తెలుగు రాష్ట్రాలు కలిపి ఒక సమన్వయ కమిటీని వేసుకొని సమర్థవంతంగతా పనిచేయగలిగితే సత్ఫలితాలు వస్తాయని భావిస్తున్నామన్నారు. ఈ మేరకు సమావేశంలో విధానపరమైన నిర్ణయం తీసుకున్నామని, ఇవే సమావేశానికి చెందిన అంశాలు అని భట్టి వివరించారు.

తర్వాత ఎపి మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ... తెలుగు జాతి హర్షించే రోజు అని వ్యాఖ్యానించారు. విభజన సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకునేం దుకు సిఎంలు ముందుకు రావడం శుభ పరిణామ మన్నారు. విభజన సమస్యలను పరిష్కరించుకునేం దుకు అధికారులు, మంత్రుల కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎపిలో గంజాయిని అరికట్ట డానికి మంత్రులతో కూడిన సబ్‌కమిటీని వేశామన్నారు. ఎపి నుంచే గంజాయి తెలంగాణకు వస్తుందని ఇక్కడి సిఎం అంటున్నారని, అందుకని రెండు రాష్ట్రాల్లో ఈ సమస్యను అరికట్టేందుకు సమన్వయ కమిటీ ద్వారా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రెండు వారాల్లో అధికారుల కమిటీ విధివిధానాలు ఖరారు చేస్తామన్నారు. విభజన చట్టంలోని అన్ని అంశాలను అధికారుల కమిటీ చర్చిస్తుందన్నారు. మీడియా సమావేశంలో తెలంగాణ మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రబాకర్, ఏపీ మంత్రులు బీసీ జనార్ధన్‌రెడ్డి, కందుల దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు.



శనివారం హైదరాబాద్‌లో ఉన్నతస్థాయి భేటీకోసం వచ్చిన ఎపి సిఎం చంద్రబాబుకు కాళోజీ పుస్తకం 'నా గొడవ'ను బహూకరిస్తున్న సిఎం రేవంత్

# హైదరాబాద్‌లో కొన్ని భవనాలు ఇవ్వండి

>> అందజేసుకున్నారు. ఎపి నుంచి సిఎం చంద్రబాబునాయుడుతో పాటు మంత్రులు కందుల దుర్గేశ్, అనగాని సత్యప్రసాద్, బిసి జనార్దన్‌రెడ్డి, సిఎస్ నీరబ్‌కుమార్, అధికారులు కార్తికేయ మిశ్రా, రవిచంద్ర పాల్గొన్నారు. సాయంత్రం 6.10 గంటలకు ప్రారంభమైన సమావేశం 7.45 నిమిషాలకు ముగిసింది. ప్రజాభవన్‌లో జరిగిన భేటీలో విభజన సమస్యలను చర్చించారు. విభజన అంశాలపై లోతుగా చర్చ జరిగింది. రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఆర్డినెన్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో కలువబడ్డ 7 మండలాలు తిరిగి తెలంగాణలో చేర్చాలని తెలంగాణ సిఎం రేవంత్ ప్రతినిధి బృందం ఎపిని కోరినట్లు తెలిసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 1000 కి.మీ. మేర విస్తారమైన తీర ప్రాంతంలో తెలంగాణకు భాగం కావాలని తెలంగాణ కోరినట్లు సమాచారం. తెలంగాణకు కూడా టిటిడిలో భాగం కావాలని, తెలంగాణకు 558 టిఎంసీ నీటిని కేటాయింపు చేయాలని తెలంగాణ కోరినట్లు సమాచారం. విద్యుత్ బకాయిలపై ఏపీ ప్రస్తావించగా బకాయిలు చెల్లంచేది లేదని తెలంగాణ వెల్లడించినట్లు సమాచారం. పైగా తెలంగాణ విద్యుత్ సంస్థలకు, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థలు రూ. 24,000 కోట్ల బకాయిలు ఉన్నాయని పేర్కొన్నట్లు సమాచారం. విద్యుత్ బకాయి లెక్కలు ఇరు రాష్ట్రాల అధికారులు సిఎంల ముందుంచారని తెలిసింది. తెలంగాణకు ఓడ రేవులు లేవు. అందువల్ల విభజనలో భాగంగా ఆంధ్రాలోని కృష్ణపట్నం, మచిలీపట్నం, గంగవరం పోర్ట్స్‌లో భాగం కావాలంటూ ప్రస్తావన చేసినట్లు సమాచారం. విభజన చట్టంలో ఉన్న ఆస్తులు, అప్పులపై చర్చించినముఖ్యమంత్రులు హైదరాబాద్‌లోని కొన్ని భవనాలు ఎపికి ఇవ్వాలని చంద్రబాబు కోరినట్లు తెలుస్తోంది. అయితే... హైదరాబాద్‌లో ఉన్నస్థిరాస్థులు మొత్తంతెలంగాణకు చెందుతాయని చెప్పిన రేవంత్ స్థిరాస్తులు ఎపికి ఇవ్వడానికి నిరాకరించినట్లు సమాచారం. అవసరమైతే ఢిల్లీలోని ఎపి భవన్ తరహాలో హైదరాబాద్‌లో భవనం కట్టుకోవడానికి అనుమతి ఇస్తామని రేవంత్ చెప్పారని సమాచారం. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ఐదు గ్రామాలను తమకుఇవ్వాలని సిఎం రేవంత్ కోరారు. ఈ విజ్ఞప్తికి చంద్రబాబు నుంచి సానుకూలస్పందన వచ్చినట్లు తెలుస్తోంది. లేని పక్షంలో ఈ వ్యవహారంపై కేంద్ర హోంశాఖకు లేఖ రాయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ భేటీలో ప్రధానంగా రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం షెడ్యూల్ 9,1లో పేర్కొన్న ఆస్తుల పంపకాలు, విభజన చట్టంలో పేర్కొన్న సంస్థల పంపకాలు, ఆంధ్రప్రదేశ్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ అంశాలు, ఉమ్మడి సంస్థలు చేసిన అప్పులు, చెల్లింపులపై చర్చించరాని సమాచారం.

THE GOVERNMENT OF BODOLAND
Results of 06/07/2024
M.R.P. ₹.10/-

DrawDate on:06/07/24

NAGARAJA SERIES Dr No:1
1st Prize Rs.5000/- NE 847173
2nd Prize Rs.1000000/- 755344
3rd Prize Rs.7000/- 05814
4th Prize Rs.3500/-
01497 15569 21110 25598 43545
44069 45109 45196 75879 79879
5th Prize Rs.200/-
2187 2524 2942 4490 5068
6323 7235 8056 8359 8533
6th Prize Rs.100/-
1032 1039 1479 5768 6380
6741 8065 9205 9299 9655
7th Prize Rs.50/-
094 131 217 354 488
599 663 737 842 995
8st Prize Rs.100000/- 847173
9st Prize Rs. 50000/- 47173
10st Prize Rs. 30000/- 7173
11st Prize Rs. 1000/- 173
12st Prize Rs. 100/- 73
13st Prize Rs. 10/- 3

SINGAM SERIES Dr No:1
1st Prize Rs.5000/- SL 724431
2nd Prize Rs.1000000/- 178923
3rd Prize Rs.7000/- 08920
4th Prize Rs.3500/-
04180 13742 28585 33096 49237
55408 68516 71935 76043 84269
5th Prize Rs.200/-
1312 2751 4028 5098 5115
5692 7910 8114 8168 9045
6th Prize Rs.100/-
3310 4676 5011 5268 5320
5382 5714 5793 9694 9832
7th Prize Rs.50/-
078 148 241 318 426
515 641 766 801 934
8st Prize Rs.100000/- 724431
9st Prize Rs. 50000/- 24431
10st Prize Rs. 30000/- 4431
11st Prize Rs. 1000/- 431
12st Prize Rs. 100/- 31
13st Prize Rs. 10/- 1

DrawDate on:06/07/24

KUIL SERIES Dr No:1
1st Prize Rs.5000/- KL 135718
2nd Prize Rs.1000000/- 945993
3rd Prize Rs.7000/- 74691
4th Prize Rs.3500/-
02405 25871 39917 44268 57370
60669 61674 71409 74788 90827
5th Prize Rs.200/-
0342 3384 4038 5275 5399
5515 6267 7511 8544 9193
6th Prize Rs.100/-
0649 1009 1020 2282 2508
2756 3192 7703 7846 9063
7th Prize Rs.50/-
085 176 219 389 426
562 653 759 812 922
8st Prize Rs.100000/- 135718
9st Prize Rs. 50000/- 35718
10st Prize Rs. 30000/- 5718
11st Prize Rs. 1000/- 718
12st Prize Rs. 100/- 18
13st Prize Rs. 10/- 8

ROSA SERIES Dr No:1
1st Prize Rs.5000/- SH 606814
2nd Prize Rs.1000000/- 766967
3rd Prize Rs.7000/- 65333
4th Prize Rs.3500/-
03737 13614 24790 30514 34496
39369 52166 86620 94557 96630
5th Prize Rs.200/-
0327 0527 2617 5024 5687
5820 5882 6915 8706 9640
6th Prize Rs.100/-
0997 2312 4886 5455 6133
7302 8518 8635 9181 9229
7th Prize Rs.50/-
022 111 224 345 474
541 665 753 824 977
8st Prize Rs.100000/- 606814
9st Prize Rs. 50000/- 06814
10st Prize Rs. 30000/- 6814
11st Prize Rs. 1000/- 814
12st Prize Rs. 100/- 14
13st Prize Rs. 10/- 4

DrawDate on:06/07/24

DEAR SERIES Dr No:1
1st Prize Rs.5000/- CC 243292
2nd Prize Rs.1000000/- 511812
3rd Prize Rs.7000/- 24475
4th Prize Rs.3500/-
07387 35059 47340 53854 64622
65295 68297 78690 92314 98767
5th Prize Rs.200/-
0293 0350 0933 1692 3238
3741 4172 6716 7037 9263
6th Prize Rs.100/-
0696 1067 3768 4686 4831
4970 5031 8259 9408 9969
7th Prize Rs.50/-
041 117 275 397 403
587 685 786 864 982
8st Prize Rs.100000/- 243292
9st Prize Rs. 50000/- 43292
10st Prize Rs. 30000/- 3292
11st Prize Rs. 1000/- 292
12st Prize Rs. 100/- 92
13st Prize Rs. 10/- 2

ABBLE SERIES Dr No:1
1st Prize Rs.5000/- BD 817995
2nd Prize Rs.1000000/- 782971
3rd Prize Rs.7000/- 77106
4th Prize Rs.3500/-
12303 20648 40534 44260 56062
56597 56944 65273 74165 93726
5th Prize Rs.200/-
1672 1765 2643 3766 4600
4646 5843 7436 9085 9951
6th Prize Rs.100/-
0908 1137 1711 2942 4650
4662 5082 5151 8657 9513
7th Prize Rs.50/-
021 166 294 330 438
598 674 740 852 965
8st Prize Rs.100000/- 817995
9st Prize Rs. 50000/- 17995
10st Prize Rs. 30000/- 7995
11st Prize Rs. 1000/- 995
12st Prize Rs. 100/- 95
13st Prize Rs. 10/- 5

THE GOVERNMENT OF BODOLAND
Results of 06/07/2024
M.R.P. ₹.2/-

DrawDate on:06/07/24

THANGAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 468408
2nd Prize Rs.7000/- 11485
3rd Prize Rs.3500/-
17979 39361 40617 51758 54513
62146 64888 70671 78566 98138
4th Prize Rs.200/-
0365 4674 5235 5427 5913
6528 6850 7368 9267 9636
5th Prize Rs.100/-
1469 2133 2168 2733 3460
3979 4898 5990 6597 7622
6th Prize Rs.50/-
051 104 292 308 471
511 690 744 832 963

NALLANERAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 279437
2nd Prize Rs.7000/- 75148
3rd Prize Rs.3500/-
04368 17765 31900 33489 44562
57257 80768 81644 81713 83298
4th Prize Rs.200/-
0839 1195 1435 2329 5562
5801 6085 6148 8647 9707
5th Prize Rs.100/-
0907 1310 1783 3697 4217
5058 5173 7016 7809 8872
6th Prize Rs.50/-
014 101 214 390 470
529 682 770 845 968

DrawDate on:06/07/24

KUMARAN SERIES Dr No:1
1st Prize Rs.100000/- 966536
2nd Prize Rs.7000/- 79475
3rd Prize Rs.3500/-
08545 09692 35629 36436 50896
52757 66766 70009 84292 92933
4th Prize Rs.200/-
0186 0506 0873 2223 3256
4358 4498 5527 5708 8369
5th Prize Rs.100/-
2137 2303 2939 3486 4367
5386 7851 8227 8360 8932
6th Prize Rs.50/-
085 145 238 359 409
562 613 714 808 902

VISHNU SERIES Dr No:1
1st Prize Rs.100000/- 743425
2nd Prize Rs.7000/- 36847
3rd Prize Rs.3500/-
08003 10361 15989 34526 40802
40939 56067 69671 81644 85246
4th Prize Rs.200/-
0464 0522 2872 3015 3708
3967 5027 6790 7832 8281
5th Prize Rs.100/-
0129 0642 0869 4461 5344
5900 6485 6602 7508 7581
6th Prize Rs.50/-
062 142 291 341 432
513 634 747 854 949

DrawDate on:06/07/24

SWARNALAXMI SERIES Dr No:1
1st Prize Rs.100000/- 527614
2nd Prize Rs.7000/- 73241
3rd Prize Rs.3500/-
16846 38339 38558 38999 49546
51270 73760 84661 84940 95127
4th Prize Rs.200/-
0771 1559 2963 3753 4956
5392 7172 7919 8542 9345
5th Prize Rs.100/-
0419 1587 3235 3567 4740
5960 6684 7766 7789 8094
6th Prize Rs.50/-
043 134 215 358 495
514 628 727 803 938

LION SERIES Dr No:1
1st Prize Rs.100000/- 859966
2nd Prize Rs.7000/- 94348
3rd Prize Rs.3500/-
15406 26488 37374 48904 59830
61314 61816 72503 83315 83718
4th Prize Rs.200/-
0513 2246 2254 3168 4008
4036 6367 7563 9301 9381
5th Prize Rs.100/-
1319 1367 2898 2996 3518
4117 4400 6992 7414 9203
6th Prize Rs.50/-
026 173 297 347 492
531 648 740 836 984

# పెండింగ్ అంశాలపై చర్చించాం

## తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి

### ఈ భేటీ ద్వారా నమ్మకం కలిగింది: ఎపి సిఎం చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై6:** హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఎపి సిఎం చంద్రబాబుతో సమావేశమయ్యామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. సమావేశం అనంతరం ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ముఖ్యమంత్రుల సమావేశం దాదాపు రెండు గంటల పాటు కొనసాగింది. ఆ తర్వాత చంద్రబాబు, రేవంత్‌రెడ్డిలు జూబ్లీహిల్స్‌లోని తమ తమ నివాసాలకు చేరుకున్నారు. అనంతరం రేవంత్‌రెడ్డి ట్వీట్ చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఏపీ సిఎం చంద్రబాబు, ఆ రాష్ట్ర మంత్రులు, అధికారులతో సమావేశమైనట్లు తెలిపారు. విభజన తర్వాత సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న అంశాలపై పరిష్కారం కోసం చర్చించినట్లు తెలిపారు.

హైదరాబాద్‌లో తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డితో సమావేశం అనంతరం ఎపి సిఎం చంద్రబాబు సోషల్ మీడియా ద్వారా స్పందించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో హైదరాబాద్‌లో మంత్రివర్గ సహచరులతో కలిసి సమావేశమై విభజన సమస్యలపై చర్చలు జరిపాను. చాన్నాళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు ఇరు రాష్ట్రాలకు ఆమోదయోగ్యంగా ఉండే పరిష్కారాలపై ఈ సమావేశంలో చర్చించాం. ఎపి, తెలంగాణ రాష్ట్రాలు పరస్పరం సహకరించుకునేవిధంగా చర్చలు సాగాయి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు మేలు జరుగుతుందనే నమ్మకం ఈ సమావేశం ద్వారా కలిగింది' అని చంద్రబాబు వివరించారు. ఈ సమావేశం తాలూకు ఫోటోలను కూడా చంద్రబాబు ట్వీట్ చేశారు.

**మంచి వాతావరణంలో సమావేశం జరిగింది: శ్రీధర్‌బాబు**

మంచి వాతావరణంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. విభజన అంశాలపై అధికారుల కమిటీని వేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు మరోసారి కూర్చొని చర్చిస్తారని తెలిపారు. ఏడు మండలాలు, విద్యుత్ బకాయిలు ఇలా ప్రతి అంశంపై అధికారుల కమిటీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. అప్పిటికీ పరిష్కారం కాకుంటే కేంద్రం వద్దకు వెళతామన్నారు.

# డిఆర్ఎం వినీత్‌సింగ్ అరెస్టు

>> **డిఆర్ఎం ప్రభృతులకు 14 రోజుల రిమాండ్**

దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో రైల్వే టెండర్ల విషయంలో అవినీతికి పాల్పడి సిబిఐ వలలో చిక్కిన గుంతకల్లు రైల్వే డిఆర్ఎం వినీత్ సింగ్‌తోపాటు సీనియర్ డిఎఫ్ఎం కుందా ప్రదీప్‌బాబు, సికింద్రాబాద్‌లోని జోనల్ ప్రధాన కేంద్రంలో ట్రాక్ విభాగం డిప్యూటీ చీఫ్ ఇంజినీర్‌గా పని చేస్తున్న అక్కిరెడ్డి ప్రభుతులకు కర్నూలులోని సిబిఐ ప్రత్యేక న్యాయస్థానం 14 రోజులపాటు రిమాండ్ విధించింది. డిఆర్ఎం వినీత్ సింగ్‌తోపాటు, ప్రదీప్ బాబు, అక్కిరెడ్డి, ఇంజినీరింగ్ విభాగం కార్యాలయం సూపరింటెండెంట్ బాలాజీ, గతి శక్తి సిపిఎం కార్యాలయంలో అకౌంట్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న లక్ష్మిపతి రాజు, సిఎస్ఆర్‌ప్రాజెక్టు కాంట్రాక్టర్లు రహమతుల్లా, రమేష్‌కుమార్‌రెడ్డిలను సిబిఐ అధికారులు అరెస్టు చేసి శనివారం సాయంత్రం కర్నూలు సిబిఐ న్యాయస్థానం ఇన్‌చార్జ్ న్యాయమూర్తి పాండురంగారెడ్డి ఎదుట హాజరు పరిచారు. న్యాయ మూర్తి వారికి 14 రోజుల రిమాండ్ విధించినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం.

# రేపటి నుంచి ఉచిత ఇసుక

>> తాడేపల్లిగూడెం, తణుకు, సిద్దాంత, కొడమంచిలిలో ఆరు ఇసుక స్టాక్ యార్డ్ పాయింట్లు వున్నాయి. ఈ సందర్భంగా డీసిలిటేషన్ పాయింట్లకు గోదావరి హెడ్‌వర్క్స్ కాశీ విశ్వేశ్వరరావును కస్టోడియన్ అధికారిగా నియమించడం జరిగిందని తెలిపారు గుర్తింపు పొందిన బోట్స్‌మెన్ సోసైటీల జాబితాను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. థర్డ్ ఆర్డర్ స్ట్రీములకు పంచాయితీ సెక్రటేరియన్‌లను కస్టోడియన్‌లుగా నియమించడానికి చర్చలు చేపట్టాలని తెలిపారు.

అదనపు డీసిలిటేషన్ పాయింట్లను కూడా ఏర్పాటు చేయడానికి జాబితా తయారు చేయమన్నారు. స్టాక్ పాయింట్‌లకు కస్టోడియన్ అధికారులుగా పోలీస్, రెవెన్యూ అధికారులను నియమించడానికి అవసరమైన చర్చలు చేపట్టమని సీఎస్ ఆదేశించారు. ఉచిత ఇసుక సరఫరా విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.

**ధరల నియంత్రణకు చర్యలు.**

ఏలూరు జిల్లాలో ధరల నియంత్రణకు సంబంధించి చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి ఆదేశించారు ఈ మేరకు అధికారులతో వ్యాపారులతో ఆమె సమీక్ష నిర్వహించారు రైస్ మిల్లర్లు హోల్‌సేల్ బియ్యం వ్యాపారులు పప్పు దినుసులు పంచదార వర్తకులుతో సమావేశం అయ్యారు.

రైతు బజారులలో సూపర్ ఫైన్ వెరైటీ బియ్యం, కందిపప్పు కౌంటర్లను ప్రారంభించి కంట్రోల్ చేయడం మంచిదన్నారు. తక్కువ ధరకు సరుకులను దిగుమతి చేసుకున్నప్పుడు ప్రజలకు కూడా ఆ రేట్లను అమలుచేయడం మంచిదన్నారు సమావేశానికి అధికారులు ఎస్ఎస్.సత్యనారాయణ రాజు, వై.ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రక్షాళన

>> విచారణ చేసి త్వరలోనే చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కుడా నిధులు లేకుండా చేసారన్నారు. ప్రధాని మోడీ సహకారంతో ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తా మన్నారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీతో మాట్లాడుతూ ఆయన స్వాతంత్ర సమరయోధుడు, దార్శనీకుడు, విద్యారంగంలో సంస్కరణలు తెచ్చిన మహానీయుడని కొనియాడారు.

## వారం - వర్జ్యం

తేది : 07-07-2024, ఆదివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
విదియ తె.5.00
పుష్యమి పూర్తి
వర్జ్యం మ.1.12-2.53
దు.సా.5.05-5.58
శుభసమయం : ఉ.7.30-8.20,
సా.6.50-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** పనులలో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**వృషభం :** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి. మిత్రుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**మిథునం:** రుణాలు కొంత వరకు తీరుస్తారు. ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**కర్కాటకం :** నూతన మిత్రులు పరిచయమై కొత్త పనులకు శ్రీకారం చుడతారు.

**సింహం:** బంధువుల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. గృహ నిర్మాణ యత్నాలు కలిసి వస్తాయి.

**కన్య :** వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు తొలిగి ప్రశాంతత పొందుతారు.

**తుల :** ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**వృశ్చికం:** ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుండును. వాహనయోగం. శుభవార్తలు వింటారు.

**ధనుస్సు:** కుటుంబ సభ్యుల నుండి సహాయసహకారాలు అందుతాయి. ప్రయాణాలు లాభిస్తాయి.

**మకరం:** రుణ బాధలు తొలుగుతాయి. పూర్వపు మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**కుంభం:** మిత్రుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆనందం కలుగుతుంది.

**మీనం :** చేపట్టిన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. బంధువుల నుండి ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## తెలుగు రాష్ట్రాల మీదుగా గోవాకు బైవీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు

**గుంతకల్లు రైల్వే, జులై 6 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల నుంచి గోవా వెళ్లే ప్రయాణికుల /యాత్రికుల సౌకర్యార్థం రైల్వే శాఖ ప్రస్తుతం నడుపుతున్న వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఇకపై బై వీక్లీ ఎక్స్‌ప్రెస్‌పై రైలు సర్వీసుగా నడిపేందుకు రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసింది. సికింద్రాబాద్ నుంచి వాస్కోడిగామా వెళ్లే నెంబర్ 17039 బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రతి బుధ శుక్ర వారాల్లో సికింద్రాబాద్ నుంచి ఉదయం 10-05 గంటలకు బయల్దేరి డోన్‌కు మధ్యాహ్నం 03:20/25, బళ్లారి 06:35/40, వాస్కోడిగామాకు తెల్లవారు జామున 05:45 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో వాస్కోడిగామా నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 17040 బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రతి గురు, శనివారాల్లో ఉదయం 7:00 గంటలకు వాస్కోడిగామా నుంచి బయల్దేరి బళ్లారి సాయంత్రం 7:25/30, డోన్ రాత్రి 10:40/55, సికింద్రాబాద్‌కు ఉదయం 6:20 గంటలకు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మద్యంలో కాచిగూడ, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, గద్వాల్, కర్నూలు సిటీ, డోన్, గుంతకల్లు, బళ్లారి, హొస్పేట్, కొప్పల్, గదగ్, హుబ్లీ, ధార్వాడ్, లోండా, క్యాసిల్‌రాక్, కులెం, సాన్వోర్‌డెమ్, మడగావ్ స్టేషన్లలో నిలుస్తోంది.



## వృర్థాలను వృధాగా వృద్ధిచేయకండి.. వాటిని శాస్త్రీయంగా వినియోగించండి

### - ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**విజయవాడ, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధి:** వృర్థాలను వృధాగా వృద్ధి చేయడం సరికాదని, వాటిని వినియోగించే ప్రక్రియను శాస్త్రీయంగా నిర్వహించాలని ఏపీ ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల అధికారులకు సూచించారు. వీటిపై అవగాహన కోసం గ్రామాల్లో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై వర్క్‌షాప్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చెత్తాచెదారం వృధాగా పడేసి గార్బేజ్ పెంచడం సరికాదన్నారు. వాటి నుంచి విద్యుత్తు. ఎరువుల తయారీ విధానాలను ప్రోత్సహించాలన్నారు. విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో ఘన, ద్రవ, వ్యర్థాల నిర్వహణపై ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఆయన పరిశీలించారు. వ్యర్థాల విషయంలో సృజనాత్మకంగా ఆలోచించి పునర్వినియోగిస్తే పారిశుద్ధ్య అధిగమించవచ్చన్నారు. గ్రామాల్లో ఘన ,ద్రవ వ్యర్థాల నిర్వహణకు అనుసరించాల్సిన విధానాలు, వాటి నుంచి ఎటువంటి ఉత్పత్తులు సాధించవచ్చన్న అంశాలపై సాలిడ్ లిక్విడ్ రిసోర్సు మేనేజ్‌మెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో గార్బేజ్ టు గోల్డ్ పేరుతో ఒక ప్రదర్శన నిర్వహించారు. చెట్ల నుంచి రాలే ఆకులను, పోడి చెత్తను ఊడ్చిన తరువాత తగలబెట్టడం వల్ల వాతావరణ కాలుష్యం పెరుగుతుందన్నారు. వాటిని కంపోస్టుగా మారిస్తే ఎరువుగా ఉపయోగ పడుతుందన్నారు. ఈ విషయంలో స్థానిక సంస్థలు తగిన రీతిలో చర్యలు చేపట్టాలన్నారు. రీ సైకిల్‌గాని వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించకుండా చూడాలని కోరారు. స్థానిక సంస్థలకు వ్యర్థాలు, పారిశుద్ధ్య నిర్వహణ ఒక సవాల్‌గా మారుతుందన్నారు. శాస్త్రీయ దృక్పథంతో ఘన, ద్రవ, వ్యర్థాలను నిర్వహించడంపై అధ్యయనాలు జరుగుతున్నాయన్నారు.

పరిసరాల పరిస్థితుల్లో కాలుష్యాన్ని పెంచే చర్యలను నిరోధించడంలో ప్రజలు స్థానిక సంస్థలకు సహకరించాలన్నారు. ప్లాస్టిక్ తదితరాల వినియోగాన్ని పూర్తిగా నియంత్రించడం మంచిదన్నారు.

వాతవరణ కలుషితంగా కాపాడుకోవాల్సిన కనీస పౌర బాధ్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు.

## డిజిపిని కలిసిన బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు 'కేసన'

**అమరావతి, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం డిజిపి ద్వారకా తిరుమలరావును మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు డిజిపికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శంకరరావు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో బిసి కులాల వారిపై జరిగిన దౌర్జన్యాలు, హత్యలు, మాన భంగాలు తిరిగి పునరావృతం కాకుండా, శాంతి భద్రతలు కాపాడాలని కోరారు. నిబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణకు మారుపేరైన తిరుమలరావు డిజిపిగా నియమించటం పట్ల సిఎం చంద్రబాబునాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. గత ఐదేళ్లుగా కుల, మత, వర్గ బేధం లేకుండా అసాంఘిక శక్తులు, అరాచక పరిస్థితులు కల్పించారని, ఇలాంటి వారిపై ఉక్కుపాదంతో అణచివేయాలని శాంతి భద్రతలకు ఆటంకం కల్గిస్తున్న వారిని చట్టపరంగా శిక్షించాలని కోరారు. చట్టం ఎవరి చుట్టం కాదని, వారి సర్వీసులో రాజకీయ జోక్యం కల్గించరాదని పేర్కొన్నారు.



శనివారం సాయంత్రం డిజిపిని కలిసి అభినందనలు తెలియజేస్తున్న కేసన శంకరావు, క్రాంతికుమార్ ,బిసి నాయకులు

## శనీశ్వరస్వామికి తైలాభిషేకం విశేష అలంకరణ

**శ్రీకాళహస్తి, జూలై 6 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీత మైంది. అంతేకాక శనివారం ఆలయంలో నిలువెత్తుగా దర్శనమిస్తున్న అభయవెంకటేశ్వర స్వామికి ప్రత్యేకాభిషేకాలు నిర్వహించారు. ఇక ఇక్కడి ఆలయంలో వెలసిన వెంకన్న స్వామి వచ్చిన భక్తులకు అభయమిస్తున్నట్లు చేయి నిలువుగా ఉంటూ అభయమిస్తున్నట్లు మలచి ఉన్నారు. శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకొని వచ్చిన వెంటనే శనీశ్వరాలయానికి ముందు అభయ వెంకటేశ్వరస్వామి దర్శనమిస్తారు. ఆయనకు అర్చకులు విశేషాభిషేకాలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు. శనివారం శనీశ్వరునికి విశేష పూజలు, షోడషాభిషేకాలు జరిపించారు. వేదపండితులు, అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది. శనివారం స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి దంపతులు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరరాభిషేకం జరిపించుకున్నారు.



## పారదర్శకత గురించి మీరు మాట్లాడొద్దు

### - వైఎస్సార్సీ నేత 'బొత్స'కు మంత్రి అచ్చెన్నాయుడు కౌంటర్

**అమరావతి, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలపై టిడిపి సీనియర్ నేత, మంత్రి అచ్చెన్నాయుడు కౌంటర్ ఇచ్చారు. భలే జోకులేస్తున్నారు.. బొత్స.. పారదర్శకత గురించి మీరు, జగన్ మాట్లాడితే నవ్విపోతారు అని వ్యాఖ్యానించారు. పారదర్శకతకు పాతరేసింది మీరు అని అన్నారు. మీ పార్టీ, ప్రెస్‌మీట్‌లు కూడా లైవ్ కాకుండా ఎడిట్ చేసి ఇవ్వాలని ఆదేశించే నాయకత్వంలో మీరు పనిచేస్తున్నారు. అంటూ వ్యాఖ్యానించారు. దయచేసి పారదర్శకత, వాస్తవాలు వంటి పెద్దపెద్ద పదాలు మీరు వాడొద్దు.. అని పేర్కొన్నార. ప్రజలకు అన్ని విషయాలు తెలుసునని, సమావేశమయ్యాక అన్నీ తెలుస్తాయని తెలిపారు.

## నన్నయవర్సిటీపై సిఐడి న్యాయ విచారణ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 6, ప్రభాతవార్త :** నియోజకవర్గంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉన్న నన్నయ యూనివర్సిటీలో జరిగిన అవినీతిపై సీఐడీ విచారణ చేయిస్తామని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. నన్నయ యూనివర్సిటీ ప్రాంగణంలో విలేఖరులతో మాట్లాడుతూ 2019-24 మధ్య కాలంలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరిగాయని ప్రతీ విభాగంలోనూ అక్రమాలకు పాల్పడి పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే అనుచరులను బోర్డు సభ్యులుగా వేసి అక్రమాలకు పాల్పడ్డారని దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి, ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి నన్నయ యూనివర్సిటీ ప్రతిష్టను కాపాడతామన్నారు. జరిగిన అక్రమాలపై అంటే ఉద్యోగ నియమాకాలు, డీడీలు విచారణ చేపట్టి అవినీతిని బయటకు తీస్తామని అన్నారు. ఈరోజు యూనివర్సిటీలో వివరాలను సేకరించి రిజిస్టర్ వద్దకు వెళ్లగా అందుబాటులో లేరని, ఆ వివరాలను కోరినట్లు తెలిపారు. పూర్తి సమాచారం సేకరించి నివేదిక తయారు చేస్తున్నామని అన్నారు.



## భక్తులను మోసగిస్తే జరిమానా !

### అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్‌రద్దు: ఇఒ

**తిరుమల, జులై 6ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమలకు కాలినడకన వచ్చే భక్తులకు అధిక ధరలకు మంచినీళ్ళ సీసా, ఇతర తినుబండారాలు విక్రయిస్తే దుకాణాల లైసెన్స్ రద్దుచేయడం జరుగుతుందని టిటిడి ఈఓ జె.శ్యామలరావు హెచ్చరించారు. అంతేగాక ఆ దుకాణంనుండి 25వేల రూపాయలు వరకు జరిమానా వసూలుచేయడం జరుగు తుందన్నారు. నిర్ణీత ధరలు, టిటిడి నిర్దేశించిన ధరలకే ఆహార పదార్థాలు, మంచినీటి సీసాలు విక్రయించాలన్నారు. ఇటీవల శ్రీవారిమెట్టుమార్గంలో షాపు నంబర్ 3లో మంచినీళ్ళసీసాను 50 రూపాయలు విక్రయించడం, ఖాళీసీసా ఇస్తే 20రూపాయలు మాత్రమే భక్తులకు వెనక్కు ఇచ్చారని ఫిర్యాదు అందింది. ఈఓ శ్యామలరావు విచారణకు ఆదేశించారు. జెఈఓ వీరబ్రహ్మం రెవెన్యూఅధికారులతో తనిఖీల్లో అధిక ధరలకు విక్రయించినట్లు తేల్చారు. దీంతో 25 వేల రూపాయలు జరిమానా విధించామన్నారు.



## పారదర్శకంగా ఇసుక! - తేడా వస్తే చర్యలు: కలెక్టర్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 6, ప్రభాతవార్త :** ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈనెల 8వ తేదీ నుంచి ఉచిత ఇసుక విధానాన్ని జిల్లాలో పటిష్టవంతంగా అమలు చేసేందుకు అధికారులు కృషిచేయాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్‌కుమార్ ఆదేశించారు. అమలాపురం కలెక్టరేట్‌లో సమావేశ మందిరంలో శనివారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ (డీఎల్ఎస్సీ) సమావేశం జరిగింది. జిల్లాలోని వివిధ ఇసుక స్టాక్ పాయింట్లలో నిల్వలు, ఉచిత విధానం అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 8వతేదీ సోమవారం నుంచి ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించిందన్నారు. జిల్లాలో ప్రస్తుతం రావులపాలెం, కొత్తపేట, ఆలమూరు, కపిలేశ్వరపురం మండలాల్లో 7 ఇసుక నిల్వ కేంద్రాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆయా కేంద్రాలకు సంబంధించి ఎంత ఇసుక అందుబాటులో ఉందో ఆదివారం లోపు అధికారులు తిరిగి అంచనా వేయాలన్నారు. ఈ ఏడు స్టాక్ పాయింట్లను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని స్టాక్ పాయింట్లకు ఇంచార్జిలను నియమిస్తామన్నారు. నిల్వ కేంద్రాల వద్ద రెవెన్యూ పోలీస్ సిబ్బంది ఉంటారన్నారు. ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు మాత్రమే ఇసుక సరఫరా చేస్తామన్నారు. ఆయా ఇసుక నిల్వ కేంద్రాలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటాయన్నారు. మండల తహసీల్దారు నిల్వ కేంద్రం ఇంచార్జిగా వ్యవహరిస్తాయన్నారు. ఏ స్టాక్ పాయింట్లలో ఇసుక ఎంత క్వాంటీటీలో నిల్వ ఉందో భూగర్భ గనుల శాఖ వెబ్‌సైట్లో సమాచారం ఉంటుందన్నారు. భవన నిర్మాణాలకు ఇసుక కావాల్సిన వారు సొంతగా వాహనాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. మొదట వచ్చిన వారికి మొదటగా ఇసుక కేటాయిస్తారు. ఇసుక తవ్వకం, లోడింగ్, రవాణా ఖర్చు, సీనరేజ్ ఫీజు మాత్రమే నామమాత్రంగా వినియోగదారుల నుంచి వసూలు చేస్తామన్నారు.

ఈ ఛార్జీలు ఎంత మొత్తంలో వసూలు చేస్తారో ఆదివారానికి నిర్ణయిస్తామన్నారు. ఈ మొత్తం నేరుగా జిల్లా , మండల పరిషత్‌లు, పంచాయతీలకు వెళ్తుందన్నారు.



## అక్కడుంది జగన్ కాదు... చంద్రబాబు

### - ఆవేశపడొద్దు 'బొత్స': టిడిపి ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డి

**అమరావతి, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర మాజీ మంత్రి, వైఎస్సార్సీ నేత బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలపై టిడిపి ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డి మండిపడ్డారు. ఈమేరకు శనివారం సాయంత్రం ట్వీట్ చేశారు. మీ జగన్ రాగాన.. ఏ చర్చలు లేకుండా.. అప్పనంగా ఎపి భవనాలు అప్పగించింది మర్చిపోలేదన్నారు. ఢిల్లీలో ఎపి భవన్ ఇచ్చేస్తాం, అని చెప్పిన మాటలు మర్చిపోలేదన్నారు. బందరు పోర్టులో వాటా ఇస్తాం అని చెప్పిన విషయాన్ని కూడా మర్చిపోలేదన్నారు. తాళాలు పగులగొట్టి ఎపి ఆయుష్ భవనాన్ని స్వాధీనం చేసుకుంటే నోరు మూసుకున్న విషయం ప్రజలు మర్చిపోలేదని అన్నారు. పోలవరం నీళ్లు కెసిఆర్ తీసుకుని వెళ్తాం అని చెప్పిన మాట మర్చిపోలేదన్నారు. పోలవరం ఎత్తు తగ్గించమని జగన్‌కు చెప్పానని, కెసిఆర్ చెప్పింది మర్చిపోలేదన్నారు. కెసిఆర్ కాళ్ల మీద విజయసాయిరెడ్డి పడిన విషయం ఎపి ప్రజలు మర్చిపోలేదని వ్యాఖ్యానించారు. చంద్రబాబడు ఎపి సిఎంగా ఎపి ప్రయోజనాల కోసమే పనిచేస్తారని, సీనియర్ నేతగా రెండు తెలుగు రాష్ట్రాల బాగు కోసమే పనిచేస్తారని చెప్పారు.

## తీర్థయాత్రలకు వస్తూ అనంతలోకాలకు..

### - ప్రైవేటు టూరిస్టు బస్సుబోల్తా -ఇద్దరు దుర్మరణం, మరో 21మందికి గాయాలు - బసవరాజుకండ్రిగ వద్ద ఘటన

**పెద్దపంజాణి, జూలై 6 ప్రభాతవార్త :** దక్షిణాది రాష్ట్రాల్లో ఉన్న పుణ్యక్షేత్రాలను దర్శించుకునేందుకు బయలుదేరిన భక్తుల బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో బోల్తాపడటంతో ఇద్దరు మృతి చెందగా, మరో 21మంది గాయపడిన సంఘటన చిత్తూరు జిల్లా పెద్దపంజాణి మండలం బసవరాజుకండ్రిగవద్ద పుంగనూరు- పలమనేరు జాతీయరహదారిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. కర్ణాటక రాష్ట్రం తుముకూరుజిల్లా పావగడతాల్లూకాకు చెందిన బాబు అనేవ్యక్తి ప్రయివేటు టూరిస్టు ఏజెంటుగా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో అతని ఆధ్వర్యంలో దక్షణాది రాష్ట్రాల్లోఉన్న పుణ్యక్షేత్రాల సందర్శనకు ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాలకుచెందిన భక్తులు సుమారు 50మందితో పేరూరు నుంచి శుక్రవారంరాత్రి పదిగంటలకు బస్సులో బయలుదేరారు. అనంతపురంకు చెందిన రఫీక్ అనేవ్యక్తి ప్రయివేటు ట్రావెల్స్‌కు చెందిన బస్సులో ఏజెంట్ బాబు, అతని అసిస్టెంట్ చలమారెడ్డి డ్రైవర్, బస్సు ఓనర్ అన్సర్‌ఖన్‌లతో సహా బయలుదేరిన ప్రయివేటుబస్సు శనివారం ఉదయం కాణిపాకం వెళ్ళాలని నిర్ణయించుకుని వేకువజామున సుమారు4.30గంటల ప్రాంతంలో పుంగనూరు- పలమనేరు జాతీయ రహదారిలో ఉన్న బసవరాజుకండ్రిగ వద్ద వస్తుండగా బస్సు డ్రైవర్ వేగంగా నిద్రమత్తులో అజాగ్రత్తగా బస్సు నడపడంతో బస్సు అదుపుతప్పి రోడ్డు ప్రక్కనేవున్న ఉన్న కరెంటు స్తంబాన్ని ఢీకొని ఒక్కసారిగా బోల్తాపడింది. ఏమిజరుగుందో తెలుసుకునే లోపలే బస్సులోఉన్న సత్యసాయి జిల్లా రొద్దం పంచాయతీ చిన్నగువ్వలపల్లికి చెందిన రామంజమ్మ(58), కర్ణాటక రాష్ట్రం, తుముకూరు జిల్లా, పావగడ తాల్లూక మురరాయనిహళ్ళికి చెందిన నరసింహారెడ్డి(68) తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. అలాగే 21మంది భక్తులకు తీవ్రగాయాలైయ్యాయి. జాతీయ రహదారిలో ప్రమాదం జరిగిన విషయం గుర్తించిన ఇతర ప్రయాణీకులు, స్థానికులు 108కు సమాచారం అందించడంతో 108 వాహనంలో క్షతగాత్రులను పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి హుటాహుటిన తరలించారు. ఈ ప్రమాదంలో డ్రైవర్ అన్వర్‌ఖాన్‌కు సైతం గాయాలు కాగా ఆసుపత్రిపాలయ్యాడు. సమాచారం అందుకున్న సిఐ క్రిష్ణమోహన్ ఆయన సిబ్బంది సంఘటనాస్థలం చేరుకుని సంఘటన జరిగిన తీరుపై భక్తులను, ఏజెంట్ బాబును విచారించారు.



బోల్తాపడిన బస్సు

# తిరుపతి సమాచారం

## 'లడ్డూ' నాణ్యతపై ఇఒ శ్యామలరావు విక్రమార్కుడిలా పోరాటం

### - పోటు పై పూర్తిస్థాయి అవగాహన

**తిరుమల, జులై 6ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటి పవిత్రమైన లడ్డూప్రసాదం భక్తులు కోరినట్లు నాణ్యత పెంచేందుకు ప్రస్తుత టిటిడి ఇఒ జె. శ్యామలరావు పట్టు వదలని విక్రమార్కుడిలా పోరాటం సాగి స్తున్నాడు. ఇప్పటికే ఆయన లడ్డూప్రసాదం తయారీలో విని యోగిస్తున్న దిట్టంతో బాటు ముడిసరుకులు, ఇతర పదార్థాలు నాణ్యతగా ఉండాలని మార్కెటింగ్ అధికారు లను ఆదేశించారు. ఇప్పటికే పలు దపాలుగా పోటు కార్మికులతో బాటు ఆలయ అధికా రులతో సమీక్షలు చేశారు. లడ్డూ నాణ్యత తీసికట్టుగా తయారవడం వెనుక కారణాలను అన్వేషించారు. ప్రధానంగా లడ్డూ ప్రసాదాల తయారీలో వినియోగించే నెయ్యితోబాటు జీడిపప్పు, ఎండుద్రాక్ష, యాలకులు, చక్కెర శాతం కలపడాన్ని తెలుసుకున్నారు. ఈ పదార్థాలు నాణ్యత లేనివి ఉండటం వల్లే లడ్డూరుచి నాణ్యత తగ్గిపోయిందని పోటు కార్మికులు ఇఒకు విన్నవించారు. దీంతో లడ్డూప్రసాదం నాణ్యత పెంపుపై ఆయన శుక్రవారం పోటు కార్మికులతో సమీక్షించి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పోటు ఏఇఒ శ్రీనివాసులుకు పలు కీలక సూచనలు చేశారు. పోటులో బూందీ తయారీ నుండి లడ్డూల తయారీ చేసే విధానంపై ఆయన పూర్తిస్థాయి అవగాహన కల్గించుకున్నారు. ఇప్పుడు మరో వారం రోజుల్లో లడ్డూప్రసాదాల నాణ్యత మెరుగ్గా ఉండేలా చూస్తున్నారు. నంబర్‌వన్ క్వాలిటీ ఉన్న ముడిసరుకులు నెయ్యి, శనగపిండి, జీడిపప్పు, ఎండు ద్రాక్ష, యాలకులు తెప్పించి నాణ్యత పరీక్షించ నున్నారు. ప్రస్తుతం తయారవుతున్న 50 రూపాయలు లడ్డూలు భక్తులకు విక్రయిస్తున్న లడ్డూల నాణ్యత తీసికట్టుగా తయారైంది. చక్కెరశాతం ఎక్కువగా ఉందని అధికశాతంమంది భక్తులు ఫిర్యాదు చేసిన విషయం విదితమే. నాణ్యత ఉన్న నెయ్యి. శనగపిండి, ఎండుద్రాక్ష, జీడిపప్పు, యాలకులు తెప్పించి లడ్డూలకు వాడాలని పోటు అధికారులకు సూచించారు.



అనాది కాలం నుండి ఏడుకొండలస్వామి దర్శనం తరువాత తిరుమల లడ్డూప్రసాదాలను పోటు కార్మికులు ఎంతో భక్తిభావంతో, రుచిగా శుచిగా తయారుచేస్తుంటారు. ప్రస్తుతం లడ్డూ ధర 50రూపాయలు ఉంది.

నాణ్యత ఉన్న వాటితో రుచికరమైన నమూనా లడ్డూలను(శాంపిల్స్) తయారుచేసే దిశగా చర్యలు తీసుకుం టున్నారు. ప్రస్తుతం భక్తుల అవసరాలకు ప్రతిరోజూ 4లక్షల లడ్డూల వరకు తయారవు తున్నాయి. 3.50లక్షల వరకు 50 రూపా యలు లడ్డూలు విక్రయాలు జరుగు తున్నాయి. ప్రతిరోజూ సరాసరి 4.50లక్షల నుండి 5లక్షల వరకు లడ్డూలు అవసరమ వుతున్నాయి. ప్రతినెలా కోటిపైగా లడ్డూలు విక్రయాలు జరుగుతున్నాయి.

రానున్న రోజుల్లో పూర్తిస్థాయిలో నూతన విధానంలో నాణ్యతతో కూడిన లడ్డూలు భక్తులకు అందనున్నాయనేది అందరిలోనూ సంతోషం వ్యక్తమవుతోంది.

## ఎల్లుండి విఐపి బ్రేక్‌దర్శనాలు రద్దు

### - ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుమల, జులై 6ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆణివార ఆస్థానం పర్వదినానికి ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ నెల 16వతేదీ మంగళవారం ఆలయంలో ఆణివార ఆస్థానం జరగనుండటంతో 9వతేదీ మంగళవారం ఆలయంలో ఉదయం మహాయజ్ఞంలా ఆలయ శుద్ధి చేపడతారు. ఉదయం 5గంటల నుండి 10గంటల వరకు ఆనంద నిలయంలోని మూలవిరాట్టు సన్నిధి నుండి మహద్వారం వరకు, ఉప ఆలయాలు పూర్తిగా పవిత్ర జలంతో శుద్ధిచేస్తారు. పూజా సామాగ్రిని కూడా కడుగుతారు. అనంతరం స్వామివారికి అలంకరణ చేసి ప్రత్యేక నివేదనలు పూర్తయిన వెంటనే భక్తులను దర్శనానికి అనుమతినిస్తారు.

ఈ సందర్భంగా 9వతేదీ మంగళవారం విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు చేశారు. 8వతేదీ సోమవారం విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించరు.

## వెంకన్న సేవలో హంపి మఠం పీఠాధిపతి విద్యారణ్యభారతిస్వామి

**తిరుమల, జులై 6ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామిని శనివారం ఉదయం హంపి మఠం పీఠాధిపతి జగద్గురు విద్యారణ్య భారతిస్వామి దర్శించు కున్నారు. ఉదయం శిష్యులతో కలసి ఆలయం వద్దకు చేరుకున్న స్వామికి టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామి శిష్యులతో కలసి శ్రీవారిని దర్శించుకున్నారు. వేదాశీర్వచనం అందుకున్నారు. జెఇఒ వీరబ్రహ్మం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## భారతీయ జ్ఞానపరంపర కొనసాగించాలి

### - జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం విసి ఆచార్య కృష్ణమూర్తి




**తిరుమల, జులై 6 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరభక్తిచానల్‌ద్వారా భారతీయ విజ్ఞాన పరంపర కొనసాగించాలని, మన పూర్వీకులు మనకు అందించిన జ్ఞానాన్ని ప్రచారంలోకి తీసుకురావాలని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కృష్ణమూర్తి పేర్కొన్నారు. ఎస్వీబిసి 16వ వార్షికోత్సవం తిరుపతిలోని కార్యాలయంలో జరిగింది. ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, అధికారులు, ఉద్యోగులు పాల్గోన్నారు. ఎస్వీబిసి ఆలయంలో జరిగే నిత్య కైంకర్యాలు, సేవలు, పూజలు ప్రపంచంలోని భారతీయులందరికీ ప్రత్యక్షప్రసారం చేసి స్వామివారి ఖ్యాతిని ఇనుమడింపజేస్తోందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలను రూపొందించి భక్తులకు ప్రసారం చేస్తుందని తెలిపారు.

## పెరిగిన వారాంతపు భక్తజనం!

**తిరుమల, జులై 6 ప్రభాతవార్తప్రతినిధి:** ఉదయం 6గంటల సమయానికి వైకుంఠం-2లో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయాయి. 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు గోవిందుని దర్శనానికి ఐదుగంటలకుపైగా సమయం పడుతుంది. ఇక సాధారణ టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు ఏకంగా 20గంటలు దర్శనానికి వేచి వుండాల్సిన అవసరం వుంది. వైకుంఠం-1 క్యూకాంప్లెక్స్ సమీపంలోని ఏటిసి క్యూలైన్ వద్ద 300 రూపాయలు ఆన్‌లైన్ టిక్కెట్ భక్తులను ప్రత్యేకంగా, 300రూపాయలు ప్రత్యేక కోటా సుపథం ప్రవేశ క్యూలైన్లు, వర్చువల్ సేవల టిక్కెట్ భక్తులను అందరినీ ఇక్కడ నుంచే ఆలయంలోనికి అనుమ తిస్తుండటంతో అంతా గందరగోళంగా మారింది. శనివారం ఉదయం తిరుమలలో సుమారు లక్షమంది భక్తులు ఉంటారు. సాయంత్రం వరకు 51వేలమంది భక్తులకు మహాలఘులో వెంకన్న దర్శనం కల్పించారు.



కాంగ్రెస్‌తోపాటు ప్రతిపక్షాలు పార్లమెంట్‌లో సైతం నీట్ పరీక్ష నిర్వహణపై.. జరిగిన అవకతవకలపై పార్లమెంట్‌లో చర్చించాలని పట్టుబట్టాయి. అయితే కేసు సుప్రీంకోర్టులో ఉన్న నేపథ్యంలో గ్రేస్ మార్కులు ఇచ్చిన 1363 మంది విద్యార్థులకి తిరిగి పరీక్షను నిర్వహిస్తామని ఎన్‌టీఏ సుప్రీంకోర్టుకి తెలిపింది. వారికి జూన్ 16న పరీక్షను నిర్వహించి జూన్ 23 ఫలితాలను ప్రకటించారు. వారికి పరీక్షలను నిర్వహించిన అనంతరం తిరిగిఅందరికీ ర్యాంకులను మార్చుతూ ఎన్‌టీఏ ర్యాంకులను ప్రకటించింది. అయితే నీట్ యూజీ-2024 పరీక్షను మే5న నిర్వహించగా మే 4న ప్రశ్నాపత్రం కొందరు లీక్ చేసి తమ వారితో పరీక్షను రాయించినట్టు వెల్లడయింది. లీక్ చేసిన వారు ఒక్కొక్కరి దగ్గర



రూ. 30 లక్షల నుంచి రూ. 32 లక్షల వరకు డబ్బులు తీసుకొని వాటిని వేరేవారికి ఇచ్చినట్టు బీహార్ పోలీసుల విచారణలో తేలింది. నీట్ ప్రశ్నాపత్రం లీకేజ్‌లోఇప్పటికే కొందరినీ అరెస్టు చేశారు. నీట్-2024 నిర్వహణలో అవకతవకలు జరిగిన నేపథ్యంలో నీట్‌ను తిరిగి నిర్వహించాలని సుప్రీంకోర్టులో కేసుకొనసాగుతోంది. పరీక్షను నిర్వహించడంపై ఈనెల8సుప్రీంకోర్టు విచారణ నిర్వహించనుంది. అంతకంటే ముందు ఈనెల 6నుంచి ప్రారంభంకానున్న నీట్ కౌన్సెలింగ్‌ను వాయిదా వేయాలని విద్యార్థులు కోరినప్పటికీ సుప్రీంకోర్టు అందుకుఅంగీకరించలేదు. దీంతో ఈ నెల8న జరిగే విచారణలో నీట్-2024 పరీక్ష తిరిగి నిర్వహిస్తారా? లేదా? అనేది స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# సమస్యల సుడిగుండంలో విద్యార్థులు

నాగమణీంద్ర పల్లాపు

తెలంగాణ రాష్ట్రంలో జూన్ 1 నుంచి 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభమైంది. అయితే జూన్ 1 నుంచి ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్థులకి తరగతులు ప్రారంభమయ్యాయి. ఇక జూన్ 12 నుంచి రాష్ట్రంలోని పాఠశాలలు ప్రారంభమయ్యాయి. మొత్తంగా 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభమైంది. అయితే రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో కనీసం 20 శాతానికి మించి రక్షిత త్రాగునీరు అందుబాటులో లేని పాఠశాలలున్నాయి. ఇక మరుగుదొడ్లు లేని పాఠశాలలు కూడా రాష్ట్రంలో ఉన్నాయి. రాష్ట్రంలోని 28,606 ప్రభుత్వ, పంచాయతీరాజ్ పాఠశాలల్లో సుమారు 25,26,907 మంది విద్యార్థులు విద్యను కొనసాగిస్తున్నారు. ఇక 11వేల ప్రైవేటు స్కూల్స్‌లో సుమారు 31లక్షల మంది విద్యార్థులు చదువుకొంటున్నారు. రాష్ట్రంలో జూన్ 1 నుంచి 2023-24 విద్యా సంవత్సరం ప్రారంభమైంది. 1 నుంచి జూనియర్ కాలేజీలు ప్రారంభం కాగా జూన్ 12నుంచి పాఠశాలలు ప్రారంభమయ్యాయి. డిగ్రీ కాలేజీలు, యూనివర్సిటీలు కూడా ప్రారంభమయ్యాయి. అయితే విద్యా సంవత్సరం ప్రారంభంకాగానే విద్యాసంస్థల యాజమాన్యాలు మొదట అడిగేది ఫీజులు. ఫీజులు చెల్లిస్తేనే కాలేజీలు, స్కూల్స్‌కి రావాలంటున్నారు. కొన్ని ప్రైవేటు స్కూల్స్ అయితే ఈ ఏడాది ఫీజు చెల్లించకపోతే విద్యార్థులు బుక్స్, నోట్‌బుక్స్ కూడా ఇవ్వకుండా ఆపిన సందర్భాలను కూడా చూశాము. ఇక ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలు అయితే ఫీజు చెల్లించకపోతే కాలేజీకి రావద్దని ఖరాఖండిగా చెప్పేశాయి. దీంతో చేసేది లేక విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజులో కొంత మేరకు చెల్లించి మిగిలిన ఫీజు తరువాత చెల్లిస్తామని బ్రతిమిలాడుకుంటే కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను కాలేజీలకు అనుమతిస్తున్నాయి. ఇక రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ, ఇంజనీరింగ్ కాలేజీలకు చెందిన యాజమాన్యాలైతే ఏకంగా విద్యార్థులు ఫీజులు చెల్లించాల్సిందేనని స్పష్టం చేశాయి. విద్యార్థులయినా ఫీజులు చెల్లించాలని లేకపోతే ప్రభుత్వంనుంచి రావల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల అయినాచేయాలని స్పష్టం చేస్తున్నాయి. తమకు ఫీజులు ఏదో రూపంలో వస్తేనే విద్యార్థులకు వారి సర్టిఫికెట్స్‌ను జారీ చేస్తామని చెబుతున్నాయి. పాఠశాల స్థాయిలో విద్యార్థి 10 సంవత్సరాలపాటు ఉంటాడు. కాబట్టి స్కూల్ ఫీజులపై బాగా ఇబ్బందులు పడుతున్నారు. ఇద్దరు లేదా ముగ్గురు పిల్లలు ఉంటే వారి సంపాదనలో 90శాతం పిల్లల చదువులకు అయ్యే ఫీజుకే చెల్లించాల్సి



వస్తుంది. హైదరాబాద్‌లోని ప్రైవేటుపాఠశాలల్లో ఫీజులు దేశ రాజధాని ఢిల్లీలోని ప్రైవేటు స్కూల్స్ తరువాత హైదరాబాద్‌లోని స్కూల్స్‌లోనే ఫీజులు ఎక్కువగా ఉన్నాయని ఒక నివేదికలో బహిర్గతం అయింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులను నియంత్రించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తిరుపతిరావు కమిటీని 2017లో నియమించింది. కమిటీ తన నివేదికను రెండు సంవత్సరాల తరువాత అంటే తన ప్రతిపాదనలను సిద్ధం చేసింది. అయితే కమిటీ ప్రతిపాదనలు ప్రైవేటు స్కూల్స్ యాజామాన్యాలకు అనుకూలంగా ఉన్నాయని స్కూల్ పేరెంట్స్ ఆరోపించారు. స్కూల్ యాజమాన్యాలు 15శాతం కంటే ఎక్కువగా ఫీజును పెంచాలనుకుంటే ప్రభుత్వం నియమించిన జిల్లా ఫీజుల నియంత్రణ కమిటీ అనుమతులు తీసుకోవాలని సూచించింది. అంటే 15 శాతం కంటే ఫీజులు పెంచుకోవాలనుకుంటే యాజమాన్యాలు తమ ఇష్టం ప్రకారం పెంచుకోవచ్చనేది ప్రతిపాదనగా ఉంది. దీనిపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో కమిటీ నివేదికను సమర్పించడానికి కాలపరి మితిని రెండు, మూడుసార్లు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రెండు మూడుసార్లు కాలపరిమితి పెంచిన తరువాత కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. అయితే ప్రభుత్వం ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ నివేదికలోని ప్రతిపా దనలపై ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలే దు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫీజు నియంత్ర ణపై ఇప్పటివరకు ఎలాంటినిర్ణయం తీసుకోలేదు. దీంతో తిరుపతి రావు కమిటీ ఏర్పాటైన దగ్గర నుంచి కూడా ప్రైవేటు స్కూల్స్ ప్రతిఏడాది కనీసం 10శాతంకు తగ్గకుండా ఫీజులను పెంచుతూ నే ఉన్నారు. ఈ ఏడాది 2024-25విద్యాసంవత్సరంలో కూడా ఫీజులను ఇప్పటికే పెంచేశారు. పెంచిన ఫీజులను చెల్లించాలని పేర్కొంటూ స్కూల్ యాజమాన్యాలు ఇప్పటికే విద్యార్థుల తల్లిదండ్రులకు ఎస్ఎంఎస్‌లను పంపిస్తున్నాయి. ఇక రాష్ట్రంలోని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో ఫీజులు ఇంత వసూలు చేయాలంటూ ఉత్తర్వులు ఏమీలేవు. కానీ ట్యూషన్ ఫీజుగా ఇంటర్ మొదటి సంవత్సరం వారికి రూ. 1940.ద్వితీయ సంవత్సరం వారికి రూ. 1980 వసూలు చేయాలని మాత్రం ఉత్తర్వులున్నాయి. వాటికితోడు ప్రతిఏడాది ఈఫీజును 10 శాతం పెంచాలని ఇంటర్‌బోర్డు నిబంధనల్లో ఉంది. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుంచి ఇప్పటివరకు 10 శాతం పెంపును ఇంటర్ బోర్డు అమలు చేయలేదు. ఇంటర్ బోర్డు నుంచి కానీ, ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఫీజులపై ఎలాంటి నిర్ణయం లేనందున ఇంటర్మీడియట్ విద్యార్థులకు రూ.30,000 నుంచి రూ.లక్ష వరకు వసూలు చేస్తున్నారు. ఇక కార్పొరేట్ కాలేజీలు అయితే రెసిడెన్షియల్ పేరుతో రూ.2లక్షల నుంచి రూ.3 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. కొన్ని కాలేజీలు ఏసీ పేరుతో రూ. 5లక్షల వరకు వసూలు చేస్తున్నాయి. రాష్ట్రంలో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రభుత్వ, ప్రైవేటుస్కూల్స్ అన్నికలిపి సుమారు 40వేల వరకు ఉంటాయి. వాటిలో 62 లక్షలమంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఇక ఇంటర్మీడియట్‌కు సంబంధించి ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ కాలేజీల్లో కలిపి సుమారు 9.60లక్షల మంది వరకు ఉంటారు. రాష్ట్రంలోమొత్తంగా 1వ తరగతి నుంచి పీజీ, ఇంజనీరింగ్, మెడికల్, ఇతర ప్రొఫెషనల్ కాలేజీల విద్యార్థులు సుమారు 85 లక్షల నుంచి 90 లక్షల మంది వరకు ఉంటారు. దేశంలోని వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాలకోసం జాతీయ స్థాయిలో నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ఎంట్రన్స్ టెస్ట్(నీట్) పరీక్షను నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది నీట్-2024ను మే 5న నిర్వహించారు. ఈ పరీక్షకి దేశంలో సుమారు 24 లక్షల మంది హాజరయ్యారు. పరీక్షల ఫలితాలను జూన్ 4న ప్రకటించారు. అందులో 99.99పర్సంటైల్ మార్కులతో 67మందికి ఆలిండియా మొదటి ర్యాంక్‌వచ్చింది. దీంతో పేపర్ లీకైందంటూవిద్యార్థులు కోర్టును ఆశ్రయించారు. అలాగే 67మందిలో ఒకేసెంటర్‌లో పరీక్షను రాసిన 8మంది విద్యార్థులకి కూడా 99.99 పర్సంటైల్ మార్కులు వచ్చాయని వాటిలో అనుమానం ఉందని పేర్కొన్నారు. పరీక్షను నిర్వహించిన నేషనల్‌టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) సమాధానం ఇచ్చుకోవల్సి వచ్చింది. కొన్నిపరీక్ష కేంద్రాల్లో ప్రశ్నాపత్రం ఇవ్వడానికి ఆలస్యమైందని దాంతోవారికి గ్రేస్ మార్కులను ఇచ్చామని ఎన్‌టీఏ ప్రకటించింది. అలా గ్రేస్‌మార్కులుఇచ్చిన 720మార్కులకి గానూ715వచ్చే అవకాశంలేదని విద్యార్థులు చెబుతున్నారు. అయినప్పటికీ 715 మార్కులు వచ్చినట్టు ఎన్‌టీఏ ప్రకటించింది. పేపర్‌లీకైందని పరీక్షను తిరిగి నిర్వహించాలని దేశవ్యాప్తంగా విద్యార్థిసంఘాలు ఆందోళన చేస్తున్నాయి. •

బీహార్

# మళ్లీ 'హోదా' రొద!

ఎ.వి.వి ప్రసాద్

ఎన్నికల ముందు రాజకీయం వేరు. అయిన తర్వాత రాజకీయ వేరు. బీహార్‌కు ప్రత్యేకహోదా ఇవ్వాలంటూ జనతాదళ్(యు)జాతీయ కార్యవర్గం తాజాగాచేసిన డిమాండ్ ఎన్నికల అనంతర రాజకీయంలో భాగమే. నిజానికి బీహార్ ఎప్పటి నుంచో ప్రత్యేకహోదా కోసం డిమాండ్ చేస్తోంది. గతంలో అసెంబ్లీలో కూడా తీర్మానం ఆమోదించారు. అటువంటిదే ప్రత్యేక హోదాడిమాండ్ నవ్యాంధ్రనుంచి కూడా రావడంతో మొత్తం అన్ని డిమాండ్లను కేంద్రం పక్కన పెట్టింది. 17వ లోక్‌సభలో కేంద్రం ఈ డిమాండ్ల పైస్పష్టమైన సమాధానమే ఇచ్చిందికూడా. ప్రత్యేక హోదా అనేది ఒక ముగిసిన అధ్యాయమనీ, ఏ రాష్ట్రానికి కూడా ఇక ప్రత్యేకహోదా ఇచ్చే అవకాశం లేదనీ తెలియచేసింది. దానికి బదులుగా అవసరమైతే ప్రత్యేకప్యాకేజీ ఇస్తామని చెప్పింది. ప్రత్యేకహోదా కింద ఏ రాష్ట్రానికైనా చాలారకాల అదనపు సౌకర్యాలు, రాయితీలే లభిస్తాయి గనుక దానికోసమే ఎక్కువ డిమాండ్లువచ్చేవి. ఆంధ్ర-తెలంగాణ విభజన తర్వాత గత పదేళ్లుగా ఏపి కూడా పలుమార్లు ప్రత్యేకహోదా కోసం డిమాండ్‌చేసింది. కానీ కేంద్రం అంగీకరించకపోవడంతో ఆ డిమాండ్ చాలావరకు తెరమరుగైనట్లే కనిపించింది. అయితే18వ లోక్‌సభలో ఫలితాలు బిజెపి కంటె దాని మిత్రపక్షాలకు ఎక్కువ ఆశాజనకం కావడంతో కొత్తకొత్త డిమాండ్లు మళ్లీ తెరపైకి రావడం ఆరంభించాయి. జెడియు అధినేత అయిన నితీష్‌కుమార్ అలవాటుగా అనేక పార్టీలు మార్చినా, ఈసారి బిజెపికి ఇచ్చిన మద్దతును శాశ్వతంగా కొనసాగిస్తామని ప్రకటించడంతో ఆపార్టీపై బిజెపి అధికంగా ఆధారపడింది. అయితే లోక్‌సభ ఎన్నికల్లో జెడియుకు వచ్చిన సీట్లు పన్నెండు మాత్రమే. బిజెపి మరో మిత్రపక్షమైన తెలుగుదేశం పార్టీకి 16సీట్లున్నాయి. జనసేనకు ఉన్న నాలుగుసీట్లతో కలిపి ఏపి నుంచి బిజెపికి 20సీట్ల మద్దతు లభిస్తోంది. అందువల్ల బీహార్‌లో జెడియు, ఏపిలో టిడిపి, జనసేనల మద్దతు బిజెపికి చాలా అవసరమైంది. ఎన్డీయేలోని ఈ రెండు భాగస్వామ్యపక్షాల మద్దతుతో కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగల సీట్ల బలాన్ని బిజెపి సాధించగలిగింది. తమ మద్దతుతో బిజెపికేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది గనుక, రాష్ట్రంలో తమ పార్టీకి లబ్ధి చేకూరేట్లుగా జెడియు వెంటనే ప్రత్యేకహోదా డిమాండ్‌చేసింది. ఇప్పుడు ఈ డిమాండ్ విషయంలో కేంద్ర ప్రభుత్వం మళ్లీ ఏదో ఒక ప్రకటన చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. టిడిపి అధినేత, ఎపి సిఎం చంద్రబాబు కూడా తాము ఇస్తున్నమద్దతుకు ప్రతిఫలంగా రాష్ట్రానికి ప్రత్యేక హోదా డిమాండ్ చేయడంతో కేంద్రంలోని ఎన్డీయె ప్రభుత్వానికి ఇది మరో గడ్డుసమస్యలా మారింది. సంకీర్ణ ప్రభుత్వంలో జెడియుకు రెండు



నితీష్‌కుమార్


మంత్రి పదవులు లభించాయి. అయితే అవి సరిపోవనీ, రాష్ట్రానికి ప్రత్యేక హోదా కూడా ఇవ్వాలనీ గత శనివారం (జూన్, 29) జెడియు జాతీయ కార్యవర్గం డిమాండ్ చేసిన తర్వాత రాష్ట్రంలోని మరి కొన్నిపార్టీల నుంచి కూడా అదే డిమాండ్ వినిపించింది. కేంద్రప్రభుత్వంలో పార్టీ భాగస్వామ్యం నేపథ్యంలో తమపార్టీ బాధ్యతతో పాటు ప్రజల అంచనాలు కూడా బాగా పెరిగిపోయాయనీ, ఏ కారణంగానైనా ప్రత్యేక హోదా ఇవ్వలేకపోతే ప్రత్యేక ప్యాకేజీ అయినా ఇవ్వాలనీ జెడియు డిమాండ్ చేస్తోంది. రాష్ట్రానికి ప్రత్యేక హోదాను డిమాండ్ చేస్తూ గత యేడాది బీహార్ కేబినెట్ తీర్మానాన్ని ఆమోదించింది. అయితేమోడీ ప్రభుత్వానికి జెడియు మద్దతు చాలా అవసరం గనుక ప్రత్యేకహోదా డిమాండ్‌ను పునఃపరిశీలించగలదనే అభిప్రాయం వినిపిస్తోంది. బీహార్‌కు ప్రత్యేకహోదాఇస్తే ఎపికి కూడా ఇవ్వవలసి ఉంటుంది. రెండురాష్ట్రాలకు ఒకేసారి ఇస్తే మరికొన్ని రాష్ట్రాల నుంచి కూడా అటువంటి డిమాండ్లు రావొచ్చు. అది మరింత తలనొప్పికలిగించే విషయం గనుక కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. బీహార్‌కు ప్రత్యేక హోదా డిమాండ్ చేయడం వెనుక జెడియు ఎంత చిత్తశుద్ధితో ఉన్నదనే అంశంకూడా వినిపిస్తోంది. టిడిపి ఇప్పుడు బలమైన పార్టీగా అవతరించింది గనుక ఆ పార్టీఎపికి ప్రత్యేక హోదా కోరడానికి ముందుగా బీహార్ నుంచి డిమాండ్‌వస్తే దానిని కేంద్రం తిరస్కరించగానే టిడిపి డిమాండ్ చేయడం మానేస్తుందనీ, ఆవిధంగా టిడిపికి కూడా సమాధానం చెప్పినట్లవుతుందనీ బిజెపి భావిస్తోంది. అయితే గత గురువారం (4,జులై) చంద్రబాబు ప్రధాని మోడీని ఢిల్లీలో కలిసి ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చినా తమకు అభ్యంతరం లేదని అనడంతో వ్యవహారం కొత్తమలుపు తిరిగినట్లుగా కనిపిస్తోంది. నిజానికి తాజాగా జరిగిన లోక్‌సభ ఎన్నికలలో అటు జెడియు, ఇటు బిజెపి కూడా బీహార్‌లో ఎక్కువే నష్టపోయాయి. 2019నాటి ఎన్నికలకంటె కూడా చాలా తక్కువ ఫలితాలు వచ్చాయి. గతఎన్నికల్లో బిజెపి17సీట్లలో విజయం సాధించగా, ఈ దఫా 12 సీట్లకే పరిమితమైంది. 2014లో బిజెపి 22 ఎంపి సీట్లు గెలుపొందడం గమనించవలసిన అంశం. అదే విధంగా జెడియు 2019లో 16 సీట్లు గెలుపొందగా, తాజాగా 12సీట్లు మాత్రమే సాధించగలిగింది. మరో మిత్రపక్షం 'లోక్ జనశక్తి' పార్టీ (రాంవిలాస్ పాశ్వాన్)పోటీచేసిన 5 సీట్లలో విజయంసాధించింది. దానితో రాష్ట్రంనుంచిఎన్డీయె ఖాతాలోకి మొత్తం 30సీట్లు చేరాయి. విపక్ష ఇండియా కూటమిలోని ఆర్జేడికి 4,కాంగ్రెస్-3, సిపిఐ ఎంఎల్‌కు 4సీట్లు వచ్చాయి. ఇవి ఎన్డీయె కంటె చాలా తక్కువే అయినా కాంగ్రెస్, ఆర్జేడి కలిస్తే అది బలమైన కూటమిగానే ఏర్పడుతుంది. వాటిలో ఆర్‌జెడి కూడా ఇప్పటికే బీహార్‌కు ప్రత్యేకహోదాను డిమాండ్ చేసింది. అధికార, విపక్ష సభ్యులు ఒకే డిమాండ్ చేయడంతో కేంద్రం ఇక దిగిరాక తప్పదనే అనుకుంటున్నారు. వచ్చే సంవత్సరం బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనుండడంతో, హోదా డిమాండ్ రాబోయే రోజుల్లో కీలకం కాగలదనే భావిస్తున్నారు. ఇటువంటి ఎత్తుగడలు నితీష్‌కు కొన్ని దశాబ్దాలుగా అలవాటేననీ, కేంద్రంలో బలహీనంగా ఉన్న బిజెపి ఎలాంటి నిర్ణయం తీసుకొంటుందో చూడాలనీ పరిశీలకులు భావిస్తున్నారు. •

ఇరాన్

# సంస్కరణలవాదికే ఇరాన్ పట్టం

గన్ని మోహన్

ఆంక్షలతో సతమతం అవుతున్న మధ్యప్రాచ్య దేశం ఇరాన్‌లో జరిగిన అధ్యక్ష ఎన్నికలు అగ్రరాజ్యాలకు ఆసక్తిని రేకెత్తించాయి. ఏడుదేశాలతో సరిహద్దులు కలిగిఉన్న ఆసియా దేశం ఇరాన్‌లో సంస్కరణల వాదిగా ముద్రపడిన మసౌద్ పెజెష్కియాన్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. రెండు విడతలుగా జరిగిన ఎన్నికల్లో తొలివిడత ఓటింగ్ శాతం తగ్గినప్పటికీ రెండో విడత జరిగిన ఎన్నికల్లో పెజెష్కియాన్‌కు 54శాతం ఓట్లు లభించాయి. ప్రత్యర్థిగా నిలిచిన సాంప్రదాయవాది సయీద్‌జలీలీపై విజయం సాధించారు. మొత్తం మూడుకోట్ల ఓట్లు పోల్ కాగా డాక్టర్ పెజెష్కియాన్‌కు అనుకూలంగా 53.3శాతం ఓట్లు వస్తే జలీలీకి 44.3శాతం ఓట్లు లభించాయి. దీనితో హృద్రోగ నిపుణుడు పెజెష్కియాన్ ఎన్నికైనట్లు అధికారికంగా ప్రకటించారు. అయితే గత నెల 28న జరిగిన తొలి విడతఎన్నికల్లో కేవలం 40శాతం పోలింగ్ మాత్రమే నమోదుకాగా ఏఅభ్యర్థికి సైతం మెజార్టీ రాలేదు. ఇరాన్‌లో మాజీ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ మేనెలలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో అకాలమరణం పాలవడంతో ఈ ఎన్నికలు అనివార్యం అయ్యాయి. సంస్కరణల వాదిగా ముద్రపడిన పెజెష్కియాన్ ఇరాన్‌లో మోరల్ పోలీసింగ్‌ను తీవ్రంగా వ్యతిరేకించారు. దీనికితోడు ఇరాన్‌పై అగ్రరాజ్యాల ఆంక్షలు పెరిగిపోవడంతో అభివృద్ధి కుంటుపడింది. ఆర్థికవృద్ధి క్షీణించింది. ద్రవ్యోల్బణం పెరుగుతూపోతోంది. ఇరాన్ కరెన్సీ గణనీయంగా పతనం చెందింది. ఆర్థికవృద్ధికి ఊతం ఇచ్చే ప్రణాళికలు అమలుకు రాకపోతుండటంతో ఇరాన్ యువత సాంప్రదాయ వాదులకు చెక్‌పెట్టారు. ఆంక్షలతో ఏకాకిగా మారుతున్న ఇరాన్‌ను మళ్లీ ప్రపంచంతో కలుపుతానని ఎన్నికల్లో ప్రచారంచేసిన పెజెష్కియాన్‌కు భారీస్థాయిలోనే మద్దతు లభించిందని చెప్పాలి. పాశ్చాత్యదేశాలు ప్రకటించిన ఆంక్షలు సడలిస్తే తన అణుకార్యక్రమం అదుపులో ఉంచడానికి అంగీకరిస్తూ 2015లో ఇరాన్‌చేసుకున్న అణు ఒప్పందాన్ని మళ్లీ సవరించుకునే దిశగా అగ్రరాజ్యాలతో చర్చలు జరుపుతామని పెజెష్కియాన్ చేసిన హామీలు ఇరాన్ యువప్రజానీకాన్ని అమితంగా ఆకర్షించాయి. ప్రత్యర్థి జలీలీ పాశ్చాత్య దేశాలకు బద్ధవిరోధి. అణుఒప్పంద పునరుద్ధరణకు తీవ్ర వ్యతిరేకి. మొదటిరౌండ్‌లో ఓటు వేయనివారిని జలీలీ అధ్యక్షుడు కాకుండా చూడటానికే ఈసారి పెజెష్కియాన్‌కు ఓటువేసారని అంచనా. ప్రత్యర్థి కరుడుగట్టిన సాంప్రదాయవాది అయిన జలీలీ విజయం సాధిస్తేబాహ్య ప్రపంచంతో మరింత ఘర్షణ పడేలా ఇరాన్‌ను నడిపిస్తారని, దేశానికి ఆయన తీసుకువచ్చేదిఏమీ లేకపోగా మరిన్ని ఆంక్షలతో ఇరాన్‌ని ఎక్కువ ఏకాకిని చేస్తారని ప్రజలు




పెజెష్కియాన్

ముఖ్యంగా యువత భయపడ్డారు. ఇరాన్‌లో అత్యంశక్తివంతమైన గార్డియన్ కౌన్సిల్ 12 మంది సభ్యులతో పనిచేస్తుంది. మతపెద్దలు న్యాయనిపుణులు ఉన్న ఈకౌన్సిల్ ఇరాన్ రాజకీయాలపై ఎక్కువ పట్టుతో ఉంటుంది. ఆ కౌన్సిల్ పరిశీలనలోనే 70 మంది పేర్లలో పెజెష్కియాన్, జలీలీ పేర్లుఎంపికయ్యాయి. ఏళ్ల తరబడి ఉన్న అశాంతి ప్రభుత్వ వ్యతిరేకతగా మారి దేశాన్ని రెండేళ్లక్రితం కుదిపేసింది. అనేక మధ్యతరగతి, యువ ఇరాన్‌ప్రజానీకం అపనమ్మకం పెంచుకుని ఓటువేసేందుకే రాలేదు. అయితే రెండోవిడత జరిగిన పోలింగ్‌లోమాత్రం సంస్కరణల వాదానికే ప్రజలు పట్టంకట్టారు. పైగా పెజెష్కియాన్ అభ్యర్థిత్వానికి మాజీఅధ్యక్షులు హసన్ రౌహని, మహ్మద్ ఖ్వాతామిల మద్దతుకూడా ఉంది. అందువల్లనే ఇరాన్‌ప్రజలు సంస్కరణలు రావాలని కోరుకున్నారు. ఆంక్షల చట్రం నుంచి అభివృద్ధి పథంలోకి ఇరాన్‌ను పయనింపచేయాలన్నదే వారి ప్రగాఢ ఆకాంక్షగా నిలిచింది. అందుకే ఈ సంస్కరణల వాది, హృద్రోగ నిపుణుడికి పట్టం కట్టారని స్పష్టం అయింది. పైగా సరిహద్దుల్లో ఉన్నఉద్రిక్తతలను కూడా సడలించుకోవాల్సిన పరిస్థితి ఉంది. ఇజ్రాయిల్‌నుంచి తరచూ తమకు ముప్పు ఎదురవుతూనే ఉంది. ఇటీవలి కాలంలోనే ఇరుదేశాలు ఒకరిపై ఒకరు క్షిపణులు, డ్రోన్లు కూడా ప్రయోగించుకున్నారు. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో అగ్రరాజ్యాల జోక్యంతో తాత్కాలికంగా దాడులను ఉపసంహరించుకున్నారు. ఇదేపరిస్థితి ఎదురైతే మళ్లీ అశాంతి తప్పదన్న భావన ప్రజల్లో నెలకొంది. సాంప్రదాయవాదుల కారణంగా ప్రపంచదేశాల్లో ఇరాన్ మరింతగా ఏకాకి అవుతుందన్న ఆందోళన ప్రజలను సంస్కరణల వాదులవైపు మళ్లించిందని ఈఎన్నికలు రుజువుచేసాయి. గాజా యుద్ధంతో ఘర్షణలు, అణ్వాయుధ కార్యక్రమంపై పశ్చిమ దేశాలతో విబేధాలు, దేశీయంగా ప్రజల్లో పెరిగిపోయిన అసంతృప్తివంటివే మార్పును కోరుకున్నాయి. మొత్తం 6.1కోట్లమంది ఓటర్లకు గానుతొలివిడత 40శాతంమంది మాత్రమే పోలింగ్‌లో పాల్గొన్నారు. 1979 ఇరాన్ విప్లవం తర్వాత అతితక్కువ స్థాయిలో పోలింగ్ జరగడం ఇదే మొదటిసారి. అలాగే రెండేళ్లక్రితం హిజాబ్ ధరించలేదన్న కారణంతో అరెస్టు చేసిన మాషాఅమేని అనేయువత పోలీస్ కస్టడీలో చనిపోయిన సంఘటన ఇరాన్‌ను కుదిపేసింది. మోరల్ పోలీసింగ్‌కు వ్యతిరేకంగా యువత దేశవ్యాప్త నిరసనలు నిర్వహించింది. ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన ఈ సంఘటన ఇరాన్‌లోని యువతలో నెలకొన్న వ్యతిరేక భావాన్ని రుజువు చేసాయి. 8.28 కోట్ల జనాభా ఉన్న ఈదేశంలో వ్యవసాయం, హైడ్రోకార్బన్, ముడిచమురు, గ్యాస్ నిక్షేపాలు అత్యధికంగా ఉన్న దేశం. అభివృద్ధికి అపారమైన వనరులున్నా సాంప్రదాయ పిడివాదంతో దేశం వెనుకబడిందన్న వాదన ఉంది. ఇప్పుడు కొత్తగా ఎన్నికైన సంస్కరణల వాది నేతృత్వంలో అయినా ఇరాన్ ప్రపంచానికి చేరువ అవుతుందన్న విశ్వాసం అక్కడి యువతలో పెరిగింది. అందుకు అనుగుణంగా దేశాన్ని ప్రగతిపథంలో నడిపించే విధంగా అటు దౌత్యనీతిని, ఇటు ఆర్థిక స్వావలంబనను సాధించగలనన్న నమ్మకాన్ని ఇప్పుడు పెజెష్కియాన్ ఇరాన్ ప్రజలకు కలిగించాల్సిన అవసరం ఎంతో ఉంది. •

# వ్యవస్థల పటిష్టతే ప్రజాస్వామ్యానికి రక్ష

బి. లలితానంద ప్రసాద్

అటు కేంద్రంలోనూ ఇటు కొన్ని రాష్ట్రాల్లోనూ తాజాగా నూతన ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. గత అనుభవాల దృష్ట్యా ఇవి అన్నివిధాల ప్రజాస్వామ్యబద్ధంగా స్వచ్ఛమైన ఆదర్శపాలన ఇస్తాయని ఆశాభావంతో ఉండడం సహజం. గత ప్రభుత్వాలు మారిన ప్రతి సందర్భంలో అది కొత్త వారి సానుకూలత కన్నా ఇంతకుముందున్న వారికి ప్రతికూలంగా ఉండటం సర్వసాధారణమైంది. ఎంతో ఆశాభావంతో మార్చిన ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు ప్రజలకు నిరాశనే మిగల్చడం పరిపాటిగా పరిణమించింది. కనీసం ఇక ముందు అయినా మంచి మార్పురావాలని కోరడం అత్యాశకాదు. ఏది దానంతట అదిరాదు. అందుకు సంబంధితులంతా బాధ్యత వహించాలి. గత దశాబ్దంగా ప్రజాస్వామ్య మూలస్తంభాలైన పార్లమెంటు, ఎన్నికల వ్యవస్థ, న్యాయవ్యవస్థ, కేంద్ర రాష్ట్ర సంబంధాలు, యంత్రాంగం, మీడియా లాంటివి నిర్వీర్యమై అనేక సందర్భాల్లో పరాధీనమై స్వతంత్ర కోల్పోయినట్లు నిష్పాక్షిక, నిష్కర్ష ఆలోచనాపరుల అంచనా. ఇవన్నీ విడివిడిగాను, సమిష్టిగాను. ఎన్నడూ లేని రీతిలో ఇటీవల సమస్తం ఏకవ్యక్తి చుట్టూ పరిభ్రమించు పరిణామం ప్రపంచానికి అంతా పారదర్శకం. ఇవి ఎవరి కారణాలతో వారికి దేశీయంగా మీడియాలో రాకున్నా అంతర్జాతీయ మీడియాకళ్లు కప్పలేదనటం స్పష్టం. ఇందుకు ఎన్నికల ఫలితాలు అనంతరం ఆయా దేశాల్లో అందునా అమెరికా లాంటి అగ్రరాజ్య పత్రికల్లోని స్పందనలే తార్కాణం. వ్యక్తులెంతటి వారైనా వ్యవస్థలకు ప్రత్యామ్నాయం కారు, కాలేరు. వారి కోసం కాకపోయినా దేశం, పౌరుల, వర్తమానం, భవిష్యత్తు దృష్ట్యా అయినా తప్పనిసరిగా గత దశాబ్దపు పాలనలో ఆయా మౌలిక రాజ్యాంగ వ్యవస్థల పరిస్థితి పునర్ వివేచన చేసుకుంటే గాని సరిదిద్దడానికి అవకాశం ఉండదు. యావత్తు దేశానికి శాసన నిర్మాణ వ్యవస్థ అయిన పార్లమెంటు పనితీరు ఎంతటి అధమ స్థితిలో ఉందో చెప్పనలవి కాదు. సమావేశాలు జరిగింది అతి తక్కువ కాలం. అందులో ప్రధాని లాంటి వారు హాజరైంది మరీ తక్కువ. ఇక ప్రతి బిల్లు ఇంచుమించుగా ఎలాంటి చర్చలు లేకుండా చట్టాలు అయినాయి. అత్యధిక మెజార్టీ పేరుతో ప్రతిపక్షాన్ని నామవశిష్టం చేసేశారు. ఆఖరికి కీలక నేతలను అనర్హులు గావించడానికి వెనుకాడలేదు. అధమస్థాయి అవహేళనతో ప్రజల ముందు చౌకబారుగా మిగిలారు. గత పదిసంవత్సరాలుగా బిల్లులు చట్టాలుగా రూపొందించాల్సిన ప్రతి విధాన నిర్ణయాల ప్రక్రియ పిఎంఒకే పరిమితమైంది. అనేక విషయాల్లో మంత్రి వర్గాన్ని, పార్లమెంటును పూర్తిగా విస్మరించింది. ప్రత్యర్థులమీద వాచాలతతోదాడులు నిత్యకృత్యాలు అయినాయి. అసమ్మతి స్వరాల్ని నలిపివేశారు. ఆర్థిక నేరస్తులు చెంత చేరగానే పవిత్రులు అయ్యారు. నిశ్శబ్దంగా దేశాన్ని దాటించారు. ఎన్నోఆశలతో ఆకాంక్షలతో మార్పుకోరి ఎంపిక చేసుకున్నవారి పరిస్థితి నానాటికీ తీసికట్టు అన్నట్లు ఉంటే ఇక వారికి దిక్కెవరు?అసంఖ్యాక అట్టడుగు వారి బతుకులు బాగుపడేది ఎప్పుడు? కనీసం ఏనాడైనా ఆలోచిస్తున్నారా ఈ కుబేర ప్రజాప్రతినిధులు. వారి బతుకులని, జీవనాన్ని ఏ కొంతైనా మెరుగుపరచకపోగా భావోద్వేగాలు రెచ్చగొట్టి, పరస్పర విద్వేషాలు రెచ్చగొట్టేది స్వలాభం పంటలు పండించుకోవడానికా?అన్యోన్యంగా ఉండే సభ్య సమాజాన్ని నిట్టనిలువుగా చీల్చడానికా? గతంలో 2016లో డిమానిటైజేషన్, 2017లో జిఎస్టీ, అనంతరం రైతుచట్టాలు లాంటివి ఎన్నో ఎలాంటి సమగ్ర చర్చలు లేకుండానే బిల్లులు చట్టాలైనాయి. మొదటి దానివల్ల నల్లధనం అంతా తెల్లధనం అయింది. రెండో దాని వల్ల రాష్ట్రాల ఆదాయాలు కోల్పోవడంతోపాటు ప్రతిదాని ధరలు ఆకాశాన్నంటాయి. మూడోది ఉద్యమానికి దారితీసి ఉపసంహరణ తప్పనిసరి అయింది. ఇలాంటి దాఖలాలు అనేకం. లక్షలాది ఓటర్లచే ఎన్నికకాబడిన వారు తమ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చకుంటే ఇక ఆ పౌరులకు దిక్కెవరు? శాసన నిర్మాణ వ్యవస్థ ఇలాఉంటే ఇక మిగతావాటి మాటేమిటి? అన్ని పక్షాలకు చెందినవారు ప్రతి బిల్లువిషయంలో సమగ్ర




చర్చల్లో భాగస్వాములు కావాలి. అధికారపక్షం వారిని భాగస్వాములు చేయాలి. తద్వారా వారి మేధా సంపత్తి ప్రజానీకానికి శ్రేయస్కరం కాగలదు. అందుకు తగిన కృషి, అధ్యయనం, ప్రజల ప్రయోజనం పట్ల పూర్తి నిబద్ధత, అంకితభావం, పరస్పర విరుద్ధ అంశాలలో విధానాల సమన్వయ, సంయమనం దృష్టి ఉంటే గాని సాధ్యపడదు. ఇవి ఉన్నవారు సైతం వాటిని నిరంతరం పెంపొందించుకుంటూనే ఉండాలి. లేనివారు అందుకు ఉపక్రమించాలి. అప్పుడే వారు బాధ్యతల్ని, ప్రజలపట్ల విద్యుక్తధర్మాన్ని, కర్తవ్యాన్ని సక్రమంగా నిర్వర్తించగలరు. ఈ 18వ పార్లమెంటులో ఉన్న 90శాతంపైగా కోటీశ్వరులు ఎంతగా ఈపని చేయగలరనేది రాగలకాలం తెలుపుతుంది. రాజ్యాంగం ప్రసాదించిన మరో అత్యున్నత వ్యవస్థ న్యాయవ్యవస్థ. ఇది అనేక సందర్భాలలో కేంద్రం అధికార కనుసన్నలలో మెలుగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటుంది. ఆయా రాష్ట్రాల్లో అందునా గుజరాత్ లాంటిచోట్ల జరిగిన మారణహోమం, మతపర విధ్వంసాల తీర్పులపై వాటి నిష్పాక్షికతపై అనేక వర్గాల్లో పలు విధాల అనుమానాలు ఉన్నాయి. అంతేగాక కొందరు ఉన్నత స్థానాల్లో వారు సైతం అత్యున్నత న్యాయస్థానాల తీర్పులు తప్పుపట్టడం, వాటికి వ్యతిరేక వ్యాఖ్యలు చేయడం, పదవీ విరమణ అనంతరం న్యాయమూర్తులు రాజకీయ పదవుల స్వీకరించడం లాంటివి అనేకం ప్రజల కలవరానికి కారణం అవుతున్నాయి. న్యాయవ్యవస్థ స్వతంత్రత, నిష్పాక్షికత, ప్రతిష్ట, పనితీరు మిగతా వ్యవస్థలను సరిచేయడానికి కాక ప్రజాస్వామ్య పరిరక్షణకు, పరిఢవిల్లడానికి కారణమవుతుంది. ఈవ్యవస్థ అలా ఉండాల్సిన, ఉంచాల్సిన నైతిక బాధ్యత కూడా ఎన్నికైన ప్రభుత్వాలపైన, అందులో శాసన నిర్మాణ కేంద్రమైన పార్లమెంటుపైన అత్యధికంగా ఉంది. లేకుంటే దాని దుష్ఫలితాలు దీర్ఘకాలంగా బహురూపాల్లో యావత్తు సమాజం భరింపక తప్పదు. ఇదిఅన్ని వ్యవస్థలకు వర్తిస్తుంది. ఇందుకు సుప్రీంలో, రాష్ట్ర హైకోర్టులోను సంవత్సరాల తరబడి ఉన్న వేలాది ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి. వారికి కావాల్సిన సమస్త మౌలికసదుపాయాలు అదనంగా కల్పించాలి. ఉన్నవాటిని మెరుగుపరచాలి. తద్వారానైనా సర్వత్ర పేరుకుపోయి ఉన్న లక్షలాది పెండింగ్ కేసులను పరిష్కరించవచ్చు. గత దశాబ్దంగా కేంద్ర, రాష్ట్ర సంబంధాలలో గణనీయమైన గుణాత్మక మార్పులు వచ్చాయి. జిఎస్టీతో రాష్ట్రాల ఆదాయాలకు గండిపడింది. ఉమ్మడి జాబితాలో కొన్నింటిని కేంద్రం కబళించింది. ఇలాంటి వాటితో రాష్ట్రాల స్వేచ్ఛను హరించే కేంద్రం గుత్తాధిపత్యం చెలాయించడం ప్రజాస్వామ్యంలో, ఫెడరల్ వ్యవస్థలో సరైంది కాదు. దీని కారణంగా రాష్ట్రాలు తమ స్వతంత్రతను కోల్పోతున్నాయి. పరస్పర ఆరోపణలకు తావిస్తున్నాయి. అనేక అంశాలపై కేంద్రంపై ఆధారపడాల్సివస్తుంది. వీటి పరిధి విస్తరించే కొలదీ సమస్యలు సంక్లిష్టం అవుతున్నాయి. ఇందుకు తాజా ఉదాహరణ 'నీట్' పరీక్షల ఉదంతం. సంక్లిష్టత తగ్గితే సమస్య ఉధృతి విస్తృతి తగ్గుతుంది. ఇవన్నీ ఒకఎత్తయితే గతదశాబ్దంగా దేశవ్యాప్తంగా విపక్షాలు అధికారంలో ఉన్నరాష్ట్రాల్లో ప్రతిచోట గవర్నర్ వ్యవస్థపాత్ర పరమ జుగుప్సాకరంగా తయారైంది. ఒక రాష్ట్ర రాజ్యాంగ అధినేత ఇంతలా దారుణంగా దయనీయంగా ప్రవర్తిస్తారనినాటి రాజ్యాంగ నిర్మాతలు ఎవరు కనీసంఊహించిఉండరు. ఈ వ్యవస్థలో వారు ఎవరైనా వారి ఆలోచనాసరళి, పనితీరు మార్చుకుని సరైన పంథా అవలంబించకుంటే అదిప్రజల్ని, ప్రజాస్వామ్యాన్ని తమస్థాయిని కించపరుచుకున్నట్లు. రాజ్యాంగరీత్యా ప్రతివ్యవస్థకు దాని హక్కులు, బాధ్యతలు దానికిఉంటాయి. వ్యక్తిలేకుండా వ్యవస్థలుండవు. వ్యవస్థ పటిష్టతకు సక్రమవర్తనకు అందరుపూర్తి బాధ్యులు. వారివ్యక్తిత్వం, విజ్ఞత, వివేకం, వివేచన, నిబద్ధత, సమర్థత, అంకితభావం, లాంటి సమస్త లక్షణాలు వారి పనితీరుపై ప్రతిఫలిస్తాయి. వీటిలో ఏకొంతైనా మార్పువస్తేనే అధికార మార్పిడికి అర్థంపరమార్థం. లేకుంటే ఎప్పటిలా పేరుమార్పు, సంవత్సరాల్లో మార్పు తప్పపరిస్థితులు అన్ని ఎక్కడ వేసినగొంగళి అక్కడే అన్నట్లుఉంటాయి. ఇదివ్యవస్థల పటిష్టత ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం ద్వారానే సాధ్యం. ఇందుకు నిజాయితీగా సమిష్టి కృషి అవసరం. •

# అయోధ్య తరహా ఓటమి బిజెపికి గుజరాత్‌లోనూ తథ్యం

### అహ్మదాబాద్ కాంగ్రెస్ సమావేశంలో రాహుల్ గాంధీ




**అహ్మదాబాద్, జులై 6:** గుజరాత్‌లో అధికారంలో ఉన్న బిజెపికి సార్వత్రిక ఎన్నికల్లో అయోధ్య తరహా ఓటమి తప్పదని, ఈసారి ఎన్నికల్లో గుజరాత్‌లోని అధికారపక్షానికి అదే ఓటమి ఎదురవుతుందని ఇండియా కూటమి లోక్‌సభా పక్ష నాయకుడు రాహుల్ గాంధీ హెచ్చరించారు. గుజరాత్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రాహుల్ గాంధీ మాట్లాడుతూ పార్టీపై కార్యకర్తలు కూడా రాష్ట్రంలో బిజెపిని ఓడించేందుకే పని చేస్తారని అన్నారు. సాహసికులయిన బబ్బర్‌షేర్ కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు ఈసారి బిజెపిని ఓడించి తీరుతారన్నారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు బిజెపి అయోధ్యలో అంటే ఫైజాబాద్ నియోజకవర్గంలో పరాజయం ఓటమి ఇపుడు గుజరాత్‌లో కూడా తప్పదని రాహుల్ పేర్కొన్నారు. గుజరాత్‌ప్రజలు నిర్భయంగా ఎదుర్కొనే పరిస్థితులు ఏర్పడితే బిజెపి కచ్చితంగా ఓటమి పాలవుతుందని, ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో గుజరాత్ అసెంబ్లీలో కాంగ్రెస్ విజయం సాధించి తీరుతుందని అన్నారు. కాంగ్రెస్ కార్యాలయంపై బిజెపి కార్యకర్తల దాడిపై ఆయన స్పందిస్తూ మా ఆఫీసులోకి దూసుకువచ్చి ధ్వంసంచేసి మాకు సవాల్ విసిరారని, ఇపుడు మేం చెపుతున్నాం ఆపార్టీకి గుజరాత్‌లో ఓటమి తప్పదని అన్నారు. వారి ఇదేవిధంగా మా కార్యాలయాలను ధ్వంసంచేస్తే మేం ఆ ప్రభుత్వాన్ని కూల్చివేస్తామని హెచ్చరించారు. అహ్మదాబాద్‌లోని పాల్డి ప్రాంతంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై ఈ నెల ఒకటవ తేదీ విహెచ్‌పి, బజరంగ్‌దళ్ కార్యకర్తలు గాంధీ పోస్టర్లను పాడుచేసారని వాచ్‌మాన్ గర్జించి కూడాపైనా దాడిచేసారని రాహుల్ ఆరోపించారు. ఈ సంఘటన జరిగిన మరుసటి రోజే రాహుల్ అక్కడి సమావేశానికి రావడం జరిగింది. అంతకుముందే బిజెపి కాంగ్రెస్ కార్యకర్తల మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణలు చెలరేగాయి. పోలీసుల కథనం ప్రకారం రెండు వర్గాలు రాళ్లు రువ్వుకున్నాయని, ఐదుగురు పోలీసు సిబ్బందితోపాటు ఒక అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ కూడా గాయపడినట్లు తేలింది. మహాత్మాగాంధీ జన్మస్థలం గుజరాత్ అని కాంగ్రెస్ పార్టీ అహింసా విలువలను కట్టుబడి పనిచేస్తుందని, పార్టీ కార్యకర్తలు సంయమనంతో ఉండాలని రాహుల్ పిలుపునిచ్చారు. ఎవ్వరికీ భయపడవద్దని వారికి సరైన రీతిలో గుణపాఠం చెబుతామని రాహుల్ ధైర్యం చెప్పారు. అలాగే సమావేశంలో గుజరాత్ కాంగ్రెస్‌లో తలెత్తుతున్న కొన్ని లోపాలను ఎత్తిచూపించారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. గుజరాత్ కాంగ్రెస్‌లో రెండురకాల నాయకులున్నారని, ఒకరు రేసుగుర్రాల్లా దూసుకుపోతుంటే మరోటి పెళ్లిళ్లకు వెళుతున్న గుర్రంలా ఉందని పేర్కొన్నారు. కొన్నిసార్లు కాంగ్రెస్‌పార్టీ ఈ పెళ్లిళ్ల గుర్రాలను కూడా రేసుగుర్రాలుగా మారుస్తుందని అయితే ఈరెండు గుర్రాలను సమన్వయం చేయాల్సిన అవసరం ఉందని చెప్పారన్నారు. అయోధ్యలో బిజెపి ఓటమి అనివార్యం అయిందని, ప్రజలనుంచి భూమిని లాక్కున్నారని, వారి షాపులు, ఇళ్లు అన్నీ బుల్‌డోజర్‌తో నేలమట్టం చేసారని, ఇప్పటికే వారికి పరిహారం చెల్లించలేదని రాహుల్ ఆరోపించారు. అద్వానీజీ ప్రారంభించిన ఈ ఉద్యమం అయోధ్యను కేంద్ర బిందువు చేసిందని, ఇపుడు ఇండియా కూటమి ఓడించిందని గాంధీ అన్నారు.

బిజెపి యువజన విభాగం ఇచ్చిన ఫిర్యాదుపై ఐదుగురు కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అరెస్టుచేసారు. వీరిని కలిసేందుకు రాహుల్ గాంధీ వెళ్లాలనుకుంటే వెంటనే వాస్నా పోలీస్ స్టేషన్‌నుంచి వారిని సబ ర్మతి సెంట్రల్‌జైలుకు తరలించారు. ఐదుగురిని సీజెఎం బిజి రాథోడ్ ఎదుట హాజరుపరిచామని, పోలీస్ రిమాండ్ గడువు నేటితో ముగియడంతో మేజిస్ట్రేట్‌ముందు హాజరుపరిచామని వెంటనే జైలుకు తరలించాల్సి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇమ్రాన్ ఖేడావాలా మాట్లాడుతూ రిమాండ్ సమయం సాయంత్రం నాలుగు వరకూ ఉంటే పోలీసులు హడావిడిగా కార్య కర్తలను తరలించారని అన్నారు. పార్టీ లీగల్‌సెల్ సబర్మతి సెంట్రల్‌జైలు అధికారులను సంప్రదించి అనుమతి కోరిందని అన్నారు. జైలులో కార్య కర్తలను కలవలేనిపక్షంలో రాహుల్ వారి కుటుంబాలను కలుస్తారని ఖేడావాలా తెలిపారు. పోలీసులు రెండుగ్రూపుల పైనా ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేసారు. ఒక ఎఫ్‌ఐఆర్‌లో 450 మంది బిజెపి కాంగ్రెస్ కార్యకర్తలపై నమోదుచేస్తే మరోటి బిజెపి యూత్‌వింగ్‌చేసిన ఫిర్యాదుపై నమోదుచేసారు. ఈ ఎఫ్‌ఐఆర్‌తోనే ఐదుగురు కాంగ్రెస్ కార్యకర్తలను అరెస్టు చేసారు. రాహుల్ తన పర్యటనలో రాజ్‌కోట్ గేమింగ్ జోన్‌ప్రమాదంలో మృతుల కుటుంబాలను కూడా కలవాల్సి ఉంది, అలాగే వడోదరలో పడవమునిగిన సంఘటనలో బాధితులు, మోర్బి వంతెన కూలిన సంఘటనలో బాధితుల కుటుంబాలను కలుస్తారని పార్టీ కార్యవర్గం వెల్లడించింది.

## కోట్లలో ఆస్తులు.. ఆడి కారు.. విమానంలో చెక్కర్లు!

# గుజరాత్‌లో చిక్కిన అంతర్రాష్ట్ర దొంగ




**గాంధీనగర్, జులై 6:** కాలం కలిసొచ్చినంత సేపు.. మనం ఏం చేసినా చెల్లుతుంది. అదే కాలం కొద్దిగా కలిసి రాకుంటే.. ఎక్కడ పడాలో అక్కడే పడేటట్లు చేస్తుంది. అదే జరిగింది. రోహిత్ కనుబాయి సోలంకి విషయంలో. ఒక ఊరు, ఒక ప్రాంతం, ఒక రాష్ట్రమన్నట్లుగా కాకుండా.. చాలా రాష్ట్రాల్లో తన చోరకళను ప్రదర్శించాడు. అలా అతగాడు ఇటీవల గుజరాత్ పోలీసులకు చిక్కాడు. ఆ క్రమంలో 'అతడిని' ఖాకీలు తమదైన శైలిలో విచారణ చేశారు. దీంతో చోరకళలోని అతడి హస్తప్రావీణ్యాన్ని చూసి కనిపించని నాలుగో సింహం సైతం ఆశ్చర్యపోయింది. దీంతో అతడిని.. అతడిలోని టాలెంట్‌ను చూసి పోలీసులు సైతం ఈ సందర్భంగా ముక్కున వేలేసుకున్నారు.

పోలీసులు విచారణలో.. తనకు ముంబైలో విలాసవంతమైన ప్రాంతంలో ముంబ్రాలో ఒక ఫ్లాట్ ఉందని ఒప్పుకున్నాడు. దాని విలువ రూ. కోటి ఉంటుందని చెప్పాడు. అలాగే ఆడి కారు సైతం తనకుందన్నాడు. అయితే చోరీల కోసం విమానంలో ప్రయాణాలు చేస్తూ.. ఫైవ్‌స్టార్ హోటళ్లలో దిగేవాడినని విచారణలో సోలంకి అంగీకరించాడు.

ఇక మొత్తం 19 చోరీ కేసుల్లో సోలంకి నిందితుడిగా ఉన్నాడు. వలసద్‌లో మూడు, సూరత్ లో ఒకటి, పోర్‌బందర్‌లో ఒకటి, సెల్వాల్‌లో ఒకటి, తెలంగాణలో రెండు, ఆంధ్రప్రదేశ్‌లో రెండు, మధ్యప్రదేశ్‌లో రెండు, మహారాష్ట్రలో ఒకటి చొప్పున అతడిపై చోరీ కేసులు నమో దయ్యాయని పోలీసులు వివరిం చారు. ఇక మహా రాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలో సైతం పలు చోరీలకు సోలంకి పాల్పడినట్లు అంగీకరిం చాడని పోలీసులు తెలిపారు. ముస్లిం మహిళతో వివాహం కోసం సోలంకి తన పేరును అర్హాన్‌గా మార్చు కున్నాడని పోలీసులు పేర్కొన్నారు.

అయితే సోలంకికి డ్రగ్స్ అలవాటు ఉందన్నారు. ముంబైలోని నైట్‌క్లబ్బులు, డ్యాన్స్‌బార్లలో గడుపుతూ.. అతడు జీవితాన్ని ఖుషీ ఖుషీ చేసేవాడని గుజరాత్ పోలీసులు తెలిపారు. ఇక అతడి ఒక నెల ఖర్చు రూ. 1.50 లక్షలు ఉందని సోలంకి చెప్పాడని పోలీసులు వివరించారు.

మొత్తం 64 కళల్లో చోర కళ కూడా ఉంది. ఆ కళకు.. వేష భాషలు, ప్రాంతాలతో పట్టింపు లేదని రోహిత్ కనూబాయి సోలంకి.. తన చర్యల ద్వారా రుజువు చేశాడనే విషయం స్పష్టమవుతుంది. వాపీలో రూ. లక్ష చోరీ జరిగింది. ఈ కేసులో అతడిని గుజరాత్ పోలీసులు ఇటీవల అరెస్టు చేశారు. అ క్రమంలో అతడు.. తన గత చరిత్రను పోలీసుల ముందు వివరించాడు.

# ఇరాన్ కొత్త అధ్యక్షుడిగా మసౌద్ పెజెష్కియాన్

### సంస్కరణవాదికే పట్టం..



**టెహరాన్, జులై 6:** ఇబ్రహీం రైసీ (63) హెలికాప్టర్ ప్రమాదంలో దుర్మరణం చెందడంతో ఇరాన్‌లో కొత్త అధ్యక్షుడిని ఎంపిక చేసేందుకు ఎన్నికలు నిర్వహించారు. వాటిలో మసౌద్ పెజెష్కియాన్ విజయం సాధించారు. పిడివాదిగా పేరు పొందిన సయీద్ జలిలితో పోటీపడి గెలుపొందారని ఆదేశ హోంమంత్రిత్వశాఖ వెల్లడించింది. ఈ ఎన్నికల్లో 30 మిలియన్ల మంది ఓటు వేయగా పెజెష్కియాన్‌కు 16 మిలియన్లు.. జలిలికి 13మిలియన్ల ఓట్లు వచ్చాయని ఎన్నికల సంఘం వెల్లడించింది. సంస్కరణవాదిగా పేరున్న మసౌద్.. హృద్రోగ నిపుణుడు. ఇరాన్‌ను ఆంక్షల చట్రం నుంచి బయటకు తీసుకురావడానికి పాశ్చాత్య దేశాలతో సంబంధాలను పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తానని తన ప్రచారంలో పేర్కొన్నారు. ఆయన అభ్యర్థిత్వానికి మాజీ అధ్యక్షులు హసన్ రౌహానీ, మహమ్మద్ ఖాటామి మద్దతు ఉంది. ఇదిలా ఉంటే.. జూన్ చివర్లో అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి పోలింగ్ జరిగింది. అయితే నాటి పోలింగ్‌లో దాదాపు 60 శాతం మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోకపోవడంతో జులై 5న రెండో బ్యాలెట్ (రన్ ఆఫ్ పోలింగ్)ను నిర్వహించారు. గత కొన్నేళ్లుగా ఇరాన్ ఎదుర్కొంటున్న ఆర్థిక కష్టాల నేపథ్యంలో ఆగ్రహంతో ఉన్న ప్రజలు ఈ ఓటింగ్ పట్ల ఆసక్తి చూపలేదు. ఇద్దరు అభ్యర్థులను, వ్యవస్థను తిరస్కరించడానికే వారు ఇలా చేశారని మునుపటి ఓటింగ్ గురించి రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. పోలైన ఓట్లలో 50 శాతంపైగా వచ్చిన వారే విజేతఅవుతారని ఇరాన్ చట్టాలు చెబుతున్నాయి. అలా రానప్పుడు అగ్రస్థానంలో ఉన్న ఇద్దరు అభ్యర్థుల మధ్య వారంరోజుల తర్వాత రన్ ఆఫ్ పోలింగ్ నిర్వహించాలి. ఇలా 2005లో ఒకే ఒక్కసారి జరిగింది. ఇప్పుడు కూడా రన్ ఆఫ్ పోలింగే.



# తొక్కిసలాట బాధ్యులు తప్పించుకోలేరు..

### హత్రాస్ ఘటనపై భోలేబాబా

**న్యూఢిల్లీ, జులై 6:** ఉత్తరప్రదేశ్‌లో జరిగిన హాత్రాస్ తొక్కిసలాట ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన సంగతి తెలిసిందే. దాంతో భోలే బాబా పేరు దేశమంతా మారుమోగిపోయింది. ఈ నేపథ్యంలో ఆయన తొలిసారి మీడియా ముందుకు వచ్చారు. ఆ దుర్ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. జులై2 ఘటనతో మేం చాలా వేదనకు గురయ్యాం. ఈ క్లిష్ట సమయంలో ఆ భగవంతుడు బాధను భరించే శక్తిని ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను. తొక్కిసలాటకు బాధ్యులైన వారు శిక్ష నుంచి తప్పించుకోలేరని నేను నమ్ముతున్నాను. నాకు ప్రభుత్వంపై విశ్వాసం ఉంది. మృతులు, గాయపడిన కుటుంబాలకు అండగా ఉండాలని కమిటీ సభ్యులకు సూచించాను అని మీడియా ముందు మాట్లాడారు. అలీగఢ్‌తో పాటు హాత్రస్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో సత్సంగ్ పేరుతో బాబా ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతుంటారు. వేల సంఖ్యలో భక్తులు హాజరవుతుంటారు. కొన్నిసార్లు లక్షల్లో జనం వస్తుంటారు. జులై 2న హాత్రస్‌లో నిర్వహించిన సత్సంగ్‌కు 80వేల మందికి ఏర్పాట్లు చేయగా రెండున్నర లక్షల మంది హాజరయ్యారు. సేవాదర్ ఆర్మీగా పిలిచే బృందం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇక ఆ రోజు ముఖ్య సేవాదర్‌గా ఉన్న దేవ్‌ప్రకాశ్ మధుకర్ పోలీసుల ముందు లొంగిపోయాడు. పోలీసులు నమోదు చేసిన ఎఫ్‌ఐఆర్‌లో అతడే ప్రధాన నిందితుడిగా ఉన్నాడు.

# కొత్త ప్రధానికి బాధ్యతలు అప్పగించి సైకిల్‌పై సాధారణ పౌరుడిగా మాజీ ప్రధాని నిష్క్రమణం

**హేగ్, జులై 6:** నెదర్లాండ్స్ ప్రధానమంత్రిగా 14 ఏళ్లు సేవలందించిన మార్క్ రుట్టే ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఓటమి చవిచూసారు. అయితే కొతనత ప్రధానిగా ఎన్నికయిన డిక్‌షూఫ్‌కు అధికారికంగా బాధ్యతలు అప్పగించి రుట్టే సాధారణ పౌరుడిగా సైకిల్ తొక్కుకుంటూ వెళ్లిపోయారు. అయితే ఇలా చేయడం ఆదేశ ఆచారంగా చెపుతున్నారు. ఎలాగైతే ఖాళీ చేతులతో ప్రజలకు ప్రాతినిధ్యం వహించడానికి వచ్చారో అలాగే వెళ్లిపోవడం అక్కడ జరుగుతుందని స్థానికులు చెపుతున్నారు. అలా మాజీ ప్రధాని రుట్టే సైకిల్‌పై వెళ్లిన వీడియో ఇపుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వీడియోలో ఆయన సైకిల్‌పై అధ్యక్ష భవనంనుంచి బయటకు వస్తున్న సమయంలో కొంతమంది రుట్టేను చప్పట్లు కొట్టి ప్రశంసిస్తున్న వీడియోలు సామాజికమాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. అయితే రూట్టేకు సైకిల్ రైడ్‌చేయడం ఇదే తొలిసారి కాదు. అంతకుముందు కూడా సభలకు



సైకిల్‌పై వచ్చి తన నిరాడంబరతను అంకిత భావాన్ని ప్రజలకు చాటిచెప్పారు. 14 ఏళ్లపాటు నెదర్లాండ్స్ ప్రధానిగా సేవలు అందించిన మార్క్ రుట్టే వచ్చే ఏడాది నాటో కొత్త సెక్రటరీ జనరల్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు.

# హత్రాస్ తొక్కిసలాట కేసులో ప్రధాన ముద్దాయిని అరెస్టు చేశాం

### జిల్లా ఎస్‌పి నిపుణ్ అగర్వాల్




**లక్నో, జులై 6:** ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్ జిల్లాలో జరిగిన తొక్కిసలాట ఘటనపై విచారణ వేగవంతంగా కొనసాగుతోంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న దేవ్‌ప్రకాశ్ మధుకర్‌ను పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారు. ఈ క్రమంలో హత్రాస్ జిల్లా ఎస్‌పి నిపుణ్ అగర్వాల్ శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి కేసు వివరాలను వెల్లడించారు. 'కేసులో ప్రధాన నిందితుడైన దేవ్ ప్రకాశ్ మధుకర్‌ను అదుపులోకి తీసుసుకున్నాం. అంతకుముందు అతనిపై లక్ష రూపాయల రివార్డు ప్రకటించాం. ఢిల్లీలోని నజఫ్‌గఢ్‌లో నిందితుడు పట్టుబడ్డాడు. అతడిని అరెస్టు చేసి హత్రాస్‌కు తీసుకువచ్చాం. కేసు తదుపరి దర్యాప్తు కొనసాగుతున్నది. సత్సంగ్ కార్యక్ర మానికి విరాళాలు ఎక్కడి నుంచి వస్తున్నాయనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నాం. కేసును ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్టుమెంట్ దృష్టికి కూడా తీసుకెళ్తాం. విరాళాల సేకరణలో అవకతవ కలుంటే వాళ్ల వదిలిపెట్టరు' అని ఎస్పీ నిపుణ్ అగర్వాల్ చెప్పారు. కేసుకు సంబంధించి ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్న ప్రధాన నిందితుడు దేవ్ ప్రకాశ్ మధుకర్.. నారాయణ్ సకార్ హరి అలియాస్ భోలేబాబాకు ప్రధాన సహాయకుడు. తొక్కిసలాటకు కారణమైన సత్సంగ్ కార్యక్రమానికి ఏర్పాట్లు చేసింది మధుకరే అని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. కాగా, హత్రాస్ తొక్కిసలాటలో మొత్తం 121 మంది ప్రాణాలు కోల్పోయారు.

# తుపాకితో కాల్చుకుని అగ్నివీర్ ఆత్మహత్య



**ఆగ్రా, జులై 6:** ఆగ్రాలోని తాజ్‌నగరిలో ఉన్న ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కాంప్లెక్స్‌లో 22 ఏళ్ల అగ్నివీర్ తుపాకితో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మంగళవారం రాత్రి తన ఇన్సాస్ రైఫిల్‌తో కాల్చుకుని చనిపోయాడని కాంప్లెక్స్ అధికారులు వెల్లడించారు. అయితే ఆతడి ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. యుపిలోని బల్లియా జిల్లాకు చెందిన శ్రీకాంత్ కుమార్ చౌదరిగా మృతుడిని గుర్తించారు. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అధికారులు వెంటనే విచారణకు ఆదేశించారు. చౌదరి మరణానికి గల కారణాలను వెలికితీయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. తన స్వస్థలం నారాయణ్‌పూర్‌లో గురువారం అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలను పూర్తి చేసారు. షాగంజ్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఒ అమిత్‌కుమార్ మాన్ మాట్లాడుతూ కుటుంబసభ్యులు ఇప్పటివరకూ ఎలాంటి ఫిర్యాదుచేయలేదని దర్యాప్తు మాత్రం కొనసాగుతున్నట్లు తెలిపారు. 2022 డిసెంబరులో చౌదరి ఐఎఎఫ్‌లో చేరాడు. ఆగ్రాకు ఆరునెలలక్రితమే వచ్చాడు. ఈనెల 3వ తేదీ ఇంటికి వచ్చి పదిరోజుల తర్వాత మళ్లీ విధుల్లోకి వెళ్లినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

# బిభవ్‌కుమార్ జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు

**న్యూఢిల్లీ, జులై 6:** ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలివాల్‌పై దాడి కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సహచరుడు బిభవ్‌కుమార్‌కు మరోసారి నిరాశ ఎదురైంది. ఆయన జ్యుడిషియల్ కస్టడీని జులై 16వ తేదీ వరకూ ఢిల్లీ తీస్ హజారే కోర్టు శనివారం పొడిగించింది. ఆప్ రాజ్యసభ సభ్యురాలు స్వాతిమలివాల్‌పై దాడి కేసులో దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ పీఏ బిభవ్ కుమార్ జ్యుడీషియల్ కస్టడీ నేటితో ముగిసింది. దాంతో ఢిల్లీ పోలీసులు ఆయనను తీస్ హజారీ కోర్టులో హాజరుపర్చారు. తదుపరి విచారణ కోసం 10 రోజులు కస్టడీకి ఇవ్వాలని కోరారు. దీంతో కోర్టు బిభవ్ కుమార్ జ్యుడీషియల్ కస్టడీని ఈ నెల 16 వరకు పొడిగించింది. కేజ్రీవాల్ నివాసానికి వెళ్లిన తనపై బిభవ్ కుమార్ భౌతిక దాడికి పాల్పడ్డాడని స్వాతి మలివాల్ ఈ ఏడాది మే 16న పోలీసులకు ఫిర్యాదు చేసింది. మే 13న తనపై దాడి జరిగిందని ఆమె తన ఫిర్యాదులో పేర్కొంది. మే 18న పోలీసులు బిభవ్‌ను అరెస్టు చేశారు. అప్పటి నుంచి ఆయను ఢిల్లీ పోలీసులు విచారిస్తున్నారు. కాగా, స్వాతి మలివాల్‌పై తాను ఎలాంటి భౌతిక దాడికి పాల్పడలేదని, తనపై ఆమె తప్పుడు కేసుపెట్టారని బిభవ్ కుమార్ చెబుతున్నారు. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ సహా ఆప్ నాయకులంతా కూడా బిభవ్ నిర్దోషి అని నమ్ముతున్నారు. స్వాతిమాలివాల్ బీజేపీ ట్రాప్‌లో పడి తప్పుడు కేసు పెట్టిందని ఆరోపిస్తున్నారు. ఆ మేరకు మే 13న స్వాతిమలివాల్ కేజ్రీవాల్ నివాసం దగ్గర సిబ్బందికి వార్నింగ్ ఇస్తున్న దృశ్యాలను ఆప్ షేర్ చేసింది.



# పేపర్ లీక్ ఆరోపణలతో ప్రిన్సిపల్‌ను కుర్చీతో సహా బయటకు తోసేసిన సిబ్బంది

**లక్నో, జులై 6:** పేపర్ లీక్ కుంభకోణంలో ప్రమేయం ఉందన్న ఆరోపణలతో ఒక ప్రిన్సిపల్‌ను సిబ్బంది అంతా కలిసి బయటకు తోసేశారు. ఆమెఫోన్ లాగేసుకుని, కుర్చీ నుంచి లేపి, బలవంతంగా బయటకు పంపారు. విద్యాసంస్థ ఛైర్మన్ కూడా సిబ్బందితో జతకలిశారు. ఫిబ్రవరిలో జరిగిన యుపిపిఎస్‌సి రివ్యూ ఆఫీసర్, అసిస్టెంట్ రివ్యూ ఆఫీసర్ ప్రశ్నాపత్రం లీకేజి వ్యవహారంలో ఉత్తరప్రదేశ్‌లోని ప్రయా గరాజ్‌కు చెందిన బిషప్ జాన్సన్ గర్ల్స్ స్కూల్‌పై ఆరోపణలు వచ్చాయి. పరీక్ష ప్రారంభం కావడానికి ముందు పేపర్ లీక్ జరిగిందని అధికారులు గుర్తించారు. ఇందుకు సంబంధించి స్పెషల్ టాస్క్‌ఫోర్స్ ఆ విద్యాసంస్థకు చెందిన ఉద్యోగి వినీత్ జస్వంత్‌ను అదుపులోకి తీసు కుంది. ఆ వ్యవహారంలో ప్రిన్సిపల్ పారుల్ పాత్ర కూడా ఉందని వెలుగులోకి వచ్చిందని యాజమాన్యం ఆరోపించింది. దాంతో ఆమె స్థానంలో కొత్త ప్రిన్సిపల్‌గా షిర్లే మాస్సేను నియమించింది. షిర్లే రావడం చూసి, పారుల్ ప్రిన్సిపల్ గదికి వెళ్లి గడియపెట్టుకున్నట్లు తెలుస్తోంది. తర్వాత



మిగతా సిబ్బంది తలుపు తెరిచి, ఆ గది నుంచి ఆమెను బయటకు పంపారు. ఆ క్రమంలో ఆమె ఫోన్ బలవంతంగా తీసేసుకున్నారు. కుర్చీ నుంచి పైకి లేపేశారు. తర్వాత షిర్లే వచ్చి బాధ్యతలు చేపట్టగా సిబ్బంది అంతా కొత్త హెడ్‌కు అభినందనలు తెలిపారు. అయితే ఈ ఘటనపై పారుల్ పోలీస్ కేసు పెట్టారు. తనను లైంగికంగా వేధించారంటూ ఫిర్యాదు చేశారు. సిసిటివి దృశ్యాల్లో ఎక్కడా కూడా ఆమెను భౌతికంగా తాకినట్లుగా లేదని యాజమాన్యం వాదించింది. తమ విద్యాసంస్థ నుంచి ఆమె రూ.2.40 కోట్ల అక్రమ లబ్ధి పొందిందని ఆరో పించింది. మరోపక్క ఆమె చేసిన ఫిర్యాదుతో పోలీసులు పలువురు సిబ్బందిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తు న్నారు. ఈ దృశ్యాలు ఆన్‌లైన్‌లో వైరల్ అవు తున్నాయి. ఒక విద్యాసంస్థలో ఉన్నత హోదాలో ఉన్న వ్యక్తుల వ్యవహారశైలికి నెటిజన్లు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# 15వరకూ సిసోడియా కస్టడీ పొడిగింపు



**న్యూఢిల్లీ,జులై 6:** ఢిల్లీ ఎక్సైజ్‌పాలసీ కేసులో జైలుపాలయిన ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా జ్యుడిషియల్‌కస్టడీని మరోసారి పొడిగించారు. సిసోడియా కస్టడీ నేటితో ముగియడంతో సిబిఐ అధికారులు శనివారం ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో ఆయన్ను హాజరుపరిచారు. కేసుకు సంబంధించి మరిన్ని వివరాలు రాబట్టాల్సి ఉన్నందున సిసోడియాకు మరికొన్ని జ్యుడిషియల్‌కస్టడీని పొడిగించాలని దర్యాప్తు అధికారులు కోర్టును కోరారు. దాంతో సిసోడియా కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు మరో పదిరోజులు పొడిగించింది. ఈపొడిగింపుతో సిసోడియా ఈనెల 15వరకూ జ్యుడిషియల్ కస్టడీలోనే కొనసాగుతారు. ఇదే కేసులో ఢిల్లీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్‌కూడా జైల్లో ఉంటూ విచారణ ఎదుర్కొంటున్నారు. అంతకుముందు సిసోడియా కస్టడీని ఈడీకేసులో కోర్టుజులై 25వరకూ పొడిగించింది. 2023 మార్చిలో సిబిఐ, ఈడీ అధికారులు సిసోడియాను అరెస్టు చేసారు. సిబిఐ తన దర్యాప్తును ముగించినరా కోర్టులో తప్పుడు ప్రకటనలు చేస్తోందని సిసోడియా న్యాయవాదులు ఆరోపించారు. దీనిపై సిబిఐ స్పందిస్తూ తమ నివేదికలను తప్పుగా చూపిస్తున్నారరని అన్నారు. కేసులో అందరు నిందితుల విచారణ పూర్తి చేసామని అయితే ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్‌ను మాత్రం చేయలేదని, ఇదే కేసులో ఆయన జులై 12 వరకూ తీహార్‌జైలులో ఉన్నారని ఆయన్ను కూడా విచారణ చేయాల్సి ఉందని వివరించింది.

# అగ్నివీరుల వయోపరిమితిని పెంచాలి: కేంద్రాన్ని కోరిన సైన్యం

**న్యూఢిల్లీ, జులై 6:** అగ్నిపథ్‌లో చేరేవారి వయోపరిమితిని 23 ఏళ్లకు పెంచాలని, నాలుగేళ్ల తర్వాత కనీసం 50శాతం మంది అగ్నివీర్‌లను కొనసాగించాలని కేంద్రాన్ని సైన్యం కోరనున్నట్లు తెలుస్తోంది. సైనికుల నియామకం కోసం అగ్నిపథ్ పథకం రెండు సంవత్సరాల క్రితం అమల్లోకి వచ్చింది. అయితే ప్రతిపక్షాలు, ఆర్మీ అభ్యర్థులు దీనిని వ్యతిరేకించారు. అగ్నిపథ్ పథకాన్ని వెంటనే రద్దుచేసి, పాత పద్ధతిలోనే సైన్యం నియామకం చేపట్టాలని దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టారు. నిరసనల మధ్య రెండేళ్ల క్రితం కేంద్రం ఈ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. 17 నుంచి 21 సంవత్సరాల వయసున్న యువతీయువకులు మాత్రమే అగ్నివీర్‌లుగా విధులు నిర్వహించేందుకు అర్హులుగా కేంద్రం పేర్కొంది. నాలుగేళ్లు ముగిసిన అనంతరం సర్వీస్ నుంచి తప్పుకున్న అగ్నివీర్‌లకు ఎటువంటి ఆర్థిక సాయం, పెన్షన్ సౌకర్యాలు ఉండవు. వారిలో 25 శాతం మందిని మరో 15 సంవత్సరాల పాటు రెగ్యులర్ సర్వీస్‌లో కొనసాగిస్తారు. అగ్నివీర్‌లుగా నియమించిన వారిలో కేవలం 25 శాతం మందినే తిరిగి విధుల్లో కొనసాగించడం వల్ల సైనిక బలం తగ్గే అవకాశం ఉంటుంది. దీనిని నివారించడానికి మరికొంత మందిని కూడా తిరిగి సర్వీస్‌లో చేర్చుకోవాలి. ఎంతో శ్రమపడి సైనికులకు శిక్షణ ఇచ్చినప్పుడు వారి సేవలను పూర్తి మొత్తంలో ఉపయోగించుకోవాలి అని నేవీ విశ్రాంత అధికారి కెబిసింగ్ తెలిపారు. ఇటీవల లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ మాట్లాడుతూ జమ్మూకశ్మీర్‌లోని నౌషేరాలో జరిగిన ల్యాండ్‌మైన్ పేలుడులో మరణించిన అగ్నివీర్ తండ్రికి ఎటువంటి పరిహారం ఇవ్వలేదని మండిపడ్డారు. అగ్నివీర్ తండ్రి వీడియోను విడుదల చేశారు. అగ్నివీరులకు అమరవీరుల హోదా ఇవ్వలేదని దుయ్యబట్టారు. అయితే సైన్యం దీనిపై వివరణ ఇచ్చింది. పరిహారంలో కొంత భాగాన్ని అగ్నివీర్ అజయ్‌కుమార్ బంధువులకు చెల్లించామని, మిగిలిన మొత్తాన్ని త్వరలో పంపిణీ చేస్తామని పేర్కొంది.



# బీహార్‌లో పిడుగుల వర్షం.. 24 గంటల్లో 9 మంది మృతి



**పాట్నా,జులై 6 :** ఓ వైపు వరుస వంతెనలు కుప్పకూలుతుండటం బీహార్ ప్రభుత్వానికి తలనొప్పిగా మారుతుండగా మరోవైపు గత 24 గంటల్లో పిడుగుపాటుకు 9 మంది దుర్మరణం పాలయ్యారు. ఆరు జిల్లాలో ఈ పిడుగుల వర్షం కురిసిందని అధికారులు తెలిపారు.

ఆరు జిల్లాల్లో ఈ పిడుగుల వర్షం కురిసిందని అధికారులు తెలిపారు. జెహ్నాబాద్, మాథేపుర, ఈస్ట్ చంప రాన్, రోహ్టాస్, శరణ్, సుపౌల్ జిల్లాల్లో పిడు గుల భీభత్సం సంభవించినట్టు చెప్పారు. జహానాబాద్ జిల్లాలో ముగ్గురు, మదేపుర జిల్లాలో ఇద్దరు, ఈస్ట్ చంపారన్, రోహ్‌తాస్, సరాన్,సుపౌల్ జిల్లాలలో నుంచి ఒక్కొర్కరు చొప్పున పిడుగుపాట్లకు బలయ్యారు. ఘటనపై బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించనున్నట్లు ప్రకటించారు. ప్రజలు విపత్తు నిర్వహణ విభాగం అధికారుల సూచనలు పాటించాలి సీఎం సూచించారు. ఈ మేరకు సీఎం కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.

# టిడిపి కేంద్ర కార్యాలయంలో ఘనంగా జగ్జీవన్‌రామ్ వర్ధంతి


శనివారం టిడిపి కేంద్ర కార్యాలయంలో జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పిస్తున్న నేతలు

**అమరావతి, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధి:** స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ 38వ వర్ధంతిని శనివారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు యాదవ్ జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హరిత విప్లవంలో, వ్యవసాయాన్ని ఆధునీకరిం చటంలో జగ్జీవన్‌రామ్ అందించిన సహకారం అనితర సాధ్యం అని అన్నారు. సామాజిక సమానత్వంపై అందరినీ చైతన్య పరిచేందుకు మహాసభలకు పునాది వేసి ఎన్నో ఉద్యమాలు నడిపారని అన్నారు. ప్రజల కోసం బడుగు, బల హీన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహాను భావుడు జగ్జీవన్‌రా మ్ అని ప్రస్తుతించ ారు. వెనుక బడిన, అణగారిన వర్గాలవారి అభ్యున్నతికికృషి చేసిన అవిశ్రాంత శ్రామికు డుగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. మచ్చలేని నిస్వార్థ నాయకునిగా నిలిచిన జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం అని పేర్కొన్నారు. టిడిపి నాయకులు ఎఎస్ రామకృష్ణ, విజయ్‌కుమార్, బొండా జగన్నాధం, అఖిల్, రాజశేఖర్, షేక్ లాల్ వజీర్, హసన్ బాషా, సైదావలి పాల్గొన్నారు.

# చీనీ తోటలను పరిశీలించిన శాస్త్ర వేత్తల బృందం

## - మర్తాడులో రైతులతో భేటి - డ్వామా హాల్‌లో అధికారులతో సమాలోచనలు


ఉద్యాన వన శాఖ అధికారులతో శాస్త్ర వేత్తల బృందం సమాలోచనలు

**అనంతపురం, జులై 6 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రస్థాయి శాస్త్ర వేత్తల బృందం శనివారం అనంతపురం జిల్లాలో పర్యటించింది. చీనీ రైతులు చీనీ పంట సాగులోనూ, చీనీ మొక్కల ఎంపికలోనూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై శాస్త్ర వేత్తల బృందం పరిశీలిం చడంతో పాటు రైతులతో చర్చా ఘోష్టి నిర్వహించింది. అధికారులతో కూడా ఆ బృందం సమాలోచన చేసింది. అనంతపురం శివారులోని రేకుల కుంటలో పండ్ల తోటల పరిశోధన కేంద్రం ప్రిన్సిల్ సైంటిస్ట్ డా.సుబ్రహ్మణ్యం నేతృత్వంలో వివిధ రాష్ట్రాలకు చెందిన శాస్త్ర వేత్ల బృందం పర్యటించింది. ఉమ్మడి అనంతపురం జిల్లా ఉద్యాన వన శాఖ జిల్లా అధికారులు ఫిరోజ్‌ఖాన్, చంద్రశేఖర్, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి తదితర ఉద్యాన వన శాఖ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఉద్యాన వన శాఖ పరిశోధన కేంద్రాల సైంటిస్టులు, మాజీ సైంటిస్టులు ఈ బృందంలో పాల్గొన్నారు. అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలం మర్తాడు తదితర గ్రామాల్లో చీనీ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను శాస్త్రవేత్తలు తెలుసుకున్నారు. వారికి తగిన సూచనలు, సలహాలు అందజేశారు. అదే సమయంలో అనంతపురంలోని జిల్లా నీటి యాజమాన్య సంస్థ సమావేశ భవనంలో ఉద్యాన వన శాఖ అధికారులతో శాస్త్రవేత్తల బృందం సమాలోచనలు చేశారు. అధికారుల అభిప్రాయాలను తీసుకుని చీనీ రైతులకు తగిన సూచనలను, సలహాలను శాస్త్రవేత్తల తెలియజేశారు. చీనీ తోటలకు వేరుకుళ్లు రావడానికి అధిక నీరు ఇవ్వడం, డ్రిపర్ల వద్ద మోతాదుకు మించి ఎరువులు వేయడమే ప్రధాన కారణమని శాస్త్రవేత్తలు సమావేశంలో అభిప్రాయ పడ్డారు. అదే విధంగా నమ్మకం ఉన్న నర్సరీల వద్ద మాత్రమే మొక్కలు తెచ్చుకుని నాటాలని శాస్త్ర వేత్తలు రైతులకు విజ్ఞప్తి చేశారు. తిరుపతిలోని నిమ్మ పరిశోధన కేంద్రం సలహాలు పాటించాలని నిమ్మ పరిశోధన కేంద్రంలో రైతులకు శిక్షణ కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నారని శాస్త్ర వేత్తలు తెలియజేశారు. చీనీ రైతులు వేరుకుళ్లు, తొలుచు పురుగుల నివారణకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వైఎస్ హార్టికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ రాజేశ్వర్ సింగ్, ఢిల్లీలోని ఐసిఏఆర్ మాది అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ వాస్కా సింగ్ దిల్లోన్, బెంగుళూరులోని ఐసిఏఆర్ సాయిల్ సైన్స్ మాజీ హెడ్ గణేష్ మూర్తి, న్యూ ఢిల్లీలోని ఏఎస్ఆర్‌బి మాజీ సభ్యుడు పీకే చక్రవర్తి, సోలాపూర్‌లోని ఐసిఏఆర్ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్‌రామకృష్ణ పాల్, నాగపూర్‌చెందిన ప్రిన్సిపాల్ సంఐటిస్ట్ డాక్టర్ఏకె దాస్, అనంతపురంలోని రేగులకుంట హార్టికల్చర్ పరిశోధన కేంద్రం ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డాక్టర్ సుబ్రహ్మణ్యం, తిరుపతి, కడప ప్రాంతానికి చెందిన సీనియర్ సైంటిస్ట్‌లు డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, కేటి వెంకటరమణ ఈ బృందంలో ఉన్నారు.

# అయిదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన జగన్‌రెడ్డి

## - మీడియా సమావేశంలో మాజీ మంత్రి పీతల సుజాత

**అమరావతి, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధి:** పచ్చకామెర్ల వ్యక్తికి లోకమంతా పచ్చగా కన్పించినట్టు ..అన్నట్టుగా జగన్‌రెడ్డి, ఆయన నీలి మీడియా తీరు ఉందని మాజీ మంత్రి పీతల సుజాత అన్నారు. ఐదేళ్ళు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి, అరాచకాలు, అత్యాచారాలు, గంజాయి, డ్రగ్స్‌కు ఎపిని కేరాఫ్‌గా మార్చారని అన్నారు. నేడు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నెల కూడా గడవకముందే అపుడే హామీలన్నా అమలు చేయాలంటూ పెడబొబ్బలు పెట్టటం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. శనివారం టిడిపి కేంద్ర కార్యాలయంలో సుజాత మీడియాతో మాట్లాడారు. మాట తప్పడం , మడమ తిప్పటం జగన్‌రెడ్డికి మాత్రమే తెలుసు అని అన్నారు. మా నాయకుడు చంద్రబాబు మా ఇస్తే తప్పరు అని కచ్చితంగా ఇచ్చిన ప్రతిహామీని అమలు చేస్తారని అన్నారు. ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని అన్నారు. ప్రజలు ఛీకొట్టినా జగన్‌కు బుద్ధి రాపోవటం శోచనీయమని పేర్కొన్నారు. సిఎంగా చంద్రబాబు బాధ్యతలు తీసుకుని నెలకూడా కాకుండానే జగన్ తన నీలిమీడియాలో తప్పుడు రాతలు రాయటం సిగ్గుచేటని అన్నారు. వైకాపా, ఆ పార్టీ పత్రిక దిగజారుడు తనానికి నిదర్శనం అని పేర్కొన్నారు. వైఎస్సార్సీ పాలనలో అన్నివిధాలుగా ప్రజలు ఇబ్బంది పడ్డారని తెలిపారు. ప్రజలకు వైఎస్సార్సీ కల్పించిన ఇబ్బందులను చంద్రబాబు తొలగిస్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు అధికారం చేపట్టిన వెంటనే ఐదు సంతకాలు పెట్టారని చెప్పారు. దాదాపు రూ.65 లక్షల మందికి రూ.4,408 కోట్లు అట్టహాసంగా రికార్డుస్థాయిలో సచివాలయ ఉద్యోగులతో పంపిణీ చేయటం జరిగిందని అన్నారు.. పెంచి వెయ్యితో కలిపి రూ.7వేల పింఛన్ ఇంటి వద్దే అందించారని గుర్తుచేశారు. ఇవి మీ కంటికి కన్పించటం లేదా? అంటూ నిలదీశారు. వాలంటీర్లు లేకుంటే పింఛన్ల పంపిణీ చేయలేని మీరు 60 మంది అవ్వతాతలను చంపిన మీరు తప్పుడు రాతలు రాయటం సిగ్గుచేటని అన్నారు.



ప్రజలకు మంచి చేయాలనే చిత్తశుద్ధి మీకు లేదని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని చెప్పామని, కచ్చితంగా అమలు చేస్తామని అన్నారు.

**వైఎస్సార్సీ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది:** వైఎస్సార్సీ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని సుజాత అన్నారు. అరాచకాలు, హత్యలు, గంజాయి, మాదక ద్రవ్యాలకు రాష్ట్రాన్ని కేరాఫ్‌గా మార్చారని అన్నారు. దమ్ము, ధైర్యంతో ప్రజలను జగన్‌రెడ్డి కలవలేరన్నారు. ప్రజల్లోకి వెళ్లాలంటే జగన్‌రెడ్డికి పరదాలు కావాలని అన్నారు.

# డా. బాబూ జగజ్జీవన్‌రాంకు భారతరత్న ఇవ్వాలి: ఎంఆర్‌పిఎస్



**విజయవాడ, జూలై 6, ప్రభాత'వార్త' :** దేశంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప నేత డా బాబూ జగజ్జీవన్‌రాంకు భారతరత్న ఇవ్వాలంటూ ఎంఆర్‌పిఎస్ స్టేట్ జనరల్ సెక్రటరీ పెరెల్లి ఎలిషా మాదిగ డిమాండ్ చేశారు. డా బాబూ జగజ్జీవన్‌రాం 38వ వర్దంతి సందర్బంగా విజయవాడ జింఖానాగ్రౌండ్స్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం పేరెల్లి ఎలీషా మాదిగ మాట్లాడుతూ 32 సంవత్సరాల పాటు వివిధ శాఖలకు కేంద్రమంత్రిగా, 2 సంవత్సరాలు భారతదేశ ఉప ప్రధానిగా పనిచేసిన డా బాబూ జగజ్జీవన్‌రాం విద్యార్థి దశ నుండే స్వతంత్ర్య పోరాటంలో మహాత్మాగాంధీ నేతృత్వంలో పాల్గొని జైలుకు కూడా వెళ్ళారని, అతి పిన్న వయస్సు కలిగిన మంత్రిగా బేబీ మినిస్టర్ అని పిలువబడ్డారన్నారు. నేపాల్, బీహార్ భూకంపం సమయంలో అక్కడ ఎన్నో సేవలందించారని, కార్మిక శాఖ మంత్రిగా ఎన్నో సంక్షేమ పథకాలను కార్మికుల శ్రేయస్సుకోసం ప్రవేశ పెట్టారని, వ్యవసాయ ఆహార శాఖ మంత్రిగా హరిత విప్లవం ప్రారంభించి ఆహారధాన్యాల అధిక దిగుబడికి కృషి చేశారని కొనియాడారు. కేంద్ర రక్షణ మంత్రిగా డా బాబూ జగ్జీవన్ రాం 1971లో ఇండియా పాకిస్థాన్ యుద్దంలో భారత సైన్యానికి తన నైపుణ్యంతో దిశా నిర్దేశం చేశారని ప్రస్తుతించారు. 1997 ఎమర్జన్సీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ ఫర్ డెమోక్రస్ పార్టీని స్థాపించిన మహనీయునికి భారతరత్న ఇవ్వాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్రాధ్యక్షులు మందా కృష్ణ నాయకత్వంలో డిమాండ్ చేస్తున్నా మన్నారు. ఎంఆర్‌పిఎస్ నేతలు కె వెంకటేశ్వరరావు మాదిగ, డిటోని మాదిగ పాల్గొన్నారు.

# విద్యార్థులు బాల్యం నుండే ధ్యానం, సానుకూల ధోరణి అలవర్చుకోవాలి

## ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయ కుమారి వాణి


సభలో ప్రసంగిస్తున్న ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ

**జగ్గయ్యపేట, జూలై 6, ప్రభాతవార్త :** సమకాలీన సమాజంలో విద్యార్థులు బాల్యం నుండే ధ్యానం సానుకూల ధోరణి అలవర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయ కుమారి వాణి అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని జివిజె జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం ఏర్పాటుచేసిన యోగా మెడి టేషన్, పాజిటివ్ థింకింగ్ అవ గాహన సదస్సులో కుమారి వాణి పాల్గొని ప్రసం గించారు. నెగిటివ్ ఎమోషన్స్‌ను తగ్గించుకుని పాజిటివ్ ఎనర్జీని పెంపొందించుకునే విధానాల గురించి ఆమె సోదాహరంగా వివరించారు. మానవ స్వాభావిక గుణాలను అనుసరిసు_న్నామా, విద్యా దదాతి వినయం అన్నట్లు సబ్జెక్టు స్కిల్స్, లెర్నింగ్ స్కిల్స్, హ్యూమన్ వాల్యూస్ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలని ఆమె సూచిం చారు. మనసు ఆత్మశక్తిల పాజిటివ్ ఆలోచనల వలన ఆత్మనిగ్రహ శక్తి పెరుగుతుందని, శాంతిని కోరేవారు తప్పకుండా కోపాన్ని విడివడాలని, ప్రశాంత స్థితిలోనే సత్ఫలితాలు వస్తాయని వివరించారు. పగ, ఈర్ష, కోపం పతనానికి దారి తీస్తాయన్నారు. విద్యాభివృద్ధికి నిత్యం కనీసం ఐదు నిముషాలపాటైనా యోగాను ఆచరించాలన్నారు. కాగా సమావేశంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు కె హనుమంతరావు, ఎస్‌డి మౌలాలీ, కె శంకరరావు, శేషగిరిరావు, పిడి సునీత, బాదే నాగేశ్వరరావు, 8 నుండి 10వ తరగతుల విద్యార్థినులు పాల్గొన్నారు.

# పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఓఎస్డీపై కేసు నమోదు, డాక్యుమెంటుల దగ్ధం ఘటనలో ఆయన పాత్రపై అనుమానం

**విజయవాడ.జూలై 6,ప్రభాతవార్తప్రతినిధి:** పొల్యూషన్ కంట్రోలు బోర్డు(పీసీబీ) రికార్డుల దగ్ధం కేసులో ఆ బోర్డు ఓఎస్డీ రామారావుపై పోలీసులు కేసు నమోదు చేసారు.ఇటీవల విజయవాడ–అవనిగడ్డ కరకట్టపై పెనమలూరు నియోజకవర్గ పరిధిలో యనమలకుదురు సమీపంలో పీసీబీకి చెందిన రికార్డులను ధ్వంసంచేసారు.ఈ ఘటనపై పోలీసులు 328,316,31(పీడీపీపీ) సెక్షన్ల కింద కేసు నమోదు చేసారు.ఘటన జరిగిన రోజునే పీసీబీ ఉద్యోగులు నాగరాజు,రూపేంద్రల మీద పోలీసులు కేసు నమోదు చేసారు.ఇప్పుడు ఓఎస్డీ రామారావుపై ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేసారు.గతంలో నమోదు చేసిన 106 సెక్షనును మార్చి కొత్తగా అదనపు సెక్షన్లను కలిపి ముగ్గురిపై కేసు నమోదు చేసారు.పీసీబీ. ఫోరెన్సిక్ శాఖల సహకారంతో ఫైల్స్‌లో ఏముందనే అంశంపై నివేదిక సిద్ధం చేస్తున్నారు.ఇక ఫైల్స్ దహనం కేసును ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి విచారణ చేపట్టింది. ముఖ్యంగా ఈ అంశంపై ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర అసహనంతో ఉన్నారు.కేసు విషయంలో నిర్లక్ష్యం వద్దని ఆయన పోలీసులను హెచ్చరించారు.ఈ క్రమంలో ఈ కేసుపై డీజీపీ ద్వారకా తిరుమలరావు ఎప్పటికప్పుడు పోలీసుల నుంచి సమాచారం తీసుకుంటున్నారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న డాక్యుమెంట్లల్లో కొన్ని కాలుష్యనియంత్రణ మండలి వెబ్‌సైట్‌లో ఓపెన్ డాక్యుమెంట్స్‌గా ఉన్నట్లు పోలీసులు గుర్తించినట్లు సమాచారం. వీటిని ఎందుకు దగ్గం చేయాలనుకున్నారు. కాలిపోయిన వాటిలో ముఖ్యమైన డాక్యుమెంట్లు ఉన్నాయా ? అనే దిశలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# దుర్గమ్మకు ఆషాఢమాసం మొదటి సారె

## - వెల్లువలా తరలివచ్చిన భక్తబృందాలు

**ఇంద్రకీలాద్రి, జూలై 6, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మకు మొదటి ఆషాడం సారెను దుర్గమ్మ ఆలయ సిబ్బంది, వైదిక సిబ్బంది తమ కుటుంబసభ్యులతో కలిసి శనివారం అందించారు. కనకదుర్గానగర్ నుండి ఊరేగింపుగా వారంతా సారెను మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ దుర్గమ్మ ఆలయానికి తీసుకురాగా అక్కడ శ్రీ దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ఆలయమర్యాదలతో స్వాగతంపలికారు. అనంతరం వారు అమ్మవారి దర్శనం చేసుకుని తదుపరి మహామండపం 6వఅంతస్థు కు చేరుకుని అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి అర్చకులు ఆశీర్వచనమందించారు. కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు విష్ణుబొట్ల శివప్రసాద్, వైదిక సిబ్బంది, ఆలయ అధికారులు, కార్యనిర్వహక ఇంజనీర్లు, సహాయ కార్యనిర్వహణాధికారులు, అన్ని విభాగాల సిబ్బందిపాల్గొన్నారు.

**- దుర్గమ్మను దర్శించుకున్న రాష్ట్రఆర్థికశాఖకార్యదర్శి:** దుర్గమ్మను శనివారం రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి వినయ్‌చంద్, రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ లు దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం దుర్గమ్మ వారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు.

**- శ్రీ సహస్ర విద్యల పరిమళం దుర్గమ్మ అనుగ్రహమే:** మానసిక భయాందోళనలనుండి పరమ వాత్సల్యంతో కాపాడే వారాహీదేవికి దేశమంతటా నవరాత్రోత్స వాలకు తెరలేచిన పవిత్రవేళలో ప్రముఖ రచయిత శ్రీశైల దేవస్థానం పూర్వ ప్రత్యేక సలహాదారులు పురాణపండ శ్రీనివాస్ అపూర్వ రచనా సంకలనం, మంత్రపేటి ను దుర్గమ్మ సన్నిధిలో ఆవిష్కరించడం దశమహావిద్యల అనుగ్రహమని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు అన్నారు. దుర్గమ్మ ఆలయంలోని కళావేదికపై శనివారం మంత్రపేటిక గ్రంథాన్ని ఇఒ ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ హయగ్రీవ భగవానుని ద్వారా ఈ జాతికి అంకితం చేసిన లలితా విద్యతో పాటు భీష్మ పితామహుని వల్ల ప్రపంచానికి అందిన విష్ణు సహస్ర నామం విద్య, ఈ మంత్ర వైభవంలో పరమశక్తి సంపన్నంగా వందకు పైగా వేదాది విద్యల స్తోత్ర పుష్పాలుగా పరిమళిస్తున్నాయన్నారు. తరతరాల వారసత్వాన్ని పురాణపండ శ్రీనివాస్ సంప్రదాయ విలువలతో కొత్తపుంతలు తొక్కిస్తూ నిస్వార్ధ యజ్ఞ భావనతో ప్రయాణించడానికి వెనుక దుర్గమ్మ అనుగ్రహం పుష్కలంగా వుందని, ఈ వారాహి నవరాత్రుల్లో విశేషార్చనలు చేసుకునే ముత్తయిదువలకు ఈ పవిత్ర గ్రంథాని ఉచితంగా దేవస్థానం సమర్పిస్తుందన్నారు.



**- దుర్గమ్మకు శివస్వామి ఆషాడం సారె:** దుర్గమ్మకు తాళ్లాయపాలెం నుండి శ్రీశ్రీ శివ స్వామిజీ ఆషాడం సారె ను శనివారం అందించారు. ఆయన ఆషాడం సారెను తీసుకుని ఆలయానికి రాగానే ఇఒ కెఎస్ రామారావు స్వాగతం పలికి మేళతాళాలు, మంత్రపఠనాలతో శ్రీ అమ్మవారి సన్నిధికి ఆషాడం సారెను తోడ్కొని వెళ్ళారు. శ్రీ అమ్మవారి దర్శనం చేసుకున్న శివస్వామిజి భక్తులకు దుర్గమ్మ అనుగ్రహం, ఆషాడమాసం విశిష్టత అంశాలపై అనుగ్రహ భాషణం చేశారు. శ్రీ శివ స్వామికి ఇఒ కెఎస్‌రామారావు ప్రసాదాలు అందించారు.

# డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ కోసం విజయవాడలో వాక్‌థాన్



**విజయవాడ,జూలై6,ప్రభాతవార్తప్రతినిధి:** "డ్రగ్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్" పేరుతో విజయవాడ నగరంలో వాక్‌థాన్ నిర్వహించారు.ఒక సామాజిక ఆధ్యాత్మిక సేవా సంస్థ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని నగర ప్రధాన కూడలి నుంచి ప్రారంభించారు.హోంమంత్రి వంగలపూడి అనిత ఈ వాక్‌థాన్‌ను ప్రారంభించారు.ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని ముందుకు నడిపించారు.ఆయన స్వయంగా వాక్‌థాన్ పాల్గొన్నారు.మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా యువత,మత్తుపదార్థాలు వద్దు. సమాజం పట్ల పూజనీయతే ముఖ్యం,జీవన గమ్యాలను చేరడమే మన లక్ష్యం, మాదక ద్రవ్యాలను సేవించడానికి కాదు,గంజాయి,మత్తు పదార్ధాలను సంకేళ్ళతో బందిద్దాం,మత్తుకు బానిసలు కాకుండా నిలుద్దాం, మత్తుకు దూరంగా ఉండు, సంతోషంతో జీవించు వంటి నినాదాలతో కూడిన ప్లకార్డులను యువత ఈ సందర్భంగా ప్రదర్శించారు.నగరంలోని వివిధ కళాశాలనుంచి విద్యార్థిని, విద్యార్డులు, స్వచ్ఛందంగా వచ్చిన యువతీ.యువకులతో వాక్‌థాన్ నగర వీధుల్లో ఆకర్షనీయంగా నిలిచింది.రాష్ట్రంలో గంజాయి.మాదక ద్రవ్యాల విక్రయ.రవాణాదారులను అత్యంత కఠినంగా అణచివేస్తామని హోంమంత్రి అనిత.,ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్‌లు ఈ సందర్భంగా ప్రకటించారు.ప్రతి పౌరుడు మాదక ద్రవ్యాల వినియోగాన్ని నియంత్రించడాన్ని బాధ్యతగా భావించాలన్నారు. డ్రగ్స్ వాడకం దారులు. విక్రయాలను గుర్తిస్తే సంబంధిత కాల్ ఫ్రీ నెంబరుకు సమాచారం ఇవ్వాలన్నారు.సమాచారం అందించిన వారి పేరు పూర్తి గోప్యంగా ఉంచాలన్నారు.మానసిక వైద్యనిపుణుడు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి,పలువురు స్వామిజీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలంగాణ బోనాలు నిర్వహణకురూ. 20 కోట్లు

**హైదరాబాద్ (బేగంపేట), జులై 6, ప్రభాతవార్త:** తెలంగాణ ఆషాడ మాస బోనాల దశాబ్ది ఉత్సవాలను ఆర్భాటంగా, అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం బేగంపేట హరిత టూరిజం ప్లాజాలో బోనాల దశాబ్ది ఉత్సవాలు–2024 ఏర్పాట్లకు సంబంధించిన చెక్కులను దేవాలయాల కమిటీలకు పంపిణీ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యేటా జరిగే బోనాల జాతరను గత సంవత్సరం కంటే ఈ యేడాది మరింత ఆర్భాటంగా,అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. బోనాలు, దశాబ్ది ఉత్సవాల నిర్వహణ కోసం ప్రభుత్వం 20కోట్లు నిధులు కేటాయించిందన్నారు. ఉత్సవాలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఈ నెల 15 డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి (ఎంసీహెచ్ఆర్‌డీ)లో రాష్ట్ర స్థాయి అధికారులతో సమావేశంతో మరో మూడు సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ఈ నెల7 నుంచి ఆగస్టు 4 వరకు నిర్వహించే బోనాలు ఏ దేవాలయంలో ఏ రోజు నిర్వహిస్తారు అనే వివరాలతో కూడిన కరపత్రాన్ని వాట్సప్ ద్వారా, ఇతర మార్గాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని కమిటీ సభ్యులను కోరారు. ఈ నెల 7న గోల్కొండ శ్రీజగదాంబ మహంకాళీ దేవాలయంలో బోనాలు, తొట్టెల రథం ఊరేగింపు, మెట్ల పూజ, సికిందరాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ దేవాలయంలో ఘటోత్సవం, 8న బల్కంపేట శ్రీఎల్లమ్మ పోచమ్మ దేవస్థానంలో ఎదుర్కోలు ఉత్సవం, శ్రీఉజ్జయినీ మహాకాళీ దేవాయలయంలో ఘటోత్సవం, 10న బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానంలో చండీహోమం, రథోత్సవం, 11న గోల్కొండ జగదాంబ మహంకాళీ ఆలయంలో బోనాలు, శ్రీఉజ్జయినీ మహాకాళీ దేవాలయంలో ఘటోత్సవం, 12, 13న సికిందరాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ దేవాలయంలో ఘటోత్సవం, 14న గోల్కొండ మహంకాళీ దేవాలయంలో బోనాలు, అంబర్‌పేట శ్రీమహంకాళీ దేవాలయంలో, 15 నుంచి 17వరకు శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయం, అంబర్‌పేట శ్రీమహంకాళీ దేవాల యంలో ఘటోత్సవం, 18న గోల్కొండ జగదాంబ మహంకాళీ ఆలయంలో బోనాలు చండీహోమం, పూర్ణాహుతి, ఉజ్జయినీ మహాకాళీ దేవాలయం, అంబర్‌పేట శ్రీమహంకాళీ దేవాలయంలో ఘటోత్సవం, 19న లాల్‌దర్వాజా శ్రీసింహవాహిని మహంకాళీ దేవాలయం, ఉప్పుగూడ శ్రీమహంకాళీ దేవాలయం, శ్రీబంగారు మైసమ్మ దేవాలయం హరిబౌలి శ్రీఅక్కన్న మాదన్న దేవాలయం, శాలిబండ, మిరాలంమండి శ్రీమహంకాళేశ్వర దేవాలయం, గౌలిపుర శ్రీమహంకాళీ దేవాలయం, శ్రీభారత మాత కోట మైసమ్మ దేవాలయం, హైదరాబాద్, మురాద్ మహాల్ శ్రీనల్ల పొచమ్మ దేవాలయం, శ్రీబంగారు మైసమ్మ దేవాలయాలు ఉన్నాయి.

# నామ్ హైవే పనులు వెంటనే పూర్తిచేయాలి : మంత్రి గొట్టిపాటి రవికుమార్


మునిసిపల్‌శాఖ అధికారులతో సమీక్షా సమావేశంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్

**అమరావతి, జూలై 6, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శనివారం అద్దంకి నగర పంచాయతీలో మునిసిపల్, పలుశాఖల అధికారులతోసమీక్ష సమావేశం నిర్వహించారు. తొలుత స్వాతంత్ర్యసమరమోధుడు , దళితనేత మాజీ ఉపప్రధాని జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పించారు. పట్టణంలో మంచినీటి సౌకర్యం కోసం అంతర్గత సిమెంట్‌రోడ్డు, ఎడా పెడా పగలగొట్టి పనులు పూర్తిచేయకుండా అసంతపూర్తిగా వదిలివేయటం బాధ్యతారాహిత్యమని వెంటనే పనులు పూర్తిచేయాలని అన్నారు. అంతేకాక పలుచోట్ల రోడ్లు, డ్రైనేజీ కాలువల మధ్యలోవిద్యుత్ స్తంభాలు ఉన్నాయని వాటిని తొలగించాలన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో సింగరకొండ వద్ద నిర్మించిన టిడ్కో ఇళ్ల సముదాయాలు త్వరగా పూరినతచేసి లబ్దిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అలాగే టిడ్కో ఇళ్లకు విద్యుత్, మంచినీరు అందేలా వెంటనే ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత శాఖఅధికారులను ఆదేశించారు. నామ్ హైవే రోడ్డు పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉందని డ్రైనేజీ కాలువలు సక్రమంగా నిర్మించాలని, గోపాలపురం,ఏల్చూరు గ్రామాల పరిధిలో రోడ్డు విస్తరణ లేకపోవటంతో ఎదురుఎదురుగా వాహన ప్రమాదాలు జరుగుతున్నాయని, రైతులకు నష్టపరిహారం చెల్లించి యుద్ధప్రాతిపదికన నామ్ హైవే పనులు పూర్తిచేయాలని అన్నారు. పట్టణంలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని వాహనాల రాకపోకలకు వీలుగా పోలీసు అధికారులు సమన్వయం చేసుకుని సిగ్నల్ లైట్‌లను ఏర్పాటుచేయలని నామ్ హైవే అధికారిని ఆదేశించారు. అదేవిధంగా అగ్నిమాపక కేంద్రానికి స్థలం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అధికారులు, ప్రజాపతినిధులు సమన్వయం చేసుకుని ప్రణాళికలు సిద్ధం చేయాలని అద్దంకి పురపాలక సంఘం అభివృద్ధి పథంలో నడిపేలా సంపూర్ణ సహకారం ఉంటుందని మంత్రి తెలిపారు.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త




# నన్నయ్యపై సీఐడీ న్యాయ విచారణ



**సీతానగరం జూలై 6 ప్రభాతవార్త.**

నియోజకవర్గంలో అత్యంత ప్రతిష్టత్మకంగా ఉన్న నన్నయ్య యూనివర్సిటీ లో జరిగిన అవినీతిపై సీఐడీ విచారణ చేయిస్తామని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ అన్నారు. నన్నయ్య యూనివర్సిటీ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ 2019-24 మధ్య కాలంలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరిగాయని ప్రతీ విభాగంలోనూ అక్రమాలకు పాల్పడి పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే అనుచరులను బోర్డు సభ్యులుగా వేసి అక్రమాలకు పాల్పడ్డారని దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి, విద్యాశాఖ మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి నన్నయ యూనివర్సిటీ ప్రతిష్టను కాపాడతామని జరిగిన అక్రమాలపై అనగా ఉద్యోగ నియామకాలు, డీడీలు విచారణ చేపట్టి అవినీతిని బయటకు తీస్తామని అన్నారు. ఈరోజు యూనివర్సిటీలో వివరాలను సేకరించి ఎందుకు రిజిస్టర్ వద్దకు వెళ్ళగా అందుబాటులో లేరని వివరాలను కోరినట్లు తెలిపారు. పూర్తి సమాచారం సేకరించి నివేదిక తయారు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఇటీవల అకాల మృతి చెందిన సత్యనారాయణ కుటుంబ సభ్యులకు చెక్కు అందజేసిన యుటిఎఫ్



**ప్రత్తిపాడు జూలై 06 ప్రభాత వార్త:**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రత్తిపాడు లో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న బిరుదా సత్యనారాయణ ఇటీవల అకాలంగా మృతి చెందిన సందర్భంగా యుటిఎఫ్ కుటుంబ సంక్షేమం లో సభ్యులుగా ఉన్న కారణం చేత వారి కుటుంబసభ్యులకు మూడు లక్షల రూపాయలను చెక్కు రాష్ట్ర యుటిఎఫ్ ఆదేశాల మేరకు ప్రభాకర్ వర్మ , ప్రత్తిపాడు మండల విద్యాశాఖ అధికారి వి. రాజబాబు, యుటిఎఫ్ మండల అధ్యక్షుడు కోడి శ్రీను లు చేతుల మీదుగా ఈ చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు ఎం వి సాయిరామ్, పి వి వి సత్యనారాయణ ,వి వి రమణ , ఆర్ రామలింగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రాజబాబు, చుక్కల గణేష్, మండల కుటుంబ సంక్షేమ డైరెక్టర్ వీ రవితేజ, తదితరు యూటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## వీరలంకపల్లిలో వ్యాస జయంతి ఉత్సవాలు ప్రారంభం



**గోకవరం జులై 6 ప్రభాత వార్త**

గోకవరం మండలం వీరలంకపల్లి గ్రామంలో సనాతన ధర్మ ప్రబోధనా స్వచ్ఛంద సమితి ఆధ్వర్యంలో వాడవాడలా వ్యాస జయంతి ఉత్సవాలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పాల్గొని వ్యాసమహర్షిని భక్తిశ్రద్ధలతో అర్చించి విష్ణు సహస్రనామ పారాయణ చేశారు. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తోట సాయిబాబా మాట్లాడుతూ అల్పాయిష్కుడు అల్ప బుద్ధియుతుడు అనారోగ్యవంతుడు అయినటువంటి కలియుగ మానవుడు సులువుగా తరించుటకు కావలసిన ఉపాసన మార్గాలను జ్ఞాన మార్గాలను వాంగ్మయం రూపంగా అందించిన జ్ఞాన స్వరూపుడు జగద్గురు స్వరూపుడు వ్యాస మహర్షి అని కలియుగ మానవ సమాజానికి ఇంతటి ఉపకారం చేసిన వ్యాసుని జయంతి వాడవాడలా జరుపుకోవడం అనేది మానవుని ప్రధాన కర్తవ్యం అని దానిలో భాగంగానే వాడవాడలా వ్యాస జయంతి ఉత్సవాలు సమితి ఆధ్వర్యంలో ఈరోజు వీరలంకపల్లి గ్రామం స్థానిక రామాలయం నందు ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పాల శ్రీదేవి,సుంకర రాణి,నంగిరెడ్డి లక్ష్మి, మేడిద రమాదేవి,మద్దూరి పార్వతి, పూసల లక్ష్మీదేవి,పూసల కళ్యాణి, దేవన వీరలక్ష్మి,వల్లపుశెట్టి బుజ్జి, వెలిశెట్టి నాగసుధ,సుంకర త్రిమూర్తులు,లక్ష్మి చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## పంటలకు నిండుగ రైతులకి పండగ

### తొర్రిగడ్డ నుంచీ నీరు విడుదల: ఎమ్మెల్యే బత్తుల



**సీతానగరం జూలై 6 ప్రభాతవార్త.**

మండలంలో రైతాంగానికి పంటలకు నిండుగా నీరు అందించి రైతాంగానికి పండుగ తీసుకొచ్చేందుకు ముందుగా సాగు నీరు విడుదల చేశామని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ అన్నారు. తొర్రిగడ్డ ఎత్తిపోతల పథకం నుంచీ రెండు పంపుల ద్వారా తెదేపా నియోజక వర్గ ఇన్చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరితో కలిసి మోటార్ల స్విచ్ ఆన్ చేశారు. గోదావరీ మాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ ఎన్నికల ముందు వ్యవసాయన్ని పండుగ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు నిధులు లేకపోయినా సొంత ఖర్చుతో కాలువ పనులు చేయించి ముందు రైతాంగానికి నీరు ఇవ్వాలని నిర్ణయం మేరకు పనిచేశామని అన్నారు. ప్రజలకు మంచి చేసే సందర్భంలో ఇరువురు ముందు ఉండి పూర్తిగా ప్రజలకు రైతులకు అందుబాటులో వుంటామని అన్నారు. బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతాంగాన్ని విస్మరించడం వల్లనే కాలువల్లో పూడిక పేరుకుపోయి ఇబ్బందులకు గురవుతున్నారని ఆ పరిస్థితులు కాకుండా కాలువ అభివృద్ధి చేసి పది రోజుల ముందు నీరు ఇచ్చామని అన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతు కళ్ళల్లో ఆనందం చూడడమే లక్ష్యంగా సాగుకి ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం తెదేపా అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వివాహిత గోదావరిలో దూకి ఆత్మహత్యాయత్నం



**అమలాపురం రూరల్ జూలై 6, ప్రభాతవార్త**

యానాం ఎదురులంక బాలయోగి వారధి పైనుండి ఒక వివాహిత గోదావరిలో దూకి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. అయితే సకాలంలో సీగల్స్ సిబ్బంది సహాయం అందించి ఆ యువతని రక్షించడంతో ప్రాణాలతో బయటపడింది. రక్షించిన యువతని యానాం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ప్రధమ చికిత్స అందించారు. గోదావరిలో దూకిన యువతి ఐ పోలవరం మండలం కేశనకుర్రు గ్రామానికి చెందిన గుత్తుల పద్మ కుమారి గా పోలీసులు గుర్తించారు.

# నిబంధనల మేరకే కొబ్బరి కొనుగోలు..

### ఏపీ ఆయిల్ ఫెడ్ మేనేజర్ సుధాకరరావు,కృషీవల చైర్మన్ వీర రాఘవులు..

### ఈనెల 8న కొనుగోలు కేంద్రం ప్రారంభం..

**అంబాజీపేట,జూలై 6, ప్రభాతవార్త..**

ఏపీ ఆయిల్ ఫెడ్,నాఫెడ్ ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే కొబ్బరి కొనుగోలు కేంద్రంను అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈ నెల 8న ప్రారంభిస్తున్నట్లు ఏపీ ఆయిల్ ఫెడ్ మేనేజర్ యు. సుధాకరరావు, కొబ్బరి కొనుగోలు ఏజెన్సీ కృషీవల కోకోనట్ ఫార్మర్స్, ప్రొడ్యూసర్స్ కంపెనీ చైర్మన్ గణపతి వీరరాఘవులు తెలిపారు. ఈ మేరకు శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. అంతర్జాతీయ మార్కెట్లో కొబ్బరి ధరలు పతనమైనప్పుడు ఆర్థిక సంక్షోభానికి గురైన కొబ్బరి రైతులను ఆదుకునేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆధ్వర్యంలో కొబ్బరికి మద్దతు ధరను ప్రకటించి కొబ్బరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తుందన్నారు. దీనిలో బాగంగా ఏపీ ఆయిల్ ఫెడ్ ఎండీ చావల బాబురావు ఆదేశాల మేరకు తొలుత అంబాజీపేటలో కొబ్బరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. కొబ్బరి విక్రయించే రైతులు ఆయా గ్రామాల్లో ఉన్న ఆర్బీకేల్లో తమ వివరాలను గత నెల 19 నుంచే రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతుల నుండే కొబ్బరిని కొనుగోలు చేస్తామన్నారు. నాఫెడ్ కొనుగోలు కేంద్రాల్లో బాల్ కోప్రా క్వింటాలుకు రూ.12 వేలు, మిల్లింగ్ కోప్రాను రూ.11,160గా ధరలు నిర్ణయించారన్నారు. నెలలో ఒక ఎకరానికి 2 బస్తాల కొబ్బరికి అనుమతిస్తామన్నారు. నాఫెడ్ కొనుగోలు కేంద్రం జూలై నుంచి సెప్టెంబర్ వరకు కొనసాగిస్తామన్నారు. అనంతరం అధికారుల ఆదేశాలకు అనుగుణంగా కేంద్రాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు కొబ్బరిలో తేమ శాతం,దుమ్ము,ధూళీ తదితర అంశాలను రైతులు తప్పకుండా పాటించాలన్నారు. నాఫెడ్ కేంద్రం ప్రారంభోత్సవానికి రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్, పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ,నాఫెడ్, ఆయిల్ ఫెడ్ అధికారులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని కొబ్బరి



రైతులు సద్వినియోగం చేసుకోవాలని సుధాకరరావు, వీర రాఘవులు కోరారు.

# చిరస్మరణీయుడు కందుల కొండయ్యదొర

### జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్,జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి

**గండేపల్లి జూలై 6 (ప్రభాతవార్త):**

చిరస్మరణీయుడు స్వర్గీయ కందుల కొండయ్యదొర అని భౌతికంగా మన మధ్యన లేకపోయినా ఆయన గండేపల్లి మండలం లోని అన్ని గ్రామాల ప్రజలకు నేనున్నా అంటూ మనో ధైర్యాన్ని ఇచ్చి చేసిన అభివృద్ధి మరువలేనిదని జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, జనసేనపార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ అన్నారు. శనివారం కందుల కొండయ్య దొర 4వ వర్ధంతిని మురారి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1987 నుంచి తెదేపా పార్టీలో ఉండి, కొండయ్య దొర ఉన్నంతకాలం గండేపల్లి మండలంలో తెదేపా ను ఢీకొట్టిన వారు లేరని అన్నారు. మండలంలో అన్ని గ్రామాల ప్రజలకు ఆర్థికంగా, పార్టీ పరంగా మనోధైర్యాన్ని ఇచ్చిన వ్యక్తి కొండయ్య దొర అనికొనియాడారు. కొండయ్య దొర పేరుమీదుగా మండలంలో ఏదోఒక శాశ్వత కార్యక్రమానికి ప్రభుత్వ పరంగాను, కుటుంబ పరంగాను ఆర్థిక సాయంతో చేద్దామని అన్నారు. కందుల కొండయ్య దొర సోదరుడు కందుల చిట్టిబాబు మాట్లాడుతూ అన్నయ్యకు పది మందికి సాయం చేయడం, సేవా కార్యక్రమాలు చేయడం ఇష్టమని ప్రతీ ఏటా ఈ సేవా కార్యమాలు కొనసాగిస్తామని అన్నారు. అన్నయ్య ఉన్నంత వరకు తెదేపా పార్టీ కి జ్యోతుల నెహ్రూ విజయానికి పాటు పడ్డామని,ఒకానొక సమయంలో జగ్గంపేట తెదేపా ఇంచార్జి గా పనిచేసారని అన్నారు.జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా , రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్, సివిల్ సప్లై డైరెక్టర్, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులుగా పని చేసిన వ్యక్తి కొండయ్య దొర అని అన్నారు. ఈ సందర్భంగా మురారి గ్రామంలో తెదేపా పార్టీ కార్యాలయం వద్ద ఉన్న కొండయ్యదొర విగ్రహానికి, బ్రహ్మల గుడి వద్ద ఉన్న విగ్రహానికి నవీన్ కుమార్, కొండయ్య దొర కుటుంబ సభ్యులు చిట్టిబాబు, విజయ్, వినయ్ లు నివాళులు అర్పించిన అనంతరం గ్రామంలోని 400 మంది పింఛను మహిళకు, వృద్దులకు చీరలు, స్వీట్ బాక్సలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కోర్పు లచ్చయ్యదొర,పోతుల మోహనరావు, జాస్తి వసంత్, కంటే సురేంద్ర, అప్పలరాజు, మారిశెట్టి భద్రం, సుంకవిల్లి రాజు, ఉండవిల్లి బుల్లి రాజు మురారి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# పారదర్శకంగా ఇసుక...

## తేడా వస్తే చర్యలు... జిల్లా కలెక్టర్...

**కోనసీమ బ్యూరో, జూలై 6 వార్త**

ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ నెల 8వ తేదీ నుంచి ఉచిత ఇసుక విధానాన్ని జిల్లా లో పటిష్టంగా అమలు చేసేందుకు అధికారులు కృషి చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ ఆదేశించారు.అమలాపురం కలెక్టరేట్ లో సమావేశ మందిరంలో శనివారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ (డీఎల్ఎస్సీ) సమావేశం జరిగింది. జిల్లాలోని వివిధ ఇసుక స్టాక్ పాయింట్లలో నిల్వలు, ఉచిత విధానం అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 8వ తేదీ సోమవారం నుంచి ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించిందన్నారు. జిల్లాలో ప్రస్తుతం రావులపాలెం, కొత్తపేట, ఆలమూరు, కపిలేశ్వరపురం మండలాలలో 7 ఇసుక నిల్వ కేంద్రాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆయా కేంద్రాల సంబంధించి ఎంత ఇసుక అందుబాటు లో ఉందో ఆదివారం లోపు అధికారులు తిరిగి అంచనా వేయాలన్నారు . ఈ ఏడు స్టాక్ పాయింట్లను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని స్టాక్ పాయింట్లకు ఇన్చార్జిలను నియమిస్తామన్నారు. నిల్వ కేంద్రాల వద్ద రెవిన్యూ పోలీస్ సిబ్బంది ఉంటారన్నారు. .ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఇసుక సరఫరా చేస్తామన్నారు. ఆయా ఇసుక నిల్వ కేంద్రాలు సీసీ కెమెరాల పర్యవేక్షణ లో ఉంటాయన్నారు. మండల తహసీల్దారు నిల్వ కేంద్రం ఇంచార్జి గా వ్యవహరిస్తారన్నారు . ఏ స్టాక్ పాయింట్లు ఇసుక ఎంత క్వాంటిటీలో నిల్వ ఉందో భూగర్భ గనుల శాఖ వెబ్సైట్లో సమాచారం ఉంటుందన్నారు. భవన నిర్మాణాలకు ఇసుక కావలసినవారు సొంతగా వాహనాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు . మొదట వచ్చిన వారికి మొదటగా ఇసుకను కేటాయిస్తారు. ఇసుక తవ్వకం, లోడింగ్, రవాణా ఖర్చు, సీనరేజ్ ఫీజ మాత్రమే నామమాత్రంగా వినియోగదారుల నుంచి వసూలు చేస్తామన్నారు . ఈ చార్జీలు ఎంత మొత్తం లో వసూలు చేస్తారో ఆదివారానికి నిర్ణయిస్తామన్నారు. ఈ మొత్తం నేరుగా జిల్లా, మండల పరిషత్లు, పంచాయతీలకు వెళ్తుందన్నారు. ఈ మొత్తాన్ని రీచ్ ప్రాంత రహదారులు, ర్యాంపులు తదితరాల అభివృద్ధికి వినియోగిస్తామన్నారు. ఇసుక నిల్వ కేంద్రాల వద్ద నామమాత్రపు రుసుం వివరాలను ప్రదర్శించాలని సూచించారు. ఇసుకను తరలించే వాహనాలకు స్టాక్ పాయింట్ల వద్దనే మాన్యువల్ పర్మిట్లు జారీ చేస్తామన్నారు . ఒక రోజుకి ఒక వ్యక్తికి 20 మెట్రిక్ టన్నుల ఇసుకను మాత్రమే ఇస్తారన్నారు. జిల్లా లో పెద్ద మొత్తం లో అక్రమంగా ఎక్కడైనా ఇసుక నిల్వ చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . పెద్ద మొత్తం లో ఇసుక ని సేకరించి తిరిగి అమ్మకూడదన్నారు. ఇతర రాష్ట్రాలకు ఇసుక ని తరలించడం నిషిద్ధం అని ఇసుకను భవన నిర్మాణాలకు మాత్రమే



ఉపయోగించాలన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎస్ శ్రీధర్, జిల్లా జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్, జిల్లా రెవిన్యూ అధికారి యం వెంకటేశ్వర్లు ,అడిషనల్ యస్ పి ఖాదర్ భాష , రామచంద్రాపురం కొత్తపేట ఆర్డీవోలు ఎస్ సుధా సాగర్ , జీవివి సత్యనారాయణ, మైన్స్ రాయల్టీ ఇన్స్పెక్టర్ వి సుజాత , ఇతర జిల్లా ఇసుక కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గోదావరి బ్రిడ్జి పనులను పరిశీలించిన ఎన్డీఏ ఎమ్మెల్యే గిడ్డి



**పి. గన్నవరం జూలై 06 (ప్రభాతవార్త)**
మండలంలోని ఊడిమూడి లంక గ్రామం వద్ద నూతనంగా చేపడుతున్న గోదావరి బ్రిడ్జి నిర్మాణ పనులను పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన బ్రిడ్జి నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించి నిర్మాణ పనులకు సంబంధించిన వివరాలను పంచాయతీరాజ్ ప్రాజెక్టు డిఈఈ అన్యం రాంబాబును వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా బ్రిడ్జి నిర్మాణ పనులకు సంబంధించిన ల్యాబ్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన సొంత ఊరు అయిన ఊడిమూడి లంక, స్థానిక లంక గ్రామాలను కలుపుతూ వేసే ఈ వంతెన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా బ్రిడ్జి పిల్లర్ వద్దకు వెళ్లి ఆయన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ మేరకు బ్రిడ్జి నిర్మాణ పనులకు ప్రభుత్వం నుండి ఎప్పటికప్పుడు నిధులను తీసుకువచ్చేలా తాను కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, జనసేన పార్టీ జిల్లా శిరిగినీడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి వాసంశెట్టి కుమార్, సర్పంచులు నూకపెయ్యి ప్రసన్నకుమార్, దంగేటి అన్నవరం, బొండాడ నాగమణి స్థానిక నాయకులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే గిడ్డి సొరవతో రహదారులు బాగు..



**పి గన్నవరం జూలై 6 (ప్రభాతవార్త )**
పి. గన్నవరం నుండి అంబాజీపేట వెళ్లే రహదారి అధ్వానంగా మారడంతో వర్షాల కారణంగా ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని ఉద్దేశంతో పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ చొరవ చూపి రహదారి వెంబడి ఉన్న గుంతలను పూడ్చే పనులను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా సకాలంలో రహదారి అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని తెలిపారు. ఈ భారీ గుంతలు కారణంగా ప్రమాదాలు సంభవించకూడదని గుంతలు కారణంగా వాహనదారులు ప్రమాదాల బారిన పడకూడదని ఉద్దేశంతో గుంతలు పూడ్చటం జరుగుతుందన్నారు.

# శ్రీ బాల బాలాజీ స్వామివారిని దర్శించుకున్న ఆర్డీఓ లు.



**మామిడికుదురు.జూలై06 ప్రభాతవార్త.**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, అప్పనపల్లి గ్రామంలో కొలువైయున్న శ్రీ శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ బాల బాలాజీ స్వామి వారిని శనివారం కొత్తపేట ఆర్డీఓ జి.వి.వి.సత్యనారాయణ, రామచంద్ర పురం ఆర్డీఓ ఎస్.సుధా సాగర్ స్వామి వారిని దర్శించుకున్నారు.వారికి ఆలయ అర్చకులు శేష వస్త్రంతో ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనం అనంతరం స్వామి వారి చిత్ర పటం, లడ్డు ప్రసాదములు అందజేశారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వహణ అధికారిణి గ్రంధి మాధవి,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.అమలాపురం వాస్తవ్యులు డా.జి.వి.ఎస్. నాగరాజా,డా.సింధూరి దంపతులు శ్రీ స్వామివారి కళ్యాణం రోజున అన్నదానం జరిపించు నిమిత్తం రూ.11,100 లు.శాశ్వత నిత్య అన్నదాన ట్రస్ట్ కు విరాళంగా అందించారు.అదేవిధంగా కాకినాడ వాస్తవ్యులు ధనకోట ఆనంతలక్ష్మి, అప్పలబత్తుల హేమంటేశ్వరి వారి తల్లి ఇంజవరపు భాగ్యలక్ష్మి పేరున అన్నదానం జరిపించు నిమిత్తం స్వామి వారి శాశ్వత,నిత్య అన్నదాన ట్రస్ట్ కు రూ.10,116 లు విరాళంగా ఇచ్చారు. వీరికి ఆలయం తరపున స్వామివారి చిత్రపటంతో పాటు లడ్డు ప్రసాదాలు అందజేశారు.

# సమర్ధతే సారధిగా నిలబెడుతుంది

**రావులపాలెం టౌన్ సిఐ జేమ్స్ రత్నప్రసాద్**

**సెయింట్ పేట్రిక్స్ అకాడమీలో ఘనంగా ఇన్వెస్టిట్యూర్ వేడుకలు**




**రావులపాలెం, జులై 06 (ప్రభాతవార్త) :**
మార్గాన్ని దాటేవాడు సమర్థుడైతే, మార్గాన్ని చూపేవాడు నాయకుడు అవుతాడని, సమర్ధత గల నాయకున్ని తయారు చేయగలిగే శక్తి గురువులకు మాత్రమే ఉందని రావులపాలెం టౌన్ సిఐ జేమ్స్ రత్నప్రసాద్ అన్నారు. శనివారం రావులపాలెం సెయింట్ పేట్రిక్స్ అకాడమీ విద్యాసంస్థలో ప్రిన్సిపాల్ రెవరెండ్ బ్రదర్ మను మాథ్యూ అధ్యక్షతన ఇన్వెస్టిట్యూర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రావులపాలెం సిఐ జేమ్స్ రత్నప్రసాద్ పాల్గొని వేడుకను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బ్రదర్ మను మాథ్యూ మాట్లాడుతూ ఉత్తమ లక్షణాలు బాల్యం నుండే అలవర్చుకోవాలని అలాంటివారే సమర్ధత గల నాయకులుగా తయారవుతారని అన్నారు. అకాడమీ కమ్యూనిటీ లీడర్ రెవరెండ్ బ్రదర్ ఫిలిక్స్ అరుణ్ మాట్లాడుతూ భావిభారత భవిష్యత్ నేటి బాలల భుజస్కందాలపై ఆధారపడి ఉందని, ప్రతీవిద్యార్థి సమర్థవంతమైన నాయకత్వ లక్షణాలు విద్యార్థి దశ నుండే అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అకాడమీ సిబ్బంది పాల్గొన్నారు.

# మందేశ్వరస్వామికి ఘనంగా తైలాభిషేకములు





**కొత్తపేట రూరల్ జులై 6,ప్రభాత వార్త**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి ఆలయానికి శనివారం భక్తులు పోటెత్తారు.దేవస్థానంలో శనేశ్వర స్వామికి భక్తులు తైలాభిషేకములు ఘనంగా నిర్వహించారు.అనంతరం దేవస్థానం వారు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాదం భక్తులు స్వీకరించారు.ఈసందర్భంగా ఆలయానికి తైలాభిషేకములు ద్వారా రూ.1లక్షా64వేల815రూపాయలు,అన్న ప్రసాదం విరాళాలుగా రూ.52వేల476రూపాయలు మొత్తం వెరసి రూ.2లక్షల17వేల291రూపాయలు ఆలయానికి ఆదాయం వచ్చినదని సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి కె. విజయ లక్ష్మి,తెలియజేశారు.

# గ్రామస్తులకు చిక్కిన దొంగ



**ఆత్రేయపురం జూలై 6, ప్రభాతవార్త**
ఆత్రేయపురం మండలం లొల్ల గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో దొంగలు ఒక ఇంట్లో చొరబడి బంగారం వెండి నగలు తీసుకెళ్తుండగా స్థానికులు దొంగలను పట్టుకుని పోలీసులకు అప్పగించారు శుక్రవారం వచ్చిందంటే చాలు కాలినడకన వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చే భక్తుల్లా దొంగలు వచ్చి రెక్కీ నిర్వహించి తాళాలు వేసి ఉన్న గృహాలను టార్గెట్ చేసి ఇంట్లో ఉన్న బంగారం, వెండి, విలువైన వస్తువులను దోసుకుపోతున్నారు. శుక్రవారం వచ్చిందంటే చాలు లొల్ల, వాడపల్లి గ్రామస్తులు భయ బ్రాంతులకు గురవుతున్నారు .

# కిమ్స్ వైద్య కళాశాలలో "రోడ్ సేఫ్టీ" పై అవగాహనా సదస్సు





**కోనసీమ బ్యూరో, జూలై 6 ప్రభాతవార్త**
కిమ్స్ వైద్య కళాశాలలో స్థానిక లీగల్, పోలీస్ అధికారులు శనివారం "రోడ్ సేఫ్టీ" పై అవగాహనా సదస్సు నిర్వహించారని కళాశాల డీన్ డా.ఆనంద్ ఆచార్య తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి మరియు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ గౌరి శంకర రావు అడిషనల్ ఎస్.పి. ఖాదర్ బాషా పాల్గొని విద్యార్థులకు హెల్మెట్ ధరించడం,సీట్ బెల్ట్ పెట్టుకోవడం వంటి జాగ్రత్తల అవసరాన్ని తెలిపారు. రోడ్డు పై వాహనాలను నడిపేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను, నియమాలను అతిక్రమిస్తే కలిగే అనర్థాలు మరియు అందుకు చట్ట రీత్యా గల శిక్షలను గురించి అవగాహన కల్పించారు.అడ్వకేట్ మూర్తి మాట్లాడుతూ మనం జాగ్రత్తగా ఉన్న మాత్రాన ప్రమాదాలను ఆపలేమని, ప్రమాదాలు జరిగినప్పుడు మనలను కాపాడేది హెల్మెట్ మాత్రమేనని తెలిపారు. ప్రతి విద్యార్థి తోటి పదిమంది ప్రజలకు రోడ్ సేఫ్టీ పై అవగాహన కలిగించాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమ నిర్వాహకులను కిమ్స్ చైర్మన్ కె.వి.వి.సత్యనారాయణ రాజు ఎం.డి.శ్రీ రవి కిరణ్ వర్మ అభినందించారు.

# జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలి..

**అంబాజీపేటలో ఘనంగా జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతి..**



**అంబాజీపేట,జూలై 6, ప్రభాతవార్త..**
స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి ఉప ప్రధాని,సమ సమాజ స్థాపనకు కృషి చేసిన కృషీవలుడు బాబూ జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతిని అంబాజీపేట మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు.అంబాజీపేట బస్ స్టేషన్,మండల పరిషత్ కార్యాలయం,మాచవరం గ్రామపంచాయతీ కార్యాలయం,కె.పెదపూడిలలో జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి,సర్పంచ్ నాగాబత్తుల శాంతకుమారి,కొల్లి సుధాకర్, పెదపూడి శ్రీను,ఉందుర్తి నాగబాబు,గణపతి వీర రాఘవులు,శిరిగినీడి వెంకటేశ్వరరావు,కొర్లపాటి గోపి, బొంతు గంగాధరరావులు మాట్లాడుతూ దేశ ఉప ప్రధానితో పాటు కేంద్ర మంత్రిగా సేవలందించిన బాబు జగ్జీవన్ రామ్ అన్ని వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారన్నారు.ఈ కార్యక్రమంలో కొర్లపాటి కోటబాబు, పేరి శ్రీనివాస్, మైపాల తాతాజీ,అరిగెల సూరిబాబు, ముత్తాబత్తుల ప్రశాంత్, నాగాబత్తుల సుబ్బారావు, మంద రాజేష్, నవుండ్రు వెంకటరమణ,దిగుమర్తి చిట్టిబాబు,ఈతకోట పెద్దిరాజు, విత్తనాల ఇంద్రశేఖర్,చింతపల్లి వెంకటేశ్వరరావు,ఉందుర్తి ఆనందబాబు, సుంకర పేరయ్య నాయుడు, గోసంగి సత్యనారాయణ,చింతపల్లి సీతారాం ప్రసాద్, అక్కిశెట్టి ప్రసాద్,పత్తి దత్తుడు, నేదునూరి రాజకుమార్, కొప్పినీడి ఈశ్వరరావు, నక్కా భాస్కరావు, ఈతకోట సత్యనారాయణ తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి తోట నరసింహం పుట్టినరోజు వేడుకలు



**కిర్లంపూడి/గండేపల్లి జూలై 6 (ప్రభాతవార్త):**
మాజీమంత్రి, మాజీ పార్లమెంటు సభ్యులు జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కిర్లంపూడి మండలం వీరవరం ఆయన స్వగృహానికి నియోజకవర్గం నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, నరసింహం అభిమానులు తరలి వెళ్లి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.వైఎస్ఆర్ పార్టీ శ్రేణుల్లో కేక్ కట్ చేయించి మిఠాయిలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా నరసింహం తనయుడు రాంజీకి శుభాకాంక్షలు తెలిపి నరసింహను శాలువాలతోను పూలమాలలతోనూ ఘనంగా సన్మానించి సత్కరించారు.

# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 123 వ జయంతి వేడుకలు



**కొత్తపేట రూరల్, జూలై 6 ప్రభాతవార్త**
బిజెపి కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలో అధ్యక్షులు పాలాటి మాధవస్వామి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ పూర్వ జనసంఘ్ పార్టీ సంస్థాపక అధ్యక్షులు స్వర్గీయ డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు శనివారం జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం ముందుగా బిజెపి నాయకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .అనంతరం, పాలూరి సత్యానందం మాట్లాడుతూ డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ కోల్‌కత విశ్వవిద్యాలయం మాజీ కులపతిగా మాజీ కేంద్ర మంత్రివర్యులు గా పనిచేశారన్నారు"ఏక్ భారత్" లక్ష్యం కోసం తన ప్రాణాలను బలిదానం చేసిన మహానేతని కొనియాడారు భరత మాత ముద్దు బిడ్డ. స్వర్గీయ డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి నేడు.ఈ సందర్భంగా ఆయన మన దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటు వారికి హృదయ పూర్వకంగా నమస్సుమాంజలి తెలియజేశారు మనం అందరం సాంస్కృతిక జాతీయవాదంతో వారు చూపిన ఉద్యమ స్ఫూర్తితో అఖండ భారతావని నిర్మాణం కోసం పని చేయాలని కోరారు అనంతరం వానపల్లి గ్రామంలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో ఆరెస్సెస్ బౌద్ధ ప్రముఖ్ తొగరు సీతారామాంజనేయులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ గురించి ప్రసంగించారు , జిల్లా జనరల్ సెక్రటరీ బాబి మాస్టర్,కిసాన్ మోర్చ ఇళ్లదొరబాబు,గొల్లకోటి వెంకటేశ్వరరావు, మూలాస్వామి,ఇళ్ల పరంశెట్టి,కోటిపల్లి సుబ్రమణ్యం, కోటిపల్లి దామోదరం, కిరణ్,కముజు శివ,రాకూర్తి సత్తిబాబు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 70 కుక్కలకు రాబిస్ వ్యాధి నిరోధక టీకా



**రౌతులపూడి, జూలై 6 ( ప్రభాత వార్త):**
ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా రౌతులపూడి పశు వైద్యశాల నందు 70 కుక్కలకు ఉచితంగా ర్యాబిస్ వ్యాధి నిరోధక టీకా వేశామని పశువైద్యాధికారి ముద్రగడ వీర రాఘవరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ వరహాలు, రైతు కేంద్ర సిబ్బందిపాల్గొన్నారు.

## అక్రమ మద్యం అమ్మకాలుపై

# కఠిన చర్యలు తీసుకోవాలి ...

**కొత్తపేట నియోజకవర్గం లో బెల్ట్ షాపులలో**

**అనధికార మద్యం విక్రయాలును అరికట్టాలి....**



**కొత్తపేట టౌన్ జూలై 6, ప్రభాతవార్త**
నాసిరకం మద్యంతో పాటు అధిక రేట్లుకు మద్యం విక్రయాలు జరుపుతూ మద్యం ప్రియుల జేబులు గుల్ల చేస్తున్న బెల్ట్ షాపులుపై ఎక్సైజ్ విభాగం చర్యలు చేపట్టాలనిజిల్లా టీడీపీ అధికార ప్రతినిధి. ముత్యాల బాబ్జి విజ్ఞప్తి చేశారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలో శనివారం మాట్లాడుతూ ప్రభుత్వం మారి నెల రోజులైనా నియోజకవర్గం పరిధిలో గత పద్ధతిలోనే విచ్చలవిడిగా మద్యం పలుచోట్ల ఏరులై పారుతుంది.మద్యం పాలసీపై ప్రభుత్వం ఇంకా ఒక నిర్ణయానికి రాకపోవడాన్ని అదనుగా తీసుకుని మద్యం సిండికేట్ మద్యం ఏరులై పారిస్తున్నారు.ముఖ్యంగా కోనసీమ ముఖ ద్వారం రావులపాలెంలో బస్టాండ్ ఆనుకుని బెల్ట్ షాపులలో మద్యం విక్రయాలు విచ్చల విడిగా జరుగుతున్నాయి.కొత్తపేట ఎక్సెస్ విభాగం పట్టించుకోకపోవడం పలు అనుమానాలు తావిస్తుంది.ఎక్సైజ్ అధికారులకు పాత వాసనలు ,పాత పరిచయాలు వదలకుండా అనధికార మద్యం షాపులుకు చేయూతనివ్వడం ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలి.సంబంధిత శాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముత్యాల బాబ్జి అన్నారు.

# బాబూ జగజీవన్ రామ్ సేవలు మరువ లేనివి...



**మామిడికుదురు.జూలై06 ప్రభాతవార్త.**
భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగజీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు మరువ లేనివని టీడీపీ పి.గన్నవరం నియోజకవర్గ కన్వీనర్ నామన రాంబాబు పేర్కొన్నారు. బాబూ జగజీవన్ వర్ధంతి సందర్భంగా శనివారం మామిడికుదురు సెంటర్లో ఉన్న జగజీవన్ రామ్ నిలువెత్తు విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నామన మాట్లాడుతూ భారత ఉప ప్రధానిగా కేంద్ర మంత్రిగా వివిధ శాఖలలో పనిచేసిన జగజీవన్ రామ్ దేశ ప్రజలకు అనేక సేవలను అందించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్,సర్పంచ్ గౌస్ మొహిద్దీన్, సూదా బాబ్జీ,వర్ధినేని వెంకట రామయ్య,ఈలి శ్రీనివాస్, చుట్టుగుల్ల కిషోర్,వాసంశెట్టి శంకర్రావు,జాలెం శ్రీనివాస రాజా,అడబాల తాతకాపు,గంధం భాస్కరరావు, ముకరం హుస్సేన్,ఇంటి గణపతి, అప్పన శ్రీరామకృష్ణ,నూటుకుర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# ప్రధాని చేతులమీదుగా అవార్డు



పట్టుమని పది నిమిషాల్లో సంప్రదాయ వంటల్నీ, క్షణాల్లో స్ట్రీట్ చాట్స్‌నీ వండి వడించేయగలదు. అతి తక్కువ దినుసులతో ఈమె చేసే వంటకాలకు కోట్లమంది ఫిదా అవుతున్నారు. అందుకే ఈ ఏడాది బెస్ట్ క్రియేటర్‌గా ప్రధాని మోదీ చేతులమీదుగా అవార్డునీ అందుకుంది. తాజాగా ఫోర్బ్స్ పట్టికలోనూ స్థానం సంపాదించింది 41 ఏళ్ల కబితాసింగ్.

ఉత్తర, దక్షిణాది వంటకాలన్నీ సులువుగా చేయడం అమ్మ నుంచి నేర్చుకున్నాను అని చెప్పే కబితాసింగ్‌ది పుణె. చిన్నప్పటి నుంచి వంటపై ఆసక్తి. తల్లికి వంటగదిలో సాయాన్నీ అందించేది. ఆ తర్వాత చదువు, ఉద్యోగంతో బిజీ అయ్యింది. 2009లో పెళ్లై భర్తతో లండన్ వెళ్లడంతో కబితాసింగ్‌కు ఉద్యోగంలో విరామం దొరికింది. కొత్త వంటకాలను నేర్చుకోవడం మొదలుపెట్టా. అయిదేళ్ల తర్వాత ఇండియాకు తిరిగొచ్చాం. మా అబ్బాయి స్కూల్‌కెళ్లిన తర్వాత నాకు మళ్లీ సమయం దొరికింది. తిరిగి ఉద్యోగానికి వెళ్లడమంటే బాబు సంరక్షణ చూసుకోవాలి. దాంతో నా చిన్నప్పటి అభిరుచికి పెద్దపీట వేసి వంట వీడియోలు చేయాలనుకున్నా. 2014లో 'కబితాస్‌కిచెన్' పేరుతో యూట్యూబ్ ఛానెల్ ప్రారంభించా. వంట పరిచయం లేనివాళ్లకు అర్థమయ్యేలా వంట చేసి చూపించడంతోపాటు, వాళ్లడిగే సందేహాలూ తీర్చేదాన్ని. ఆ తర్వాత వాళ్ల నుంచి ఫీడ్‌బ్యాక్, సలహాలు తీసుకుంటూనే, వాళ్లు కోరిన వంటకాలు చేసిచూపించేదాన్ని. సీజన్‌కు తగిన, పండగలకు సంబంధించిన వాటినీ వీడియోల్లో జత చేస్తుంటా. అలాగే ట్రెండింగ్‌లో ఉన్నవాటితోపాటు కొన్ని ప్రత్యేక వంటకాలు చేసి వారానికి మూడు వీడియోలు పోస్ట్ చేసేలా ప్రణాళిక వేసుకున్నా. అలా మా వంటింట్లోనే మొదట ఫోన్ కెమెరాలో నేను తీసిన వీడియోలకు అభిమానులు పెరిగారని గురుతచేసుకుంటుందీమె.

**స్థానాన్ని దక్కించుకుని....** కబితాసింగ్ తన వంటకాలతోపాటు సబ్జీ, చికెన్, పావ్‌బాజీ మసాలాలను తయారుచేసి ప్రచారమైన చేస్తోంది. దీనికి దేశవ్యాప్తంగా మార్కెట్‌లో మంచి స్పందన వచ్చింది. అంతేకాదు, వంటింట్లో మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వంటి చిట్కాలు, ప్రతి పదార్థాన్ని వృథా కాకుండా నిల్వ చేయడమెలాగో కూడా చెబుతోందీమె. మొదట్లో వ్యాపారవేత్తగా ఉన్నా క్రమేపీ నయా ఆలోచనలతో కంటెంట్ క్రియేటర్‌గా మారిన కబితాసింగ్ ఈ ఏడాది ఫుడ్ క్యాటగిరిలో 'బెస్ట్' క్రియేటర్ అవార్డును ప్రధాని మోదీ చేతులమీదుగా అందుకుంది. తాజాగా ఫోర్బ్స్ క్రియేటర్స్ పట్టికలో స్థానాన్నీ దక్కించుకుంది. ప్రస్తుతం ఈమె వంట వీడియోలకు యూట్యూబ్‌లో 1.39 కోట్లమంది సబ్‌స్క్రైబర్లు, ఇన్‌స్టాలో కోటి మంది ఫాలోయర్లున్నారు. మనసుకు నచ్చింది చేస్తే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. అప్పుడు ఏ రంగంలోనైనా విజయం దరిచేరుతుంది. అంతేకాదు, అది మరికొందరికి మనల్ని స్ఫూర్తిగా నిలబెడుతుందని చెబుతుందీమె. □

# గాజు వ్యర్థాలతో అందమైన కళారూపాలు



**భూమిపై పెరిగిపోతోన్న వ్యర్థాల్లో.. ప్లాస్టిక్ కే కాదు.. గాజు శాతమూ ఎక్కువే. పైగా ఇవి మట్టిలో కలవడానికీ వేల ఏళ్ల పడుతుందట. ఈ విషయమే నోయిడాకు చెందిన మాధురీ బాలోడీని ఆలోచించచేసింది.** దీంతో పెద్దఎత్తున పోగవుతోన్న ఈ సీసాలను సేకరించి అప్‌సైక్లింగ్ ఆర్ట్ ప్రొడక్ట్స్ తయారు చేస్తున్నారు. వాటిని దేశవిదేశాలకు ఎగుమతి చేస్తూ ఆదాయం అందుకుంటున్నారు. మరెంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. మాధురి బాలోడీది నోయిడా. అక్కడే పుట్టిపెరిగారామె. స్కూలు, కాలేజీ రోజుల్లో తను సాధారణ విద్యార్థే అయినా.. భవిష్యత్తుని వ్యాపార రంగంలో నిర్మించుకోవాలన్న తపనే తనని ఐఐఎమ్ బిజినెస్ స్కూల్లో పాఠాలు వినేలా చేశాయి అంటారామె. మనదేశంలోనే ఏటా మూడు విలియన్ టన్నుల గాజు వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి. వాటిల్లో 40 శాతం మాత్రమే రీసైక్లింగ్ అవుతున్నాయి. మిలిగినవి వ్యర్థాలుగా మారిపోతున్నాయి. ఈ విషయం తెలిశాక.. గాజుని పునర్వినియోగించే మార్గాలను వెతికా. ఇందుకోసం అప్పటికే మీడియా రంగంలో పనిచేస్తున్న నేను ఉద్యోగాన్నీ వదిలేశా అని చెబుతారు మాధురి. స్నేహితుడు అమిత్ సింగ్‌తో కలిసి 2012లో ఆవిడ పాయెట్రీ ఆర్ట్ ప్రాజెక్ట్‌ని ఆరంభించారు. కాస్త సృజన, అభిరుచి ఉండాలే కానీ, ఏవస్తువునైనా అద్భుతమైన కళాఖండంగా మార్చేయొచ్చు. ఇందుకోసం చెత్త సేకరించే వ్యక్తులూ, డీలర్లను సంప్రదించారు. బెంగళూరు, హైదరాబాద్, ముంబయి, కేరళ వంటి అనేక



రాష్ట్రాల నుంచి వీటిని సేకరిస్తున్నారు. ఆపై వాటిని శుభ్రం చేసి చూడముచ్చటైన ఆర్ట్‌పీస్‌లుగా, కిచెన్ ఐటెమ్స్‌గా తీర్చిదిద్దుతున్నారు. వాటిల్లో ల్యాంప్‌లు, క్రాఫ్ట్ క్లాక్‌లు, వాల్ ఆర్ట్ బ్యాగులు, ప్లాంటర్లు వంటివెన్నో ఉన్నాయి. అంతేనా, 140 టనునల వ్యర్థాలను వినియోగవస్తువులుగా మార్చినందుకు 'లిమ్కాబుక్ ఆఫ్ రికార్డ్స్'లోనూ స్థానం సంపాదించుకున్నారు. ఈ ప్రొడక్ట్స్‌ని కస్టమైజ్డ్ గిఫ్ట్‌లుగా, కార్పొరేట్ కానుకలుగానూ అందిస్తున్నారు. టాటా, బాంబే సాఫైర్, ఫెర్నార్డ్ రిచర్డ్, డిఎల్ఎఫ్, మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్, టాటా, అమెజాన్, గ్రాండ్ హయత్‌వంటి వెయ్యికిపైగా ప్రముఖ సంస్థలెన్నో కవి ప్రాజెక్టుకి



క్లయింట్లుగా ఉన్నాయి. మార్పు కోసం ఆలోచిస్తే సరిపోదు. ముందు మనమే మారాలి అనే మాధిరి ప్రస్తుతం దేశంలోని యూఎన్‌డిపి సస్టైనబుల్ స్టార్టప్స్‌కి మెంటార్‌గానూ వ్యవహరిస్తున్నారు. □

# చిన్నారుల స్నేహం ..



కొంతమంది పిల్లలు ఇంట్లో చలాకీగా ఉండి, స్కూల్లో, బయట ఎవ్వరితోనూ కలవకుండా ముభావంగా ఉంటారు. మీ చిన్నారుల్లో కూడా ఇలాంటి లక్షణాలు కనిపిస్తున్నాయా? అయితే వారికి బయటి ప్రపంచాన్ని తప్పక పరిచయం చేయాల్సిందే. లేదంటే సామాజిక నైపుణ్యాలు కొరవడతాయి. కాబట్టి.. వీటిని అలవాటు చేయండి. తోటివారితో, తోబుట్టువులతో మాట కలిపేలా ప్రోత్సహించండి. అప్పుడే చిన్న బుర్రలకి బయటి ప్రపంచం పరిచయం అవుతుంది. ఇతరులతో ఎలా మెలగాలి, ఏం మాట్లాడాలన్నదీ వారికి తెలుస్తుంది. క్రీడల్లో వారిని భాగస్వాములను చేయాలి. అందుకోసం స్పోర్ట్స్ అకాడెమీలో వారిని చేర్పించండి. క్రీడలు మానసిక ఎదుగుదలకి దోహదపడతాయి. కొత్త స్నేహితులు పరిచయం అవుతుంటారు. దాంతో కొత్తవారితో మాట్లాడాలంటే బిడియం పోతుంది. తల్లితో తప్ప ఎవ్వరితోనూ పెద్దగా మాట్లాడని చిన్నారులు ఒకేసారి బయట ప్రపంచంలో కలవడం కాస్త కష్టం. ఆ ఇబ్బందిని మీతో పంచుకున్నప్పుడు మీరు దానికి సానుకూలంగా స్పందించాలి. లేదంటే ఆత్మన్యూనతకు లోనయ్యే అవకాశం ఉంది. వారు చెప్పే కారణాలకి మీ అనుభవాలను జోడించి స్నేహాన్ని ప్రయత్నించమని చెప్పాలి. చిన్నపిల్లలకు ఇప్పుడు మనం ఏం చెబితే అదే వారి మనసులో బలంగా నాటుకుపోతుంది. అందువల్ల స్నేహాల్లో ఎటువంటి తారతమ్యం ఉండకూడదని వివరించండి. అప్పుడే భిన్న సంస్కృతులు, సంప్రదాయాల పట్ల వారికి అవగాహన ఏర్పడుతుంది. □

# ఎప్పుడు కావాలన్నా కమ్మని కాఫీ

ముక్కుపుటాలని హాయిగా పలకరించే కాఫీ




పరిమళం ఒక్కసారి అలవాటైందా.. ఇక అంతే! వదల్లేం. మంచి కాఫీ కలపడం ఒక ఆర్ట్ అంటారు. ఆ కెమిస్ట్రీ కుదరడం అందరికీ సాధ్యం కాదు. కానీ ఎక్కడైనా ఏ సమయంలో అయినా ఒకేలా ఉండే కాఫీని అందించాలనుకున్నారు కొమిటీర్ సంస్థను స్థాపించిన మాథ్యూరాబర్ట్స్. ఇందుకోసం తొమ్మిదేళ్లు కష్టపడి ఫ్రీజింగ్ కాఫీని తయారుచేశారు. ఈ కాఫీని కలపడానికి ఎక్కువ సమయం పట్టదు. బరిస్తా కాఫీ రుచిని ఇంట్లోనే పక్కాగా అందించేందుకు ఆధునిక బ్రూయింగ్ టెక్నిక్ నైపుణ్యాలని పాటించి ఈ కాఫీని తయారుచేసింది కొమిటీర్ సంస్థ. ఈ ఆలోచన నచ్చడంతో ఇన్వెస్టర్లు కోట రూపాయలని పెట్టుబడిగా అందించారు. ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన ఎనిమిది రకాల కాఫీ గింజలతో తయారుచేసిన ఈ ఫ్రిజింగ్ కాఫీ.. మనికి బిళ్లల రూపంలో దొరుకుతుంది. కాఫీ కావాలనుకున్నప్పుడు పాలల్లో కలిపితే సరి. అన్నట్టు ఈ ఏడాది ప్రపంచ ఉత్తమ ఆవిష్కరణల్లో దీన్ని ఒకటిగా టైమ్ పత్రిక పేర్కొంది. □

# దేవుడి రెక్కల కింద జీవిద్దాం

అంతర్వాణి

**'ఆయన తన రెక్కలతో నిన్ను** కప్పును ఆయన రెక్కల క్రింద నీకు ఆశ్రయము కలుగును' (కీర్తన 91:4), 'ఆయన రెక్కలు ఆరోగ్యము కలుగజేయును' (మలాకీ 4:2). 'యెహోవా నామము బలమైన దుర్గము, నీతిమంతుడు అందులోనికి పరుగెత్తి సురక్షితముగా నుండును (సామెతలు 18:10). దేవుడి రెక్కల చాటున ఎవరైతే జీవిస్తుంటారో వారందరూ ధన్యులే. ఆయన రెక్కలు మనకు భద్రతనిస్తుంది. దేవుడి రెక్కల కిందమనం ఉంటే అపాయాలు, రోగాలు, కష్టాలు, బాధలు ఏవైనాసరే ఆయనే వాటిని పరిష్కరిస్తాడు. నీతిమంతుడే దేవుడిని ఆశ్రయించగలడు. అలాగని మనసొంత బలం, శక్తి వలన నీతిమంతులముగా తీర్చబడలేదుకానీ, ప్రభువైన యేసుక్రీస్తు కృపచేత రక్షించబడి, ఆయన మహాకనికరం బట్టి మనల్ని నీతిమంతులుగా చేసాడు. దేవుడు ప్రతివారినీ ఏదోఒకవిధంగా దర్శిస్తూనే ఉంటాడు. ప్రస్తుతం సోషల్‌మీడియా విపరీతంగా మనకు అందుబాటులో ఉంది. మనం ఇష్టమైన వాటిని



చూసేందుకు సముద్రంలాంటి 'యూట్యూబ్' మనకళ్లముందే ప్రత్యక్షమవుతుంటుంది. ఏదో ఒకవిధంగా తన వాక్యాన్ని, తన ప్రేమను వెల్లడిపరుస్తూనే ఉంటాడు. అయితే కొందరు ప్రభువును దేవుళ్లలో ఒకరుగా భావిస్తారు. మరికొందరు ఆయన క్రైస్తవుల దేవుడని అనుకుంటారు. అయితే అతికొద్దిమంది మాత్రమే 'యేసుక్రీస్తు' యెహోవా మాత్రమే దేవుడు, మరొక దేవుడు, సృష్టికర్త, రక్షకుడు లేడని గ్రహిస్తారు. ఆయన కోసమే జీవించేందుకు తీర్మానించుకుంటారు. యేసుప్రభువును ఎందరైతే తమ సొంతరక్షకుడిగా అంగీకరిస్తారో వారు మాత్రమే పరలోకరాజ్యానికి చేరుకుని, సదా దేవుడిని స్తుతిస్తారు. సరే దేవుడి రెక్కలు అంటే ఆయన నీడలో జీవించడం. ఇంకా చెప్పాలంటే దేవుడి ఆజ్ఞానుసారంగా, ఆయన చిత్తంలో జీవించడమే. మనకంటూ సొంత ప్రణాళికలు, విధానాలు ఉండకూడదు. ఏది చేయాలనుకున్నా అది దేవుడి చిత్తానుసారంగా ఉండాలి. చేసే పరిచర్య ఏదైనా దేవుడికే మహిమకరంగా ఉండాలి. ఇదే దేవుడి రెక్కల కింద జీవించడం అనేదానికి భావం, అర్థం. అంటే మనల్నిమనం సంపూర్ణంగా దేవుడికి సమర్పించుకుని జీవించడమే. ఇలాంటి జీవితం ఎంతో ధన్యకరమైనది. ఎందుకంటే దేవుడు నిత్యం మనతో సహవాసం కలిగి ఉండాలని కోరుకుంటాడు. పరలోకంలో కోట్లాది దేవదూతలు సదా ఆయనను 'పరిశుద్ధుడు..పరిశుద్ధుడు..పరిశుద్ధుడు' అని కీర్తిస్తుంటారు. అయితే దేవుడు ఒక పాపి మారుమనసు పొంది, దేవుడిని స్తుతించాలని ఎంతో కోరుకుంటాడు. అలాంటివారి ఆరాధన కోసం దేవుడు ఎదురుచూస్తుంటాడు. ఆయనను ఆరాధించేవారు ఇతరులకు తప్పకుండా సువార్తను ప్రకటిస్తారు. నిత్యం ఆయన సన్నిధికోసం తపిస్తుంటారు. ఏదిఏమైనా ఇంకా దేవుడి రెక్కలకింద రానివారు ఎవరైనా ఇప్పటికైనా మించిపోయింది లేదు, ప్రభువు మనందరికోసం సిలువలో మరణించాడు. మూడవరోజు తిరిగి లేచాడు. దీన్ని అంగీకరించేవారే నిత్యరాజ్యానికి వారసులు అవుతారు. లేకపోతే నిత్యనరకం తప్పదు. □

-పి.వాణిపుష్ప

# రుచికరమైన చింతాకు రుచులు



మాంసం, చేపలు, రొయ్యలు.. ఇలా ఏవైనా సరే చింత చిగురురుచి ముందు దిగదుడుపే. అందుకే ఏ కూరతో అయినా సరే ఇది జట్టు కట్టేస్తుంది. చిరు పులుపుతో నోరూరిస్తుంది. మరి మీరేం వండాలని ఆలోచిస్తున్నారా? మీ కోసంమే ఇవి.

## పులిహోర ..

**కావలసినవి :** చింతచిగురు-కప్పు, పొడి అన్నం- రెండు కప్పులు, వేరు సెనగ పప్పు-మూడు పెద్ద చెంచాలు, సెనగపప్పు-రెండు పెద్ద చెంచాలు, ఆవాలు-అర టీ స్పూను, మినపప్పు-పెద్ద చెంచా, పసుపు-కొద్దిగా, కరివేపాకు-నాలుగు రెబ్బలు, ఎండు మిర్చి-మూడు, నూనె-తగినంత, ఉప్పు-రుచికి సరిపడా, ఇంగువ-చిటికెడు.



**తయారీ :** అన్నం (ఉడుకుతున్నప్పుడే ఒక చెంచా నూనె, చిటికెడు ఉప్పు కలిపి) పొడిగా వండి చల్లార్చాలి. అర టీ స్పూను నూనెలో చింత చిగురును పచ్చివాసన పోయేవరకు చిన్నమంటపై వేయించి పక్కనుంచాలి. అదే కడాయిలో నూనె వేసి ఎండుమిర్చి వేరుసెనగ గింజలు, సెనగపప్పు, మినపప్పు, ఆవాలు, కరివేపాకు పసుపు, ఇంగువ ఒక్కొకనకటిగా వేగనిచ్చిత తాలింపుని చిగురుతో పాటు అన్నంలో కలిపితే సరి.

## కొబ్బరి పచ్చడి..



**కావలసినవి :** చింతచిగురు- కప్పు, తాజా కొబ్బరి ముక్కలు-కప్పు, పసుపు-చిటికెడు, ఉప్పు-తగినత, పచ్చిమిర్చి-అయిదు, ఎండుమిర్చి-ఏడు, ఆవాలు-అరచెంచా, మినపప్పు-చెంచా, మెంతులు-కొద్దిగా, ఇంగువ-చిటికెడు, నూనె- మూడు చెంచాలు. **తాలింపు కోసం:** ఆవాలు, జీలకర్ర, మినపప్పు- చెంచా చొప్పున, కరివేపాకు- రెండు రెమ్మలు, ఎండుమిర్చి- ఒకటి.

**తయారీ :** బాణలిలో నూనె పోసి కాగాక చింత చిగురు, కొబ్బరి ముక్కలు, ఉప్పు, పచ్చిమిర్చి తప్ప మిగిలినవన్నీ వేసుకుని ఎర్రగా వేయించుకోవాలి. అవి చల్లారాక మిక్సీలో వేసి ఓసారి తిప్పాలి. ఈ మిశ్రమానికి మిగిలిన పదార్థాలు కూడా చేర్చి మెత్తగా రుబ్బు కోవాలి. దీనికి చివరగా తాలింపు వేస్తే పచ్చడి తయారవుతుంది. అన్నంలోకి ఈ పచ్చడి చాలా బాగుంటుంది.

## చిన్న చేపలతో ..

**కావలసినవి :** చిన్న చేపలు-అరకిలో, చింత చిగురు-పావు కప్పు, ఉప్పు-రుచికి సరిపడా, ధనియాలపొడి-చెంచా, పసుపు కొద్దిగా, కారం-మూడు చెంచాలు, టొమాటో- చిన్నది, ఉల్లి పాయలు-మూడు, పచ్చి మర్చి-నాలుగు, కరివేపాకు-రెండు రెబ్బలు.



**తయారీ :** ముందుగా చేపల్ని శుభ్రంగా కడిగి ఓ గిన్నెలోకి తీసుకోవాలి. ఇప్పుడు చింతాకుని చేత్తో పొడిలా నలిపి అందులోకి వేసుకోవాలి. ఆపై సన్నగా కోసి పెట్టుకున్న ఉల్లిపాయ, పచ్చిమర్చి ముక్కల్ని, ధనియాల పొడి, కారం, ఉప్పు, పసుపు అన్నీ సంగం చొప్పున అందులో వేసి కలిపి మూత పెట్టి ఓ గంట పక్కనుంచాలి. ఈలోగా పొయ్యి వెలిగించి బాణలీలో ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమర్చి వేయించాలి. అవి రంగు మారాక మిగిలిన ఉప్పు, పసుపు, కారం, ధనియాలపొడి వేసి మూతపెట్టేయాలి. కాస్త నూనె పైకి తేలాక కలిపి పెట్టుకున్న చేపల్ని కూడా వేసి గరిటె పెట్టకుండా గిన్నె పైకి ఎతినత కదపాలి. ఇలా చిన్న మంటమీద కాసూపు మగ్గనిచ్చాక నీళ్లు పోసుకోవాలి. అవన్నీ ఆవిరై కూర దగ్గర పడ్డాక కొంచెం కొత్తిమీర చల్లుకకుంటే సరి.

## మటన్ ..



**కావలసినవి :** చింత చిగురు-కప్పు, మటన్-అర కేజీ, ఉల్లిపాయలు-నాలుగు, పచ్చిమర్చి-ఐదు, ఉప్పు, కారం-రుచికి తగినంత, అల్లం వెల్లుల్లి పేస్ట్-పెద్ద చెంచా, పసుపు-చిటికెడు, ధనియాల పొడి, గరం మసాలా-రెండు పెద్ద చెంచాల చొప్పున, నూనె-కొద్దిగా, జీలకర్ర-చెంచా, బిర్యానీ ఆకులు-మూడు.

**తయారీ :** మటన్‌ని కడిగి పక్కన పెట్టుకోవాలి. తర్వాత చింత చిగురును శుభ్రం చేసుకుని చేతులతో నలిపి పొడి చేసుకోవాలి. ఇప్పుడు, ఉల్లి,పచ్చిమిర్చిలను సన్నగా కోసి పెట్టుకోవాలి. కుక్కర్‌లో కొద్దిగా నూనెపోసి కాగాక.. జీలకర్ర, బిర్యానీ ఆకులు, ఉల్లి, పచ్చిమర్చి ముక్కలు వేసి రంగు మారే వరకూ మగనగనివ్వాలి. ఆపై వెల్లుల్లి పేస్తుని చేర్చి పచినచవాసన పోయే వరకూ ఉంచి, తర్వాత మటన్ వేసి మూత పెట్టాలి.ఇది మగ్గాక ఉప్పు, కారం, పసుపుతో పాటు రెండు నిమిషాలాగి ధనియాలపొడి, గరం మసాలా, కొత్తిమీర తరుగు కూడా చల్లి మూత పెట్టాలి. ఇందులో నీళ్లు పోసి నూనె పైకి తేలే వరకూ మంట మధ్యస్థంగా ఉంచి అడుగంటకుండా తిప్పాలి. అప్పుడు కొన్ని నీళ్లు పోసి మూతకు విజిల్ పెట్టి ఆరు కూతలు వచ్చే వరకూ ఉడికించాలి. చల్లారాక ముక్క ఉడికిందో లేదో చూసిచ ఇంత చిగురు కలిపి మరో ఆరేడు నిమిషాలు సిమ్‌లో ఉంచి ఉడకనివ్వాలి. ఈ కూరను వేడి వేడి అన్నంలోకి తింటే భలే రుచిగా ఉంటుంది.

## చికెన్ ఫ్రై ..




**కావలసినవి :** బోన్‌లెస్ చికెన్-అరకేజీ, చింతచిగురు-ఒకటింపావు కప్పు, కొబ్బరి తురుము-రెండు చెంచాలు, అల్లంవెల్లుల్లి ముద్ద-చెంచా, ఉల్లిపాయలు-రెండు, పచ్చిమర్చి-మూడు, పసుపు-పావుచెంచా, కారం-రెండు చెంచాలు, ధనియాలపొడి-చెంచా, గరంమసాలా-అరచెంచా, ఉప్పు-తగినంత, నూనె-అరకప్పు, దాల్చినచెక్క-రెండు ముక్కలు, అవంగాలు-మూడు.

**తయారీ :** చింత చిగురును శుభ్రంగా కడిగి పెట్టుకోవాలి. స్టౌమీద కడాయి పెట్టి నూనె పోయాలి. అదికాగాక దాల్చినచెక్క, లవంగాలు వేసి వేయించుకోవాలి. అందులోనే ఉల్లిపాయముక్కలు, పచ్చిమిర్చి తరుగు వేయాలి. అవి బాగా వేగాక అల్లం వెల్లుల్లి ముద్ద,చికెన్ ముక్కలు వేసి బాగా కలిపి మూత పెట్టేయాలి. అయిదు నిమిషాల య్యాక పసుపు, కారం, తగినంత ఉప్పు, ధనియాలపొడి, కొబ్బరి తురుము, గరంమసాలా వేసి బాగా కలిపి మూత పెట్టాలి. చికెన్ పూర్తిగా ఉడికాక చింతచిగురు వేసి బాగా కలపాలి. ఇప్పుడు స్టౌవ్ సిమ్‌లో పెట్టి మధ్య మధ్య కలుపుతూ ఉంటే కాసేపటికి కూర పొడిపొడిగా అవుతుంది. అప్పుడు దింపేయాలి. □

## గ్లాసుల కోసం..

వంట చేసిన పాత్రల్నింటినీ సింకులో వేసి, డిష్ వాషర్‌తో తోమి శుభ్రం చేస్తాం. గ్లాసులు, బాటిళ్ల విషయానికొస్తే వాటిని తోమాల్సిన అవస రం ఉండదు. కేవలం నీళ్లతో శుభ్రం చేస్తే చాలు. అందుకోసం ప్రత్యేకంగా తయారుచేసిన పరికరమే గ్లాస్ రిన్సర్ పరికరం. దీన్ని సింకు పక్కనే అమర్చుకో వచ్చు. గుండ్రంగా, వెడల్పుగా ఉండే ఈ పరికరంపై గ్లాసును ఉంచి ఒత్తితే చాలు. నీళ్లు వేగంగా వచ్చి గ్లాసు లోపలి భాగాల్ని శుభ్రం చేస్తాయి. ఇది కేవలం గ్లాసుల కోసమే కాదు.. బాటిళ్లు, సీసాల మూతలు శుభ్రం చేయడానికీ ఉపయోగపడుతుంది. □



# 'ఎన్‌కెఆర్21' ఫెరోషియస్ పోస్టర్



నందమూరి కళ్యాణ్ రామ్ ఎన్‌కెఆర్21 మేకర్స్ ఆయన పుట్టిన రోజు సందర్భంగా బ్రాండ్ న్యూపోస్టర్‌ను లాంచ్ చేయడంతో స్పెషల్ ట్రీట్‌ను అందించారు. ఈ పోస్టర్‌లో కళ్యాణ్‌రామ్ ఫెరోషియస్ అవతార్‌లో కనిపించారు. తన పిడికిలి ఫైర్‌తో కుర్చీపై కూర్చున్న కళ్యాణ్‌రామ్ తన చుట్టూ గుండాలని ఇంటెన్స్‌గా చూస్తున్నట్లు పోస్టర్ పవర్‌ఫుల్‌గా ప్రెజెంట్ చేస్తోంది. స్టైలిష్ మేకోవర్ అయిన కళ్యాణ్ రామ్ వెరీ వైలెంట్‌గా కనిపిస్తున్నారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహిస్తున్న ఎన్‌కెఆర్21 చిత్రంలో నందమూరి కళ్యాణ్ రామ్ కొన్ని డేర్ డెవిల్ స్టంట్స్ చేయనున్నారు. నందమూరి హీరో పవర్ ఫుల్ పాత్రలో కనిపించనున్న ఈ సినిమాలో ఫైర్ యాక్షన్ ఎపిసోడ్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ముప్పా వెంకయ్య చౌదరి సమర్పణలో అశోక్ క్రియేషన్స్, ఎన్టీఆర్‌ఆర్ట్స్ బ్యానర్స్‌పై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు ఈ సినిమా నిర్మిస్తున్నాను. విజయశాంతి ఐపీఎస్ ఆఫీసర్‌గా డైనమిక్ క్యారెక్టర్‌ని పోషిస్తున్నారు. ఈ చిత్రంలో సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్ ప్రముఖ పాత్రల్లో కనిపించనున్నారు. సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. టాప్ టెక్నిషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు. రామ్ ప్రసాద్ డీవీపీగా పని చేస్తుండగా, అజనీష్ లోక్ నాథ్ మ్యూజిక్ అందిస్తు న్నారు. శ్రీకాంత్ విస్సా స్క్రీన్ ప్లే అందిస్తున్న ఈ చిత్రానికి తమ్మిరాజు ఎడిటర్. నటీనటులు: నందమూరి కళ్యాణ్ రామ్, విజయశాంతి, సోహైల్ ఖాన్,సాయి మంజ్రేకర్, శ్రీకాంత్ తదితరులు.

సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: ప్రదీప్ చిలుకూరి, నిర్మాతలు: అశోక్ వర్ధన్‌ముప్పా, సునీల్ బలుసు సంగీతం: అజనీష్ లోక్‌నాథ్ డీవోపీ: రామ్ ప్రసాద్ బ్యానర్స్: అశోక్ క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్, ఎడిటర్: తమ్మిరాజు, సమర్పణ: ముప్పా వెంకయ్య చౌదరి, స్క్రీన్ ప్లే: శ్రీకాంత్ విస్సా పీఆర్వో: వంశీ శేఖర్, వంశీ కాకా మార్కెటింగ్: ఫస్ట్‌షో తదితరులు.

# 'కల్కి 2898 ఎడి' గ్రేట్ సక్సెస్ ఇచ్చిన ఆడియన్‌కి థ్యాంక్స్

**విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్**

విజనరీ ఫిల్మ్ మేకర్ నాగ్ అశ్విన్ డైరెక్ట్ చేసిన సైన్స్‌ఫిక్షన్ ఎపిక్ మాగ్నం ఓపెన్ 'కల్కి 2898 ఎడి' ఈ విజువల్ వండర్‌లో ఇండియన్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్స్ అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, ప్రభాస్, దీపికా పదుకొణె లీడ్ రోల్స్‌లో నటించారు. వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత సి.అశ్వనీదత్ ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. మైథాలజీ - ఇన్స్‌స్పైర్డ్ సైన్స్‌ఫిక్షన్ విజువల్ వండర్ 'కల్కి 2898 ఎడి' జూన్ 27న గ్రాండ్‌గా విడుదలై ప్రపంచ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రేక్షకులని మహా అద్భుతంగా అలరించి, ఎపిక్ బ్లాక్‌బస్టర్ సక్సెస్‌ని అందుకొని, రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్స్‌తో హౌస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో డైరెక్టర్ నాగ్ అశ్విన్ శంకరపల్లిలోని కల్కిసెట్స్‌లో గ్రాండ్‌గా జరిగిన మీడియా ఇంటరాక్షన్‌లో 'కల్కి 2898ఎడి' విశేషాలని పంచుకున్నారు. మీడియా ఇంటరాక్షన్‌లో డైరెక్టర్ నాగ్ అశ్విన్ మాట్లాడూ, అందరూ మూవీ చూస్తున్నందుకు ఎంకరేజ్ చేస్తున్నందుకు, ఇంత గొప్ప సక్సెస్‌ని ఇచ్చినందుకు మా టీం, వైజయంతీ మూవీస్ తరపున థాంక్స్. ఇది హోల్ ఇండస్ట్రీ సక్సెగా భావిస్తున్నాను. ఎన్నో ప్రొడక్షన్స్, యాక్టర్స్, రైటర్స్, అప్ కమింగ్ డైరెక్టర్స్‌కి ఒక డోర్ ఓపెన్ అయ్యింది. అనంతరం ప్రశ్న జవాబుల సేషన్‌లో మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలు సమాధానం ఇచ్చారు. నాగ్ అశ్విన్ ఎపిక్ బ్లాక్ బస్టర్ సక్సెస్ ఇండియాన్ సినిమాకి ఇచ్చినందుకు ముందుగా కంగ్రాంట్స్.థాంక్ యూ సో మచ్.

**భారతం, భాగవతంలోని ఇన్సిడెంట్స్‌లో కల్కిలో అడాప్ట్ చేయాలనే ఆలోచన ఎలా వచ్చింది?**

తెలుగు సినిమా అంటే మనకి గుర్తుకొచ్చేది మాయాబజార్. మాయాబజార్ మహాభారతానికి ఒక అడాప్టేషన్. ఆ పర్టిక్యులర్ ఇన్సిడెంట్స్ మహాభారతంలో ఎక్కడా లేదు. అదొక క్రియేటివ్ ఫిక్షన్. అక్కడి నుంచే ఇన్స్పిరేషన్ వచ్చింది.

**ఇందులో శంభల ప్రజల టార్గెట్ ఏమిటి?** కాంప్లెక్స్, వరల్డ్‌లో ఒక బ్యాలెన్స్ తీసేసింది. శంభల టార్గెట్ మళ్లీ వరల్డ్‌లో ఒక బ్యాలెన్స్ తీసుకురావడం.

**రెండు పార్ట్స్‌గా చేయాలనే ఆలోచన ఎప్పుడు వచ్చింది? పార్ట్2 కోసం ఎంత టైం వెయిట్ చేయాలి?** ముందుగా ఒక్క సినిమాగానే ఈ కథను తెరకెక్కించాలనుకున్నా. కొన్నిషెడ్యూల్స్ షూటింగ్ పూర్తయిన తర్వాత ఇంత పెద్ద స్టోరీని ఒక్క భాగంలో చెప్పడం ఛాలెంజ్‌గా అనిపించింది. అప్పుడే పార్ట్‌లుగా చూపించాలనుకున్నా.



**మూడో సినిమాకే ఇంత పెద్ద హెవీ సబ్జెక్ట్ తీసుకోవడం రిస్క్ అనిపించలేదా?**

మా ప్రొడ్యూసర్స్ రిస్క్ తీసుకున్నారు. పార్ట్1లో ప్రభాస్ స్క్రీన్ టైం తక్కువుందనే అభిప్రాయాలు వచ్చాయి.

**పార్ట్2లో ఎలా వుండబోతుంది?**

కల్కి మ్యాసీవ్ సబ్జెక్ట్, వరల్డ్ బిల్డింగ్, చాలా క్యారెక్టర్స్ వుంటాయి. ఇవన్నీ చూపించాలి.

**ప్రభాస్‌ని క్లైమాక్స్‌లో కర్ణుడిగా రివిల్ చేశారు. పార్ట్ 2 నెగిటివ్‌గా చూపిస్తారా లేదా పాజిటివ్ గానా?**

కర్ణుడి పాత్ర పాజిటివ్‌గానే వుంటుంది. ఇండియాలో ఎక్కడ చూసిన ఆ క్యారెక్టర్‌ని లవ్ చేస్తారు. ఆయనకి కథకి క్యారెక్టర్‌కి జస్టిస్ చేయాలనే వుంటుంది.

**కల్కి పిల్లల్ని ఎక్కువ ఆ కట్టుకునేలా రూపొందించారనే భావన కలుగుతుంది?**

పిల్లలు మహాభారతం, మన ఒరిజినల్ హీరోస్‌కి సంబంధించిన విషయాలు తెలుసుకుంటారనే ఒక ఉద్దేశం అయితే వుంది. మనకి అద్భుతమైన స్టోరీలు ఉన్నాయి.

**ఈ సినిమా ప్రయాణంలో మీకు ఛాలెంజ్‌గా అనిపించిన అంశం ఏమిటి?** ఒక సినిమా నాలుగున్నరేళ్ల దాక పట్టుకొని ఉండాలంటే జడ్జ్మెంట్‌వుండాలి, 2019లో రాసిన సీన్ 2024లో ఎడిట్ చేస్తున్నప్పుడు అదేజడ్జెంట్ పెట్టుకోవడం కష్టమైన విషయం.

# స్ట్రీమింగ్‌కు 'ఆరంభం'

మోహన్ భగత్ లీడ్ రోల్‌లో నటించిన మైండ్ బెండింగ్ టైమ్ ట్రావెల్ థ్రిల్లర్ 'ఆరంభం' అజయ్ నాగ్‌వి దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఇప్పుడు అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రసారం అవుతోంది. టైమ్ ట్రావెల్, దెజా పై అంశాలను అద్భుతంగా బ్లెండ్ చేసిన ఈ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందిస్తోంది. భవానీ మీడియా ద్వారా అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ యూనిక్ ఎంటర్‌టైనర్ విడుదలైయింది. 'ఆరంభం' కథలోకి వస్తే, ఖైదీ నంబర్ 299 కాలా ఘటి జైలు నుండి ఎటువంటి ఆధారాలు లేకుండా తప్పించుకుంటాడు. ఈ మిస్టీరియస్ ఎస్కేప్ అధికారులను అయోమయానికి గురి చేస్తుంది. ఈ కేసును ఛేదించడానికి ఇద్దరు డిటెక్టివ్‌లు వస్తారు. వారి పరిశోధనలో ఆశ్చర్యపరిచే అంశాలు వెలుగులోకి వస్తాయి. టైమ్ ట్రావెల్, దెజావు కాన్సెప్ట్ బ్లెండ్ చేసి మైండ్ బెండింగ్ ఎలిమెంట్స్ థ్రిల్లర్ చేసే ఈ సినిమా ఆడియన్స్ మునుపెన్నడూ లేని అనుభూతిని ఇస్తోంది, ఆమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతున్న ఈ మైండ్ బెండింగ్ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్‌ని మిస్ అవ్వకండి.



తారాగణం: మోహన్‌భగత్, సుప్రీత్ సత్యనారాయణ, భూషణ్, రవీంద్రవిజయ్, లక్ష్మణ్‌మీసాల, బొడ్డెపల్లి అభిషేక్, సురభి ప్రభావతి, సిబ్బంది: దర్శకుడు: అజయ్ నాగ్‌వి, నిర్మాత: అభిషేక్ వి తిరుమలేష్, ప్రొడక్షన్ హౌస్: ఎవిటి ఎంటర్టైన్మెంట్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: వినయ్ రెడ్డి మామిడి, సీఈవో: ఉజ్వల్ బీఎం, డీవోపీ: దేవదీప్ గాంధీ కుండు, లైటింగ్ చీఫ్: రజత్ మన్వానీ, ఎడిటర్: ఆదిత్య తివారీ, ప్రీతం గాయత్రి, సంగీతదర్శకుడు: సింజిత్ యర్రమిల్లి, సౌండ్‌డిజైనర్, మాణిక్య ప్రభు సిఎస్, థీమ్ సాంగ్ కంపోజర్: బి ప్రదీప్ దత్తా, కాస్ట్యూమ్ డిజైనర్: హారికపొట్ట, విప్లవ్ నిషాదమ్(విప్లవ్ ఎడిట్ వర్క్స్) ప్రోమోలు, టీజర్ ట్రైలర్, డైలాగ్స్ : సందీప్ అంగడి, సాహిత్యం: స్వరూప్ గోలి, శ్రీకాంత్ అల్లపు, కిట్టు విస్సాప్రగడ, అభిజ్ఞరావు, మ్యూజిక్ సూపర్ వైజర్: కల్మీ,

# 'డబుల్ ఇస్మార్ట్' షూటింగ్ పూర్తి



ఉస్తాద్ రామ్ పోతినేని, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాధ్ బ్లాక్ బస్టర్ కాంబినేషన్‌లో వస్తున్న 'డబుల్ ఇస్మార్ట్' ఆగస్ట్ 15న ఇండిపెండెన్స్ డే కానుకగా విడుదలకు సిద్ధమవుతోంది. తాజాగా మేకర్స్ మాస్ సాంగ్ ఆఫ్ ది ఇయర్ స్టెప్పా మార్‌తో మ్యూజిక్ ప్రమోషన్లను ప్రారంభించారు. ఇది ఆడియో ప్రమోషలకు చార్ట్‌బస్టర్ స్టార్ట్, మేకర్స్ ఎప్పటికప్పుడు అప్‌డేట్‌లను అందజేయడం ద్వారా పబ్లీసిటీ దూకుడు పెంచారు. 'డబుల్ ఇస్మార్ట్' హైలీ యాంటిసిపేటెడ్ పాన్ - ఇండియన్ ప్రాజెక్ట్, మచ్ ఎవైటెడ్ ఇస్మార్ట్ శంకర్‌కి సీక్వెల్. పూరి కనెక్ట్స్ బ్యానర్‌లో పూరి జగన్నాధ్, ఛార్మీకౌర్ నిర్మించిన ఈ సినిమాలో సంజయ్ దత్ పవర్‌ఫుల్ పాత్రలో నటించగా, రామ్ సరసన కావ్యథాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. సామ్ కె నాయుడు, జియాని గియాన్నెలి సినిమాటోగ్రఫర్స్ కాగా, మణిశర్మ మ్యూజిక్ అందించారు. సినిమా షూటింగ్ మొత్తం పూర్తయింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి.

నటీనటులు: రామ్‌పోతినేని, సంజయ్‌దత్, కావ్యథాపర్, అలీ, గెటప్‌శ్రీను, తదితరులు.

సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: పూరి జగన్నాధ్ నిర్మాతలు: పూరి జగన్నాధ్ ఛార్మికౌర్ బ్యానర్: పూరి కనెక్ట్స్ సిఈవో: విష్ సంగీతం: మణిశర్మ సినిమాటోగ్రఫీ: సామ్‌కె నాయుడు, జియాని జియోన్నెలి స్టంట్ డైరెక్టర్: కేచ, రియల్ సతీష్ పీఆర్వో: వంశీ - శేఖర్ మార్కెటింగ్: హ్యాష్ ట్యాగ్ మీడియా.




# జులై 12న 'సారంగదరియా'

రాజా రవీంద్ర ప్రధాన పాత్రల్లో సాయిజా క్రియేషన్స్ పతాకంపై చల్లపల్లి చలపతిరావు దివ్య ఆశీస్సులతో ఉమాదేవి, శరత్‌చంద్ర నిర్మాతలుగా పద్మారావు అబ్బిశెట్టి (అలియాస్ పండు) దర్శకుడిగా పరిచయం అవుతున్న చిత్రం 'సారంగదరియా'. ఈ సినిమాను జులై 12న గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, లైజెండ్రీ సింగర్ కె.ఎస్ చిత్ర పాడిన 'అందుకోవా', 'నా కన్నులే', 'ఈ జీవితమంటే' అనే పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇక తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను హీరో నిఖిల్ చేతులు మీదుగా విడుదల చేయించారు. 'కులం అంటే రక్తం కాదు.. పుట్టుకతో రావడానికి మనం చేసే పనే కులం..' మందు, సిగరెట్, పేకాట, బెట్టింగ్‌ల కంటే పెద్ద వ్యసనం ఫెయిల్యూర్.. అది మనకు తెలియకుండానే మనం రాజీ పడి బతికేలా చేస్తుంది. నువ్వింతే.. ఇంతకు మించి ఏం చేయలేవని చెప్పి బాస్ అయి కూర్చుంటుంది'.. 'ఇక్కడ చెప్పిన పాఠాలకే పరీక్షలు పెడతాం.. కానీ జీవితం పరీక్షలు పెట్టి గుణపాఠాలు చెబుతుంది' అనే డైలాగ్స్ సినిమాలోని కథ, పాత్రల లోతుని చూపిస్తున్నాయి. ఇక ఈ ట్రైలర్ చూస్తుంటే ఫ్యామిలీ ఎమోషన్స్, మిడిల్ క్లాస్ కష్టాలను చూపించినట్టుగా అనిపిస్తోంది.

ఈ ట్రైలర్ రాజా రవీంద్ర నటనను చూస్తే అందరినీ కదిలించేలా ఉంది. ఓ మిడిల్ క్లాస్



ఫాదర్, గొప్ప ఉపాధ్యాయుడిగా కనిపించినట్టు అనిపిస్తోంది. ఈ ట్రైలర్‌లో బ్యాక్ గ్రౌండ్‌లో వినిపించే పాటలు, ఆర్ఆర్ చక్కగా ఉన్నాయి. వినయ్ కొట్టి రాసిన డైలాగ్స్ ఆలోంచింపజేసేలా ఉన్నాయి. జులై 12న ఈ చిత్రం థియేటర్లోకి రానుంది.

# 'గల్లీ గ్యాంగ్ స్టార్స్' 26న రిలీజ్

'క్లూ', 'మంచి కాఫీ లాంటి కథ' లాంటి షార్ట్ ఫిలిమ్స్‌లో నటించిన సంజయ్ శ్రీరాజ్‌ను హీరోగా పరిచయం చేస్తూ ప్రియ శ్రీనివాస్ హీరోయిన్‌గా పరిచయం చేస్తున్న సినిమా 'గల్లీ గ్యాంగ్‌స్టార్స్'. 'మే 16' అనే ప్రయోగాత్మక చిత్రాన్ని నిర్మించిన సంస్థ 'ఏబిడి ప్రొడక్షన్స్' మరో అడుగు ముందుకు



వేస్తూ 'గల్లీ గ్యాంగ్ స్టార్స్' అనే సినిమాతో ప్రజల ముందుకు వస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాలోని పాటలు 'ఆపిల్ మ్యూజిక్' 'స్పోటిఫై' 'ఆమెజాన్ మ్యూజిక్' 'స్పోటిఫై' 'ఆమెజాన్‌మ్యూజిక్' 'రిసోప్లేయర్' 'హంగమ' 'జియో సావన్' 'గాన' 'యుట్యూబ్ మ్యూజిక్' తదితర మాధ్యమాల్లో అందరిని అలరిస్తున్నాయి. ఈ చిత్రంలోని 'భోలో శంకరా' పాటకి విశేష ఆదరణ లభించింది. దర్శకులు ధర్మ మాట్లాడుతూ 'గల్లి గ్యాంగ్ స్టార్స్' అనే సినిమాని నెల్లూరులో షూట్ చెయ్యటం జరిగింది అని, ఈ సినిమా ఒక గల్లీలో నివసించే అనాథలు వాళ్లు ఎదుర్కొనే సంఘటనలు సమూహాం అని వివరించారు. ప్రొడ్యూసర్. డా. ఆరవేటి యశోవర్ధన్ మాట్లాడుతూ, ఈ సినిమా క్రైమ్ సినిమా క్రైమ్ డ్రామా చుట్టూ జరుగుతుంది. అని ఇందులోనాలుగు ముఖ్య పాత్రలు అనాథలు అని వాళ్ల జీవితాలు ఎలా ఎవరివల్ల మలుపు తిరుగుతుందో తెలుసుకోవాలి అంటే ఈ సినిమాచూడాలన్నారు.

# 'పైలం పిలగా' సోడు సోడు సాంగ్

టైటిల్‌తోనే అందరినీ ఆకర్షిస్తోన్న సెటైరికల్ ఫన్నీ ఎంటర్‌టైనర్ 'పైలం పిలగా'. వ్యవసాయం చేస్తే కడుపు నిండుతుంది కానీ కోట్లు కూడబెట్టలేమని బలంగా నమ్మిన ఓ యువకుడికి అనుకోకుండా సొంతూళ్లోనే కోట్ల రూపాయల బిజినెస్ చేసుకునే అవకాశం దొరుకుతుంది. కానీ పద్మవ్యూహం లాంటి మన బ్యూరోక్రసీ వలలో చిక్కుకొని ఎలాంటి అవస్థలు పడ్డాడు? చివరకు ఏం చేసాడు? తెలంగాణ నేపథ్యంలో సాగే ఈ హాస్యభరిత వ్యంగ చిత్రం 'పైలం పిలగా. 'పిల్లా పిలగాడు' వెబ్ సిరీస్ ఫేమ్ సాయి తేజ కల్వకోట, పుష్పా సినిమా ఫేమ్ పావని కరణం జంటగా నటించారు. నందమూరి బాలకృష్ణ, విక్టరీ వెంకటేష్ వంటి టాలీవుడ్, బాలీవుడ్ అగ్రనటుల తో సహా వందకుపైగా యాడ్ ఫిలిమ్స్‌కి దర్శకత్వం వహించిన ఆనంద్ గుర్రం దర్శకత్వంలో వస్తోన్న మొదటి చిత్రం పైలం పిలగా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమాలోని సోడు సోడు నొక్కమే నీ సోకు అనే పాటను డైరెక్టర్ శేఖర్ కమ్ముల రిలీజ్ చేశారు. ఎన్నో సెన్సెషనల్ సాంగ్స్ అందించిన యశ్వంత్ నాగ్, రామ్ మిర్యాల, ఆనంద్ గుర్రం కాంబినేషన్‌లో వస్తోన్న ఈ పాట గురించి డైరెక్టర్ శేఖర్ కమ్ముల మాట్లా డుతూ, మంచి సాహిత్యానికి మంచి ట్యూన్, మంచి ట్యూన్‌కి మంచి సాహిత్యం తోడైతే ఆ పాటలు ఎవర్‌గ్రీన్‌గా నిలిచిపోతాయి. అలాంటి మంచి పాటల్లో ఈ సోడు సోడు పాట కచ్చితంగా



ఉంటుందని ఆశిస్తున్నాను. పాటతో పాటు సినిమా కూడా విజయ వంతం కావాలని కోరుకుంటున్నా అని అన్నారు. ప్రొడ్యూసర్ రామకృష్ణ బొదుల మాట్లాడుతూ చిన్న సినిమాలు, కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలు, ఫీల్ గుడ్ సినిమాలు కూడా పెద్ద సక్సెస్ అవుతాయని నిరూపించిన డైరెక్టర్ శేఖర్‌కమ్ముల. వారిని చూసి ఇన్స్పైర్‌అయి ఎంతో మంది కొత్త ప్రొడ్యూసర్స్ విజయాన్ని అందుకున్నారు. కంటెంట్ ఓరియెంటెడ్ కాన్సెప్ట్ వచ్చిన మమ్మల్ని ప్రోత్సహిస్తున్న శేఖర్ కమ్ముల గారికి మా మొత్తం పైలం పిలగా టీం తరపున మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను అనితెలిపారు. హ్యాపీహార్స్ ఫిలిమ్స్ బ్యానర్‌పై రామకృష్ణ బొద్దుల, ఎస్‌కె శ్రీనివాస్ నిర్మించిన ఈ చిత్రంలో డబ్బింగ్ జానకి, చిత్రం శీను, మిర్చి కిరణ్ తదితరులు ఇతర పాత్రల్లో నటించారు. యశ్వంత్ నాగ్ ఆరు అద్భుతమైన పాటలతో మెలోడియస్ సంగీతాన్ని అందించారు.

# 'కుబేర' ఫస్ట్‌లుక్ అండ్ గ్లింప్ విడుదల

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ శేఖర్ కమ్ముల మోస్ట్ ఎవైటెడ్ మెథలాజికల్ పాన్ ఇండియన్ మూవీ 'కుబేర' ప్రేక్షకులను ఆకర్షించడానికి సిద్ధంగా వుంది. మేకర్స్ ఇప్పటికే ఈ ఇద్దరి సూపర్‌స్టార్‌ల క్యారెక్టర్స్‌ని పరిచయం చేస్తూ రిలీజ్ చేసిన గ్లింప్స్‌లకు ట్రెమం డెస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో నేషనల్ క్రష్ రష్మిక మందన్న కీలక పాత్ర పోషిస్తోంది. మేకర్స్ రష్మిక ఫస్ట్‌లుక్, క్యారెక్టర్ ఇంట్రడక్షన్ గ్లింప్స్‌ని రిలీవ్ చేశారు. ఆమె ఎక్స్‌ట్రార్డినరీ, డిఫరెంట్ అవతార్‌లో కనిపించి ప్రేక్షకులలో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఫస్ట్‌లుక్ థ్రిల్లింగ్‌గా, ఇంట్రెస్టింగ్‌గా ఉంది. ఆకట్టుకునే విజువల్స్‌తో, శేఖర్ కమ్ముల ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సోషల్ డ్రామాలో డిఫరెంట్ క్యారెక్టర్‌ని డిజైన్ చేశారు. గ్లింప్స్ వీడియోలో డబ్బుని తవ్వి తీసున్న రష్మిక క్యారెక్టర్‌ని ప్రజెంట్ చేసి క్యురియాసిటీని పెంచారు. దేవి శ్రీ ప్రసాద్ రాకింగ్ మ్యూజిక్ కట్టిపడేసింది. శేఖర్ కమ్ముల కుబేర నేషనల్ అవార్డ్ విన్నింగ్ స్టార్‌కాస్ట్‌తో రూపొందుతున్న మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియన్ చిత్రాలతో ఒకటి. జిమ్ సర్బ్ మరో ప్రముఖ పాత్రలో కనిపించనున్న ఈ హై బడ్జెట్ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా ఏకకాలంలో జరుగుతున్నాయి. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పి, అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్‌రావు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కుబేరపాన్ - ఇండియా మల్టీ లాంగ్వేజ్ మూవీ. తమిళం, తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో చిత్రీకరించారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతుంది.



# విద్యుత్ వాహనాలు, లిథియం బ్యాటరీల తయారీ పరిశ్రమలకు ప్రోత్సాహం

## ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యుత్ వాహనాలు, లిథియం బ్యాటరీల తయారీ పరిశ్రమలకు ప్రభుత్వ పాలసీ ప్రకారం ప్రోత్సాహకాలు, మౌలిక సదుపాయాల కల్పనలో ఎటువంటి అవాంతరాలు లేకుండా చూస్తామని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. ఇవి వాహనాల ఉత్పత్తి కేంద్రంగా రాష్ట్ర అగ్రస్థానంలో నిలిచేలా కృషి చేస్తామని అన్నారు. శనివారం గోల్డ్‌స్టోన్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఈటో ఎలక్ట్రిక్ త్రిచక్ర వాహనాల సంస్థ ప్రతినిధులకు హామి ఇచ్చారు. యేటా పదివేల యూనిట్ల తయారీ సామర్థ్యంతో ఈటో ఆటో ఎలక్ట్రిక్ సంస్థ జడ్చర్ల వద్ద ఏర్పాటు చేసిన పరిశ్రమను మరింత విస్తరించాలని మంత్రి సూచించారు. ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ పెరుగుతు న్నందున విదేశీ పెట్టుబడులను తీసుకురావాలని మంత్రి సూచించారు. దీనికి ప్రభుత్వం తరుపున అన్ని రకాలుగా సహకరిస్తామన్నారు. మహిళా ఆటోడ్రైవర్లను ప్రోత్సహించేందుకు ఈటో సంస్థ చేపట్టిన కార్యక్రమాన్ని శ్రీధర్‌బాబు ప్రశంసించారు. హైదరాబాద్ జిల్లా కేంద్రంలో మహిళలకు డ్రైవింగ్‌లో శిక్షణ ఇవ్వడం ద్వారా వారు సొంతంగా ఉపాధి పొందేలా తీర్చిదిద్దాలని కోరారు. ప్రభుత్వానికి తగిన సూచనలు చేస్తే ప్రోత్సాహకాలపై విధాన నిర్ణయం ప్రకటిస్తామన్నారు.

# ఘనంగా డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

## దేశ సమైక్యత కోసం ప్రాణత్యాగం చేసిన దేశభక్తుడు:ఎంపి డా.కె.లక్ష్మణ్

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** దేశ సమైక్యత కోసంనప్రాణ త్యాగం చేసిన గొప్ప దేశ భక్తుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ అని రాజ్యసభ సభ్యులు, బిజెపి మోర్చా జాతీయ అధ్యక్షులు డా.కె.లక్ష్మణ్ అన్నారు. శనివారం పార్టీ కార్యాయలంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గుజ్జుల ప్రమేందర్‌రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి జయశ్రీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.లక్ష్మణ్ మాట్లాడుతూ ఏపి, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు భేటి అవ్వడంపై మంచిపరిణామం అన్నారు. రెండు రాష్ట్రాల సిఎంలు విభజన సమస్యలను సానుకూల వాతావరణంలో పరిష్కరించుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి ప్రధాని మోడి కట్టుబడి ఉనా్రన్నారు. టిటిడి పవిత్రతను కాపాడాలన్నారు. దేశ సమైక్యత, సమగ్రత కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుడు, మహోన్నత దేశ భక్తులు డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ అన్నారు. ఆ మహనీయుడి జయంతిని పురస్కరించుకుంటూ బిజెపి దేశ వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు చేస్తుందన్నారు. ఆర్టికల్ 370రద్దు తరువాత ప్రధాని మోడి తొలిసారిగా కశ్మీర్‌లో దళితులు, వెనుకబడిన వర్గాల ప్రజలకు రిజర్వేషన్లు కల్పించేలా కృషి చేశారన్నారు. భారతీయ జనతాపార్టీ కేవలం మతపరమైన రిజర్వేషన్లు వ్యతిరేకిస్తుందన్నారు. డా.శ్యాంప్రసాద్ ముఖర్జీ జ్ఞాపకార్థం దేశవ్యాప్తంగా పర్యావరణాన్ని పరిరక్షించుకుని, భావితరాలకు ఆరోగ్యవంతమైన సమాజాన్ని అందించేలా బిజెపికి చెందిన ప్రతి కార్యకర్త తమ తల్లిపేరుతో మొక్కలు నాటే కార్యక్రమంలో పెద్ద ఎత్తున్న పాల్గొంటున్నారన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కొండాదేవయ్యపటేల్, రాజు, వెంకన్న తదితరులు

# ముస్నూరుకాపులకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

## రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మున్నూరుకాపు నేతలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ కోరారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 24శాతం జనాభా ఉన్న మున్నూరుకాపులకు చట్టసభల్లో తగిన ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మంత్రి వర్గ విస్తరణలో రెండు మంత్రిపదవులను తమ సామాజిక వర్గానికి కేటాయించాలన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, మున్నూరుకాపు కార్పొరేషన్‌కు 2వేలకోట్లు కేటాయించాలన్నారు. అంతేకాకుండా కోకాపేట్ ఆత్మగౌరవ భవనానికి మరో 20కోట్లు మంజూరు చేయాలన్నారు. మున్నూరుకాపు బాలబాలికల కోసం ప్రతిజిల్లా కేంద్రంలో రెండెకరాల భూమి, భవన నిర్మాణం కోసం 3కోట్లు ఇవ్వాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బిసిలకు 50శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఈమేరకు త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, శ్రీధర్‌బాబు, సీతక్కలను కలిసి వినతిపత్రం సమర్పిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయకోటి రాజు, కార్యదర్శి వాసాల వెంకన్న, గ్రేటర్ యూత్ అధ్యక్షులు దేశెట్టి శివ, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# మొదటిరోజు కామన్ పిజి ఎంట్రన్స్ పరీక్షలకు 87 శాతం హాజరు

## 16 వరకు కొనసాగనున్న పరీక్షలు

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 7 సాంప్రదాయక డిగ్రీ కోర్సులను అందిస్తున్న యూనివర్సిటీలతోపాటు సాంకేతిక కోర్సులను అందిస్తున్న జేఎన్‌టీయూలోనూ పీజీ, పీజీ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్-2024 పరీక్షలు శనివారం నుంచి ప్రారంభమ య్యాయి. ఈ నెల 16 వరకు కొనసాగనున్నాయి. మొదటి రోజు పరీక్షలకి 87.17 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి రోజు పరీక్షలకి 7416 మందికి కేటాయించగా వారిలో 6465 మంది హాజరయ్యారు. కేటాయించిన వారిలో 87.17 శాతం మంది పరీక్షలకి హాజరయ్యారు. పరీక్షలను మూడు సెషన్లలో నిర్వహించనున్నారు. ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటలకు ఒక సెషన్, రెండో సెషన్ మధ్యాహ్నం 1 గంటల నుంచి 2.30 గంటల వరకు.. మూడో సెషన్ సాయంత్రం 4.30 గంటల నుంచి 6 గంటల వరకు మూడు సెషన్‌లలో నిర్వహిస్తారు. సీపీజీఈటీ-2024ని ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహిస్తోంది. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, మహాత్మాగాంధీ, శాతవాహన, పాలమూరు, తెలంగాణ, తెలంగాణ మహిళా విశ్వ విద్యాలయం, జేఎన్‌టీయూలోని పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీని నిర్వహిస్తున్నారు. 47 పీజీ కోర్సులతోపాటు 4 ఇంటిగ్రేటెడ్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీ-2024ను నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని 294 కాలేజీల్లో సుమారు 47000 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

# తెలంగాణ ప్రయోజనాల విషయంలో రాజీపడితే ఊరుకోం

## తెలుగు రాష్ట్రాల సిఎంల భేటీని స్వాగతిస్తున్నాం

## బిజెపి శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీపడితే ఊరుకోమని బిజెపి శాసనసభ పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. విభజన పరిష్కారం కోసంనరెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటిని స్వాగతిస్తున్నామన్నారు. విభజన సమస్యల పరిష్కారం కోసం కేంద్రం సానుకూలంగా ఉందన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెడితే చూసు ఊరుకోమన్నారు.
ఎమ్మెల్యే దానం సభ్య త్వాన్ని రద్దు చేయకపోతే ప్రజాస్వామ్యంపై ప్రజలకు నమ్మకం పోతుందని అన్నారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ విషయంలో పిటిషన్ తీసుకోకుండా స్పీకర్ వ్యవహరిస్తున్నాడన్నారు. అసెంబ్లీ కార్యాలయానికి ఎన్ని సార్లు వెళ్లినా కనిపించడం లేదన్నారు. స్పీకర్‌కు రిజిస్ట్రర్ పోస్టులో పంపిస్తే, ఆ లేఖలు తిరిగి వస్తున్నాయని అన్నారు. ఈ విషయంలో ఇప్పటికే హైకోర్టు కేసులు ఉందని, అవసరం అయితే సుప్రింకోర్టును ఆశ్రయిస్తామన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్ల వైఫల్యం చెందిందన్నారు. సర్కారు పెద్దలు, వివిధ టాక్సుల పేరుతో అవినీతి అక్రమాలకు పాల్పడితే వాస్తవాలతో సహా బయట ఎట్టామని, ప్రధానంగా సివిల్ సప్లై శాఖలో జరిగిన అవినీతిపై కేంద్రానికి నివేదిక ఇచ్చినట్లు త్వరలోనే విచారణ జరుగుతుందన్నారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ సర్కార్ ఎన్నికలు నిర్వహించేందుకు వెనకాడుతుందన్నారు. పంచాయతీలలో ప్రత్యేకాధికారుల పాలన ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ద అన్నారు. పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకుండా తాత్సారం చేసుకున్న కాంగ్రెస్ పార్టీకి తమది ప్రజాపాలన అని చెప్పుకోవడానికి సిగ్గుండాలని ఎద్దేవా చేశారు. ప్రత్యక్ష ప్రజాసామ్యానికి ప్రతీకలైన పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలన్నారు.
ప్రజాపాలన అని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పాలనలో ఏడు నెలలుగా పంచాయతీలకు నిధులు లేవు, పంచాయతీ సిబ్బందికి వేతనాలు లేవు అన్నారు. గత్యంతరం లేక వారు కుటుంబం జీవనం కోసం కూలీ పనులకు వెళ్తున్నారన్నారు. దీంతో గ్రామాలలో పారిశుధ్య పరిస్థితి అధ్వాన్నంగా మారిందన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని పంచాయతీలలో పరిస్థితి అధ్వాన్నంగా మారిందన్నారు. ఔట్‌సోర్సింగ్ గ్రామ కార్యదర్శులకు ఆరు నెలలుగా జీతాలు లేవు అన్నారు. బి టాక్సు ఇస్తలేరని సర్పంచ్‌ల బిల్లులు ఆపుతున్నారా అంటూ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు.
గ్రామపంచాయతీలలో సర్కారు రూ.3లక్షల నుంచి రూ.కోటి రూపాయల వరకు పెండింగ్ బిల్లులు ఉన్నాయని, తక్షణమే వాటిని విడుదల చేయాలన్నారు. పదిశాతం కమిషన్ ఇవ్వడం లేదనే కారణంగా బిల్లులు ఆపారా అంటూ ప్రశ్నించారు. సర్కారు పెద్దలకు ఆర్ టాక్సు, బి టాక్సు మీద ఉన్న శ్రద్ద రాష్ట్ర ప్రజల మీద లేదన్నారు. మంత్రులకు వందల కోట్లు ఇవ్వడానికి నిధులు ఉంటాయే తప్పితే కనీసం పారిశుధ్య కార్మికులకు జీతాలు ఇవ్వడానికి చేతులు రావడం లేదా అన్నారు.
మరోవైపు సంక్షేమ కార్యక్రమాలకు నిధులు ఇవ్వలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# జ్ఞానపీఠమంత కవి ఆచార్య కొలకలూరి

## 'సాహితీ సప్తాహం'లో డా. కోయి కోటేశ్వరరావు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 6, ప్రభాతవార్త:** జ్ఞానపీఠమంత కవి ఆచార్య కొలకలూరి ఇనాక్ అని సిటీ కళాశాల ఆంధ్రాచార్యులు, శాఖాధ్యక్షుడు డాక్టర్ కోయి కోటేశ్వరరావు అన్నారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్, ప్రఖ్యాత సాహితీవేత్త ఆచార్య కొలకలూరి ఇనాక్ రచించిన భిన్న సాహితీ ప్రక్రియల పై వారం రోజుల పాటు జరిగే 'సాహితీ సమాలోచన సప్తాహం' కార్యక్రమంలో భాగంగా శనివారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్. జనార్దనమూర్తి అధ్యక్షతన ఐదవ రోజు ఆచార్య ఇనాక్ 'సాహిత్య విమర్శనం'పై కోయికోటేశ్వరరావు కీలక ప్రసంగం చేశారు. ఆచార్య ఇనాక్ సాహిత్యం బహుముఖీన సాహిత్యం అని, ప్రతి ఒక్కరు ఆయన సాహిత్యాన్ని అధ్యయనం చేయాలన్నారు. ఏ తెలుగు కవికి దక్కని అరుదైన గౌరవం ఆచార్య ఇనాక్‌కు దక్కడం గర్వకారణమని, ఆయన రచించిన ముని వాహనుడు, తలలేనినోడు రచనలు చరిత్రలో ఉన్నంతకాలం నిలిచి ఉంటాయన్నారు. ఆచార్య ఇనాక్‌ను సత్కరించడమంటే తెలుగు సాహిత్యాన్ని గౌరవించడమేనని అన్నారు. పద్మశ్రీ, మూర్తిదేవి, జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్న ఆచార్య కొలకలూరి ఇనాక్ మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవడంతో పాటు ఇంకా రచనలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విమలసాహితీ సమితి అధినేత, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ జల్ది విద్యాధరరావు, ప్రముఖ కవి పెద్దూరి వెంకటదాసు తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న సిటీ కళాశాల ఆంధ్రాచార్యులు, శాఖాధ్యక్షుడు డాక్టర్ కోయి కోటేశ్వరరావు, చిత్రంలో ఆచార్య కొలకలూరి ఇనాక్, కళావిఎస్.జనార్దనమూర్తి, జల్ది విద్యాధరరావు

# విదేశీ ఉద్యోగాల పేరిట నకిలీ వీసాలు, తప్పుడు పత్రాలు తయారుచేసే సంస్థలపై జాగ్రత్త

## నిరుద్యోగులకు సిసిఎస్ డిసిపి శ్వేత హెచ్చరిక

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** అమెరికా సహ పలు విదేశాలో ఉన్నత ఉద్యోగాలు పొంది జీవితంలో స్థిరపడతామని భావించే నిరుద్యోగుల విషయంలో నగరానికి చెందిన పలు కన్సల్టెన్సీ సంస్థలు అనేక అక్రమాలకు పాల్పడుతున్నాయని, ఈ విషయంలో నిరుద్యోగులు మరింత జాగ్రత్తగా వుండాలని సిసిఎస్ డిసిపి (సిట్ అండ్ క్రైం) శ్వేత కోరారు. ఇప్పటికే అనేక మంది నిరుద్యోగులు కోట్లాది రూపాయలను పోగొట్టుకోవడంతో పాటు విలువైన తమ సమయాన్ని వృధా చేసుకున్నారని, ఈ తరహా ఘటనలపై అనేక కేసులను నమోదు చేసుకున్న సిటీ పోలీసులు పలువురు నిందితులను అరెస్టు చేశారని ఆమె తెలిపారు. ఈ మేరకు శనివారం డిసిపి శ్వేత ఒక ప్రకట న విడుదల చేశారు. నగరంలో పలు కన్సల్టెన్సీలు నిరుద్యోగులను మోసం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని ఆమె తెలిపారు. విదేశాల్లో జాబ్ వీసాలు ఇప్పిస్తామని, ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మిస్తూ మంచి నైపుణ్యం కలిగిన యువకులను నియమించుకుంటున్న కన్సల్టెన్సీలు నిరుద్యోగులను తెలివిగా మోసం చేస్తున్నాయని ఆమె తెలిపారు.
ఈ క్రమంలోనే నకిలీ జాబ్ ఆఫర్ లెటర్లతో పాటు స్కాలర్ షిప్ లెటర్లు, స్పాన్సర్‌షిప్ లెటర్లు తయారు చేసుకుంటూ నిరుద్యోగుల నుంచి కోట్లాది రూపాయలను దండుకుంటున్నాయని డిసిపి శ్వేత తెలిపారు. ఇందుకోసం డిజిటల్ అడ్వర్‌టైజ్‌మెంట్ ప్లాట్‌ఫారలను వాడుకుంటున్నాయని, విదేశాల్లో తమకు కార్యాలయాలు వున్నాయని నమ్మిస్తున్నాయని ఆమె వెల్లడించారు. ఇలాంటి ఓ గోల్‌మాల్ సంస్థ రియాన్ వీసాస్ అండ్ ఇమ్మిగ్రేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఉద్యోగం చేసిన మాదాసు కుమార్ ఉదంతాన్ని డిసిపి ఉదహరించారు. యుకె, మాల్టా, కెనడా దేశాలలో జాబ్ వీసాలు ఇప్పిస్తానని వంద మందిని నమ్మించి 7.60 కోట్ల రూపాయలను వసూలు చేసి, వారిని నిండా ముంచాడని తెలిపారు. వారికి నకిలీ పత్రాలు ఇచ్చి విదేశాలకు పంపాడని, వారు ఇవి నిజమని నమ్మి ఆయా దేశాలకు వెళ్లి తాము మోసపోయామని తెలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారని డిసిపి తెలిపారు. దీనిపై రియాన్ వీసాస్ సంస్థపై కేసు నమోదు చేసి మాదాసు కుమార్ సహా ఇతరులను అరెస్టు చేశామని ఆమె తెలిపారు. ఇలాంటిదే సోమాజిగూడ లో గల హెక్సన్ మైగ్రేషన్ కన్సల్టెన్సీ, హిమాయత్‌నగర్‌లోని కెరీర్ సొల్యూషన్స్, రే సెవెన్ ఎడ్యుకేషన్ అండ్ ఇమిగ్రేషన్, హోస్ట్ స్టోన్ కెరీర్ కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్, గ్లోబల్ వీసా హెల్ప్ ప్రైవేట్ లిమిటెడ్, సాఫ్ట్ టెక్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థలపైనా కేసులు నమోదు చేశామని, ఈ రెండు కంపెనీలు కూడా అనేక మందిని మోసం చేశాయని, వీటి ప్రతినిధులను కూడా అరెస్టు చేశామని ఆమె తెలిపారు. విదేశాలకు ఉద్యోగాల కోసం వెళ్లాలనుకునే వారు అన్ని విషయాలను ముందుగానే తెలుసుకోవాలని, కన్సల్టెన్సీలను గుడ్డిగా నమ్మవద్దని ఆమె కోరారు. కన్సల్టెన్సీలు ఇచ్చే హామీలు, లేఖలు, జాబ్ లెటర్లు, వీసాలు ఇలా అన్నింటిని ఒకటికి పదిమార్లు పరిశీలన చేసుకున్నాకే డబ్బులు చెల్లించాలని, ఆయా దేశాలకు వెళ్లాలని ఆమె కోరారు.

# నేటి నుంచి గోల్కొండ బోనాలు జాతర

## ఆగస్టు 4 దాకా ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** నగరంలోని గోల్కొండ కోటలో గల ప్రసిద్ద జగదాంబ అమ్మవారి బోనాల వేడుకలు ఆదివారం నుంచి మొదలుకానున్నాయి. ఈ సందర్భంగా గోల్కొండ పరిధిలో గల పలు మార్గాలలో ఆదివారం నుంచి వచ్చే ఆగస్టు నెల నాలుగవ తేదీ వరకు ఉదయం ఎనిమిది గంటల నుంచి 11 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ సిటీ ట్రాఫిక్ చీఫ్ విశ్వప్రసాద్ శనివారం ఆదేశాలు జారీ చేశారు. గోల్కొండ కోటలో అమ్మవారి దేవాలయంలో మొదటి పూజ ఆదివారం జరగనుండగా రెండవ పూజ ఈ నెల 11వ తేదీన, మూడవ పూజ ఈనె 14వ తేదీన, నాలుగవ పూజ ఇదే నెల 18వ తేదీన, ఐదవ పూజ ఇదే నెల 21వ తేదీన, ఆర వ పూజ ఈనెల 25వ తేదీన, ఏడవ పూజ ఈనెల 28వ తేదీన ఎనిమిదవ పూజ ఆగస్టు ఒకటవ తేదీన, తొమ్మిదవ పూజ ఆగస్టు నాలుగవ తేదీన జరగనున్నాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాందేవ్‌గూడ నుంచి మక్కయ్ దర్వాజ మీదుగా గోల్కొండ కోట వరకు, లంగర్ హౌజ్ నుంచి ఫతే దర్వాజ మీదుగా గోల్కొండ కో ట వరకు, షేక్‌పేట్ నాలా నుంచి బంజారా దర్వాజ మీదుగా గోల్కొండ కోట వరకు గల మార్గాలలో ఉదయం ఎనిమిది గంటల నుంచి 11 గంటల వరకు భక్తుల రద్దీ ఎక్కువగా వుంటాయని, ఈ నేపథ్యంలో ఆ సమయంలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమయంలో ఈ మార్గాలలో ప్రయాణించే సాధారణ వాహనదారులు వేరే మార్గాలను ఎంచుకోవాలని ఆయన కోరారు.

### భక్తులు, సందర్శకుల కోసం పార్కింగ్ కేంద్రాలు

ఇదిలావుండగా గోల్కొండ కోటలో గల జగదాంబ అమ్మవారి బోనాల ఉత్సవాలకు వచ్చే భక్తులు, సందర్శకుల కోసం సిటీ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకంగా పార్కింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటి వివరాలు ఇలావున్నాయి. రాందేవ్‌గూడ నుంచి మక్కయ్ దర్వాజ మీదుగా గోల్కొండ కోట వరకు వచ్చే భక్తులు తమ వాహనాలను ఎటిసి కేంద్రం (మిలటరీ గ్రౌండ్) వద్ద నిలపాల్సి వుంటుంది. లంగర్ హౌజ్ నుంచి ఫతే దర్వాజ మీదుగా గోల్కొండ కోట వరకు వచ్చే భక్తులు తమ వాహనాలను రా ందేవ్‌గూడ వద్ద గల ఎటిసి కేంద్రం (మిలటరీ గ్రౌండ్) వద్ద నిలపాల్సి వుంటుంది.
ఈ మార్గంలో వచ్చే టూ, త్రి వీలర్లను అనుమతిస్తారు. షేక్‌పేట్ నాలా నుంచి బంజారా దర్వాజ మీదుగా గోల్కొండ కోట వరకు భక్తులు తమ టూ వీలర్లను వాహనాలను ఇదే ప్రాంతంలోని గోల్ఫ్ కోర్టులో, త్రి, ఫోర్ వీలర్లను డెక్కన్ పార్క్‌లో నిల పాల్సి వుంటుంది. కాగా భక్తులతో పాటు వేడు కలు చూసేందుకు వచ్చే వారు తమ వాహనాలను పోలీసులు సూచించిన ప్రాంతాలలోనే నిలపాలని సిటీ ట్రాఫిక్ చీఫ్ విశ్వప్రసాద్ కోరారు. ఇష్టానుసారం వాహనాలను పార్కింగ్ చేసి వాహనదారులతో పాటు భక్తులకు ఇబ్బందులు కలిగించవద్దని ఆయన కోరారు. ట్రాఫిక్‌కు సంబంధించి సమస్యలు తలెత్తితే 9010203626 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు.

# నారాయణలో అధ్యాపకులుగా ఐఐటీయన్లు

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** విద్యా రంగంలో చోటు చేసుకుంటున్న మార్పులకి అనుగుణంగా రేపటితరం విద్యార్థులకి నాణ్యమైన విద్యను అందించేందుకు నారాయణ విద్యా సంస్థలు నడుంకట్టింది. విద్యార్థులకి అర్థవంతంగా విశ్లేషణాత్మకంగా బోధించే ఉపాధ్యాయులను, అధ్యాపకుల కొరతను దృష్టిలో ఉంచుకొని ప్రఖ్యాత విద్యాసంస్థలైన ఐఐటీ, ఎన్ఐటీల్లో బీటెక్, ఎంటెక్, ఎంఎస్సీ పూర్తి చేసిన 180 మంది ప్రతిభావంతులైన అభ్యర్థులను క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ద్వారా ఎంపిక చేసింది నారాయణ. నారాయణాస్ నవతరం పేరు మీద ప్రత్యేకంగా రిక్రూట్‌మెంట్ ప్రక్రియను చేపట్టింది. విద్యార్థులను తమ లక్ష్యాల వైపు నడిపించడంలో అధ్యాపకుల పాత్ర ఎంతో ముఖ్యమైనది.
అలాగే ప్రతి అంశంపై విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మక మరియు జీవితకాల అభ్యాసాన్ని పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైంది. వివిధదశల్లో వివిధ ప్రక్రియల ద్వారా రేపటితరం అధ్యాపకులను తయారు చేయడం నారాయణలో నిరంతర ప్రక్రియగా కొనసాగుతోంది. అన్ని ఎంట్రన్స్‌లలో అత్యంత కీలకమైన మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ మరియు బయాలజీ సబ్జెక్టులకి సంబంధించిన 180కి పైగా ట్రైనీ ఫ్యాకల్టీ అభ్యర్థులను నారాయణ రిక్రూట్‌మెంట్ ప్రోగ్రామ్ ద్వారా నియమించుకుంది. ప్రతిభావంతులైన నవతరం అభ్యర్థులను ప్రోత్సహించేందుకు నారాయణ విద్యా సంస్థ చొరవ తీసుకుందని నారాయణ విద్యా సంస్థ సీఈవో పునీత్ కొత్తప పేర్కొన్నారు. వీరి కోసం ప్రత్యేకంగా ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ను నిర్వహించినట్టు తెలిపారు. ఈ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ అభ్యర్థుల్లో సమర్థవంతమైన నాయకత్వ లక్షణాలు మరియు స్ఫూర్తిదాయకమైన వ్యక్తిత్వం పెంపొందిస్తాయి అనటంలో ఎలాంటి సందేహం లేదన్నారు. అలాగే నారాయణ విద్యాసంస్థల డైరక్టర్ డాక్టర్ పి సింధూర నారాయణ మాట్లాడుతూ నారాయణ విజన్‌కి ఈ కార్యక్రమం అద్దంపడుతోందన్నారు. రాబోయే కాలంలోని అవసరాలను ముందే గుర్తించి నేటి నుంచే వనరులను సమకూర్చుకోవడం నారాయణ ముందు చూపుకు నిదర్శనమన్నారు. మరో డైరక్టర్ శరణి నారాయణ మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయులు తప్పనిసరిగా కలిగి ఉండవలసిన ముఖ్య లక్షణాలను గురించి వివరించారు. నారాయణ పని వాతావరణంలో ఉండే వివిధ అంతర్భాగాలను గురించి తెలిపారు. అలాగే జైపూర్‌లోని కోచింగ్ సెంటర్‌ల చీఫ్ అకడమిక్ ఆఫీసర్ ఆశిష్ అరోరా మాట్లాడుతూ రాబోయే తరాలను విజయంవైపు నడిపించాల్సిన బాధ్యత సెలక్ట్ అయిన అభ్యర్థులపై ఉందన్నారు. చీఫ్ అకడమిక్ హెడ్ ప్రమీల మాట్లాడుతూ 180 మంది ట్రైనీలను నియమించుకున్నందుకు హెచ్ఆర్ బృందాన్ని అభినందించారు. అలాగే నారాయణ గ్రూప్ విజయాల గురించి ప్రసంగించారు. వేదవతి సాఫ్ట్ స్కిల్ ట్రైనింగ్ మరియు సైకాలజీ గురించి ప్రసంగించారు. హెచ్ఆర్ విభాగాధిపతి రమేష్ హెచ్ఆర్ విధానాలపై విలువైన సమాచారాన్ని పంచుకున్నారు. రాబోయే 90 రోజుల్లో ట్రైనీ ఫ్యాకల్టీ అభ్యర్థులను తరగతి గది శిక్షణా కార్యక్రమాన్ని ఇవ్వబోతున్నట్టు ఈ ట్రైనింగ్‌లో నారాయణ రీసెర్చ్ ఓరియంటెడ్ ప్రోగ్రామ్‌లకు అనుగుణంగా బోధన, మైక్రోషెడ్యూల్ రూపకల్పన, స్టడీ మెటీరియల్ తయారు చేయడం, ప్రశ్నాపత్రాల రూపకల్పన వంటి అంశాలపై అవగాహన కల్పించడంతోపాటు సమర్థవంతమైన శిక్షణ అందించే అధ్యాపకుడిగా మార్చడమే నారాయణ విద్యా సంస్థల ధ్యేయమన్నారు. అనంతరం నారాయణ బ్రాంచీల్లో క్లాస్‌రూమ్ శిక్షణపై అవగాహన కల్పించడానికి 6 నెలలపాటు బ్రాంచీలకు పంపుతామని తెలిపారు. ఇది నారాయణలో నిరంతర ప్రక్రియగా కొనసాగుతోందని చెప్పారు. ఈ సందర్భంగా సెలెక్ట్ అయిన అభ్యర్థులను ప్రత్యేకంగా అభినందించారు.




# నిరుద్యోగుల డిమాండ్లపై సిఎం రేవంత్‌రెడ్డి చర్చించాలి

## ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** నిరుద్యోగ డిమాండ్లపై సిఎం రేవంత్‌రెడ్డి చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని బిసిసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం విద్యానగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిమాండ్ల పరిష్కారానికి నిరుద్యగులు చేస్తున్న ఉద్యమాన్ని వక్రీకరించి ఎదురుదాడి దిగడం సమంజసం కాదన్నారు. ప్రజాసమస్యలపై ఉద్యమం చేసే హక్కు ప్రతిరాజకీయ పార్టీకి, ప్రజాసంఘానికి ఉందని, రాజకీయ పార్టీలు -ప్రజాసంఘాలు ప్రజలన న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాడికి ఉన్నాయని తప్పా ప్రభుత్వానికి బాకా కట్టడానికి కాదన్నారు. ముఖ్యంగా గ్రూప్1 సర్వీస్ కింద 503 పోస్టులను ప్రకటించారని కానీ డైరెక్ట్ రిక్రూట్‌కోటా పోస్టులు కరెక్ట్‌గా లెక్కిస్తే 1600వరకు పోస్టులు ఉంటాయన్నారు. అలాగే గ్రూప్2లో 2200లకుపైగా పోస్టులకు ఖాళీగా ఉంటే కేవలం 783 పోస్టులనే భర్తీచేస్తున్నట్లు ప్రకటించారన్నారు. అలాగే గ్రూప్3లో 3వేలకు పైగా ఖాళీలు ఉంటే 1389 ప్రకటించారన్నారు. అంతేకాకుండా గ్రూప్4లో 25వేలకు పైగా ఉన్న ఖాళీలల్లో కేవలం 8500 పోస్టులను ప్రకటించారన్నారు. అలాగే పిఆర్‌సి రిపోర్టు ప్రకారం టీచర్‌పోస్టులు 25వేల ఖాళీలు ఉన్నాయని తెలిపారు. కావున నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లు న్యాయమైనవని సిఎం రేవంత్‌రెడ్డి అధికారులు, నిరుద్యోగులతో చర్చలు జరిపి పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు ఎర్ర సత్యనారాయణ, నీల వెంకటేష్, అంజి, గొరిగే మల్లేష్‌యాదవ్, వేముల రామకృష్ణ, రేగుల మధుసూధన్ రావు, అనంతయ్య, రాజేందర్, సతీష్‌కుమార్, బలరామ్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ప్రతిపక్ష పాత్ర పోషిస్తే బాగుంటుంది

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిపక్ష పాత్ర పోషిస్తే బాగుంటుందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. శనివారం గాంధీభవన్‌లో మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశం శుభసూచకం అన్నారు. పెండింగ్‌లో ఉన్న అంశాలపై చర్చ జరిగిందన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు ఇరు రాష్ట్రాల్లో సిఎంలు మాట్లాడుతుంటే దీనికి రాజకీయంగా ఉపయోగించుకుని బురద జల్లాలని బిఆర్ఎస్ చూస్తున్నారన్నారు. కెసిఆర్, ఆయన పరివారానికి మనసున పట్టడం లేదన్నారు. కెసిఆర్, జగన్ పదేళ్ల స్వార్థ రాజకీయాలు కోసం సమస్యల పరిష్కారం కోసం చర్చ చేయలేదన్నారు. సిఎంగా కెసిఆర్‌గా ఉన్నప్పుడే ఏడు మండలాలు ఆంధ్రలో కలిపారు కదా అన్నారు. హంతకులే సంతాపం తెలిపినట్లు చేస్తున్నారన్నారు. పార్టీలు వేరు, ప్రభుత్వాలు వేరు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం పని చేస్తుందన్నారు. ఇరు రాష్ట్రాల సిఎంల భేటిని వివాదం చేయాలని చూస్తున్నారన్నారు.

# విద్యుత్ కోసం రూ.60 వేల కోట్ల పెట్టుబడి

## థర్మల్ విద్యుత్ సంస్థ దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ వెల్లడి

**హైదరాబాద్, జులై 6, ప్రభాతవార్త:** ప్రభుత్వ రంగంలోని థర్మల్ పవర్ కంపెనీ దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ విద్యుత్ కోసం దాదాపు 50 నుండి 60 వేల కోట్ల రూపాయల వరకూ పెట్టుబడి పెట్ట నుంది. ఇందులో సోలార్ పవర్ నిమిత్తం 20 వేల కోట్ల రూపాయల మేర పెట్టుబడి పెట్టేందుకు నిర్ణయించింది. ఈ మొత్తాన్ని వచ్చే ఆరేళ్లలో అంటే 2030 సంవత్సరం నాటికి పెట్టుబడి పెట్టనుంది. ఈ మొత్తంతో దామోదర్ వ్యాలీ కార్పొరేషన్ 4 వేల మెగావాట్ల సోలర్ కెపాసిటీని ఏర్పాటు చేయనున్నట్లు ఈ మేరకు ఒక ప్రకటనలో వెల్లడించింది. మొత్తంగా థర్మల్, పంప్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు, సోలార్ కరెంటు ఉత్పత్తికి 2030 నాటికి 50 వేల కోట్ల రూపాయల నుండి 60 వేల కోట్ల రూపాయల వరకూ నిధులు వ్యయం చేయనుంది. థర్మల్, గ్రీన్ ఎనర్జీ కెపాసిటీని అదనంగా 10 వేల మెగా వాట్లు పెంచుకోవాలని ఆలోచన చేస్తోంది.

# టి20లో జింబాబ్వే విజయం

## 13 పరుగుల తేడాతో తొలి మ్యాచ్ కైవసం
## స్వల్ప ఛేదనలో టీమిండియా ఘోర విఫలం




న్యూ ఢిల్లీ: జింబాబ్వేతో జరిగిన తొలి టీ 20 సిరీస్‌లో టీమిండియా ఘోరంగా విఫలమైంది. జింబాబ్వే నిర్దేశించిన స్వల్ప 116 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడంలో భారత యువ టీమ్ చేతులెత్తేసింది. శుభమన్ గిల్, వాషింగ్టన్ సుందర్ మినహా మిగిలిన వారంతా అలా వచ్చి ఇలా ఔటయ్యారు. దీంతో జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 9 పరుగులు నష్టానికి 13 పరుగుల తేడాతో టీమిండియాపై ఘన విజయం సాధించింది. టీ 20, 5 మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా జింబాబ్వేలోని హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో తొలి మ్యాచ్ శనివారం ప్రారంభమైంది. బౌలింగ్‌లో జింబాబ్వేను కట్టడి చేసినా, బ్యాటింగ్‌లో మాత్రం టీమిండియా వైఫల్యం చెందింది. యువ స్పిన్నర్ రవి బిష్ణోయ్ 4/13తో కెరీర్‌లోనే అత్యుత్తమ గణాంకాలు నమోదు చేయగా, ఆతిథ్య జింబాబ్వే జట్టు 115 పరుగులకే పరిమితమైంది. ఆ తర్వాత 116 పరుగుల లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 29 బంతుల్లో 31 పరుగులు, 5 ఫోర్లతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఆ తర్వాత వరుసగా అందరూ పేలవ ప్రదర్శనతో విఫలమయ్యారు. అభిషేక్ శర్మ 4 బంతుల్లో ఒక్క పరుగు కూడా చేయకుండా తొలుత ఔటయ్యాడు. ఇక రుతురాజ్ గైక్వాడ్ 9 బంతుల్లో 7 పరుగులు, రియాన్ పరాగ్ 3 బంతుల్లో 2 పరుగులు, రింకూ సింగ్ 2 బంతులోనే ఒక్క పరుగు కూడా చేయలేకపోయాడు. అలాగే జురెల్ 14 బంతుల్లో 6 పరుగులు, రవి బిష్ణోయ్ 8 బంతుల్లో 9 పరుగులు, అవేష్ ఖాన్ 12 బంతుల్లో 16 పరుగులు, ముఖేష్ కుమార్ 3బంతుల్లో ఒక్క పరుగు కూడా చేయకపోగా, ఖలీల్ అహ్మద్ కూడా అదే దారిలో 1 బంతికే ఔటయ్యాడు. చివర్లో వాషింగ్టన్ సుందర్ 27 పరుగులతో రాణించడంతో నిర్ణీత 19.5 ఓవర్లలో జింబాబ్వే బౌలర్లలో సికిందర్ రజా, టెండాయ్ చటారా తలో 3 వికెట్లు పడగొట్టగా, బ్రియాన్ బెన్నెట్, వెల్లింగ్టన్ తలో ఒక వికెట్ తీశారు. కాగా టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆతిథ్య జింబాబ్వే 90 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆదిలోనే ముఖేశ్ కుమార్ షాకిచ్చాడు. ఓపెనర్ ఇన్నోసెంట్ కియాను ఒక్క పరుగు కూడా చేయ కుండా డకౌట్ చేసి వికెట్ల వతనానికి నాంది పలికాడు. రెండో ఓవర్ నుండే తడబడిన జింబాబ్వే టాపార్డర్‌ను బిష్ణోయ్ డగౌట్ పంపి ఒత్తిడిలోకి నెట్టాడు. ఇక వాషింగ్టన్ సుందర్ 2/11 సైతం ఓ వేయి వేయడంతో జింబాబ్వే ప్రధాన ఆటగాళ్లంతా చేతులెత్తేశారు. 23 పరుగులు చేసిన డియాన్ మైర్స్ సుందర్‌కు రిటర్న్ క్యాచ్ ఇచ్చి ఔట్ కాగా, ఆ తర్వాత బంతికే మసక్జా స్టంపౌటయ్యాడు. జింబాబ్వే వరుస క్రమంలో రెండు వికెట్లు కోల్పోయింది. 12వ ఓవర్ వేసిన ఆవేష్ ఖాన్ బౌలింగ్‌లో ఐదో బంతికి సికిందర్ రాజా ఔట్ కాగా, 6వ బంతికి క్యాంప్‌బెల్ రనౌటయ్యాడు. 21 పరుగులు చేసిన మాధవరే రవి బిష్ణోయ్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డయ్యాడు. క్రీజులోకి మైర్స్ వచ్చాడు. 10 ఓవర్లు ముగిసే సరికి జింబాబ్వే 3 వికెట్ల నష్టానికి 69 పరుగులు చేసింది. 40 పరుగుల వద్ద జింబాబ్వే రెండో వికెట్ పడిపోయింది. 13 ఓవర్లు ముగిసే సరికి జింబాబ్వే 5 వికెట్లు నష్టానికి 77 పరుగులు చేసింది. ఒక దశలో 90 పరుగులకే ఆలౌట్ అయిన నిలిచిన జట్టును క్లైవ్ మదండే 29 పరుగులతో నాటౌట్‌గా ఆదుకున్నాడు. ఆఖరిఓవర్లలో మెరుపు బ్యాటింగ్‌తో జింబాబ్వేకు గౌరవప్రదమైన స్కోర్ అందించాడు. దీంతో నిర్ణీత ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 115 పరుగులు చేసింది.




## సెలక్టర్లకు కనిపించని స్టార్ మిస్సింగ్స్

న్యూ ఢిల్లీ: టీమిండియాలోని పలువురు స్టార్ ప్లేయర్లను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డుకు చెందిన సెలక్టర్లు పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) టీ 20 వరల్డ్ కప్-2024, టీమిండియాకు కొందరు కీలక ఆటగాళ్లను సెలక్టర్లు పక్కనపెట్టారు. ఆ తర్వాత శనివారం నుండి ప్రారంభమైన జింబాబ్వే టూర్‌కు కూడా వారిని ఎంపిక చేయ లేదు. ఈ టూర్‌లో భారత జట్టులోని చాలా మంది స్టార్లను క్రికెట్‌కు దూరం పెట్టారు. తదుపరి ఈ ఆటగాళ్లకు ఇక టీ 20 సిరీస్‌ల్లోనూ ఛాన్స్ ఉంటుదా లేదా అనేది అనుమానమే అవుతోంది. ఈ పరిస్థితుల్లో భారత్ టీ 20 సిరీస్‌లో భారత్ జట్టుకు తిరిగి వచ్చే అవకా శాలు తక్కువగా ఉన్న 5 గురు ఆటగాళ్లను గుర్చి తెలుసుకుందాం. ఆసక్తికరమైన అంశాలు వెలుగు చూశాయి. భారత్ జట్టు అనుభవజ్ఞుడైన వికెట్ కీపర్, బ్యాట్స్‌మన్ కెఎల్ రాహుల్ దేశం కోసం మూడు ఫార్మాట్లలో రెగ్యులర్ భాగమయ్యాడు. అయితే టీ 20 వరల్డ్‌కప్‌జట్టులో చోటు దక్కించుకో లేకపోయాడు. ప్రపంచ కప్‌తో పాటు, జింబాబ్వే పర్యటనకు కూడా రాహుల్‌ను ఎంపిక చేయ లేదు. సెలక్టర్లు నిరంతరం నిర్లక్ష్యం చేయడంతో ఇక అతడు భారత జట్టు కోసం టీ 20 సిరీస్‌లు ఆడటం కష్టమేనని అంతా వేస్తున్నారు. టీమిండియాకు నమ్మకమైన మిడిల్ ఆర్డర్ బ్యాట్స్ మెన్ శ్రేయస్ అయ్యర్ కొన్ని నెలలుగా భారత్ జట్టుకు దూరమయ్యాడు. అయ్యర్ టీ 20 ప్రపంచ కప్ జట్టులో పోటీదారుగా పరిగణించినా అతనిని ఎంపిక చేయలేదు.అయ్యర్ టీ 20 ఫార్మాట్లలోకి పునరాగమనంపై ఆశలు బాగా తగ్గాయి. కాగా టీమిండియా ఫాస్ట్ బౌలర్ సందీప్ శర్మ చాలా ఏళ్లుగా భారత జట్టుకు దూరంగా ఉంటున్నారు. అతను చివర సారిగా 2015లో జింబాబ్వే పర్యట నలో టీ 20 అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. అయితే అప్పటి నుండి అతడు టీమిండియాలోకి తిరిగి తీసుకోలేదు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024లో రాజస్థాన్ రాయల్స్ టీమ్‌లో ఆడిన సందీప్ అందులో మంచి ప్రదర్శన చేశాడు. ఆ తర్వాత టీ 20 వరల్డ్ కప్‌లో స్థానం దొరుకు తుందని ఆశించినా అది నెరవేర లేదు. తదుపరి జింబాబ్వే టూరుకు అయినా ఎంపిక చేస్తారని భావించినా అదీ జరగలేదు. ఇక భారత్ టీ 20 సిరీస్‌ల్లోకి సందీప్ తిరిగివస్తాడనే ఆశ కనుచూపు మేర కనిపించడం లేదు. ఇక భారత్ మిస్టరీ స్పిన్నర్, రైట్ హ్యాండ్ బౌలర్, ఆల్ రౌండర్ వరుణ చక్రవర్తి కూడా చాలా కాలంగా భారత్ జట్టుకు దూరంగా ఉంటున్నాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ల్లో నిరంతరం బంతితో మ్యాజిక్‌ను ప్రదర్శిం చిన వరుణ్, ప్రపంచ కప్‌లోనూ పక్కనపెట్టారు. జింబాబ్వే టూరుకు కూడా ఎంపిక చేయలేదు. ఈ పరిస్థితుల్లో అతను టీ 20 సిరీస్‌ల్లో భారత్‌కు ఆడే అవకాశం కనిపించడం లేదు. ఇక గత కొంత కాలంగా ఇషాన్ కిషన్‌కు భారత జట్టులో చోటు దక్కడం లేదు టీ 20 వరల్డ్ కప్‌కు కూడా ఎంపిక కాలేదు. ఇషాన్ ప్రతిభ చూస్తుంటే కనీసం జింబాబ్వేతో టీ 20 సిరీస్‌లో ఆడతాడని అంతా వేసినా సెలక్టర్లు అతడిని పట్టించుకోలేదు. సెలక్టర్లు పక్కన పెట్టడంతో ఇషాన్ తిరిగి టీ 20 ఫార్మాట్ లోకి వచ్చే అవకాశాలు అరుదుగా ఉన్నాయని భావిస్తున్నారు.

## వింబుల్డన్‌లో ఎట్టకేలకు ప్రీక్వార్టర్స్‌కు అలక్‌రాజ్

న్యూ ఢిల్లీ: డిఫెండింగ్ చాంపియన్ కార్లోస్ అల్క రాజ్ వింబుల్డన్ ఓపెన్ గ్రాండ్ స్లామ్ టెన్నిస్ టోర్నీలో ఓటమి అంచుల నుండి గట్టెక్కి ప్రీక్వార్ట ర్ర్ ఫైనల్స్‌కు చేరాడు. లండన్‌లో జరుగుతున్న పురుషుల సింగిల్స్ మూడో రౌండ్ దాటేందుకే ప్రస్తుత ఫ్రెంచ్ ఓపెన్ ఛాంప్ అష్టకష్టాలు పడ్డాడు. ఐదు సెట్ల పాటు సాగిన సుదీర్ఘ పోరాటంలో ఎట్టకేలకు కార్లోస్ అల్‌కరాజ్ 5-7, 6-2, 4-6,7-6 (7/2), 6-2తో అమెరికాకు చెందిన ఫ్రాన్సెస్ టియాఫోపై చెమటోడ్చి గెలిచాడు. ఈ మ్యాచ్‌లో 29వ సీడ్ టియాఫో స్పెయిన్ స్టార్‌కు చుక్కలు చూపించాడు. దాదాపు ఓడించినంత పని చేశాడు. అలకరాజ్ 1-2 సెట్లతో వెనుకబడిన దశలో నాలుగో సెట్ హోరాహోరీగా సాగింది. స్కోరు 6-6 వద్ద సమయం కాగా, ట్రైబ్రేక్ నిర్వహించారు. ఇందులో పుంజుకున్న అతడు తర్వాత ఆఖరి ఐదో సెట్‌ను సులువుగా గెలుచుకుని ఊపిరి పీల్చుకున్నాడు.

## యూరో కప్ నుండి పోర్చుగల్ ఔట్




న్యూ ఢిల్లీ: యూరో కప్-2024 ఫుట్‌బాల్ టోర్నీలో మాజీ ఛాంపియన్, పోర్చుగల్‌కు చేదు అనుభవం ఎదురైంది. కీలకమైన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో ఫ్రాన్స్ చేతిలో ఓటమిపాలయింది. తద్వారా రిక్తహస్తాలతో టోర్నమెంట్ నుండి నిష్క్రమించింది. ఈ క్రమంలో ప్రతిష్ఠాత్మక యూరో కప్ టోర్నీలో పోర్చుగల్ లెజెండరీ ఫుట్‌బాలర్ క్రిస్టియానో రొనాల్డో శకం ముగిసినట్లయింది. కాగా జర్మనీ వేదికగా జరుగుతున్న యూరో కప్-2024 ఎడిషన్‌లో స్లోవేనియాను ఓడించి క్వార్టర్స్‌లో అడుగుపెట్టిన పోర్చుగల్ తాజాగా ఫ్రాన్స్‌తో తలపడింది. 120 నిమిషాల పాటు సాగిన ఈ కీలక మ్యాచ్‌లో పోర్చుగల్, ఫ్రాన్స్ జట్టు ఒక్క గోల్ కూడా చేయలేకపోయాయి. ఈ నేపథ్యంలో పెనాల్టీ షూటౌట్‌లో బాగంగా ఫ్రాన్స్ 5-3తో పోర్చుగల్‌పై పై చేయి సాధించింది. ఈ క్రమంలో కెలియన్ ఎంబాప్పే బృందం సెమీస్‌కు దూసుకెళ్లింది. మరోవైపు భారీ అంచనాలతో టోర్నీలో అడుగుపెట్టిన పోర్చుగల్ ఇంటిబాట పట్టింది. కాగా 39 ఏళ్ల రొనాల్డోకు జాతీయ జట్టు తరపున ఇదే చివరి మ్యాచ్ కానుంది. ఇందుకు సంబంధించి ఈ పోర్చుగల్ ఆటగాడు ఇప్పటికే సంకేతాలు ఇచ్చాడు. ఇక ఆరోసారి యూరో కప్‌లో భాగమైన రొనాల్డో ఈ టోర్నీలో రికార్డు స్థాయిలో 14 గోల్స్ సాధించాడు. అయితే ఈ సారి మాత్రం షూటౌట్‌లో మినహా గోల్స్ స్కోర్ చేయలేకపోయాడు. ఇక అంతర్జాతీయ ఫుట్‌బాల్ చరిత్రలో క్రిస్టియానో రొనాల్డ్ అత్యధిక గోల్స్ వీరుడిగా కొనసాగుతున్నాడు. పోర్చుగల్ తరపున అతడు 130 గోల్స్ కొట్టాడు. మరోవైపు అర్జెంటీనా దిగ్గజం లియోనెల్ మెస్సీ108 గోల్స్‌తో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. అయితే మెస్సీ ఖాతాలో వరల్డ్ కప్ ఉండగా, రొనాల్డోకు మాత్రం ఆ లోటు అలాగే ఉండిపోయింది. కాగా యూరో కప్-2024లో ఫ్రాన్స్ సెమీ ఫైనల్లో స్పెయిన్‌తో తలపడనుంది.

## సూపర్ బెట్ క్లాసిక్‌లో ప్రజ్ఞానంద ఓటమి

న్యూ ఢిల్లీ: సూపర్ బెట్ క్లాసిక్ కాంపిటీషన్‌లో ప్రపంచ నెంబరు 2 చెస్ ప్లేయర్ ఫాబియానో కరువానా గెలుపొందాడు. రొమానియాలో శనివారం జరిగిన ఈ కాంపిటీషన్‌లో కరువానా ఆఖరి రోజు ప్లేఆఫ్స్‌లో 3-0 తేడాతో నెగ్గాడు. అయితే ఆఖరి రౌండ్ తర్వాత కరువానా, అలీరెజా, ఆర్ ప్రజ్ఞానంద, డీ గుకేశ్ ఈ నలుగురు ఆటగాళ్లు 5 పాయింట్లతో టాప్‌లో ఉన్నారు. దీంతో ఫలితం కోసం టై బ్రేకర్ ఆడాల్సి వచ్చింది. రౌండ్ రాబిన్ పద్ధతిలో కరువానా 3 ర్యాపిడ్ గేమ్‌లు నెగ్గి ఛాంపియన్‌గా నిలిచి 68500 డాలర్ల (57,18,177రూపాయలు) ప్రైజ్‌మనీ దక్కించుకున్నాడు.




## టెక్కీలు జాబ్స్ కోల్పోవడానికి ఏఐ కారణం కాదు!
### ఇన్ఫోసిస్ ఛైర్మన్

ముంబై, జులై 6: చాలా కాలంగా దేశీయ ఐటీ రంగంలో ప్రతిష్టంభన కొనసాగుతోంది. దీనికి అసలు కారణం ఏఐ వినియోగం పెరుగుడటే కారణంగానే ప్రచారం జరుగుతోంది. మరోపక్క టెక్ కంపెనీలు సైలెంట్‌గా ఉద్యోగులను తొలగించడం, కొత్త నియా మకాలను నిలిపివేయడం ఐటీ పరిశ్రమలో పెద్ద గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి. వాస్తవానికి అందరిలో ఉన్న భయంతో ఏఐ సాంకేతికత కారణంగా అనేక మంది టెక్కీలు ఉద్యోగాలను కోల్పోతారని భావిస్తున్నారు. అయితే ఐటి రంగంలో ఉద్యోగుల సంఖ్య తగ్గడానికి వాస్తవంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణం కాదని ఇన్ఫోసిస్ ఛైర్మన్ నందన్ నీలేకని అన్నారు. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎకనామిక్ రీసెర్చ్ అండ్ ఇన్ఫోసిస్ ఛైర్మన్‌గా పనిచేస్తున్న నందన్ నీలేకని ఈ విషయంపై స్పందిం చారు. టెక్కీలు ఉద్యోగాలు కోల్పోవడానికి ఏఐ ఒక్కటే కారణం కాదని అన్నారు. ఐటి రంగంలో ఉద్యోగ అవకాశాలు తగ్గుముఖ ప్రధాన కారణం గత కొన్నిసంవత్స రాలుగా కార్పొరేట్ కంపెనీల విధ్వంస



వ్యయం తగ్గుముఖం పట్టిందన్నారు. దీనికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీఏలాంటి సంబంధం లేదని నీలేకని స్పష్టం చేశారు. అయితే కొత్త టెక్నాల జీ వల్ల ఉద్యోగ నష్టాలు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని కూడా ఆయన అభిప్రాయపడ్డా రు. కొత్త టెక్నాలజీ వచ్చినప్పు డల్లా కొన్ని ఉద్యోగాలు పోతా యని, దీర్ఘకాలంలో చూస్తే అవి కొత్త ఉద్యోగాల సృష్టికి దారి తీస్తుందని అన్నారు. అయితే ప్రస్తుతం ఏఐపై ఉన్న కొన్ని అనుమానాలు నిజమేనని పేర్కొ న్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్ టెక్నాలజీ ద్వారా ప్రజలకు మెరుగైన మార్గంలో సేవలు అందించవచ్చని తెలిపారు. డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో దేశం చాలా లాభపడిందని పేర్కొన్న నందన్ నీలేకని ఆధార్, యుపిఐ మన జీవన విధానాన్ని మార్చాయన్నారు. అదేవిధంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కూడా సానుకూల మార్పులు తీసుకు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ముంబై, జులై 6: సంఖ్య తెలియ దాదాపు ముడేళ్లుగా టెక్ కంపెనీలు తమ ఉద్యోగులను కంటి మీద కునుకు లేకుండా చేస్తు న్నాయి. అనవసరంలో అతిశయోక్తి లేదు. ఎందుకంటే దిగ్గజ సంస్థలు కూడా ఎప్పుడు లేఆఫ్స్ ప్రకటిస్తా యో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఒక్కసారిగా సరిపెట్టకుండా పలు రౌండ్స్‌లో ఉద్యోగాల కోతను నిర్వ హిస్తున్నాయి. తాజాగా ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ మైక్రోసాఫ్ట్ సిబ్బందికి బ్యాడ్ న్యూస్ చెప్పింది. నప్పటికీ, ప్రపంచవ్యాప్తం గా పలు దేశాల్లోని వివిధ టీమ్స్ ప్రభావితం అయినట్లు తెలుస్తోంది. తొలగించబడిన వారు లింక్డ్‌ఇన్‌లో పోస్టులు పెడుతున్నట్లు నివేదించింది. శ్రామిక శక్తి సర్దు బాట్లు అనేవి వ్యాపార నిర్వహణలో అవసరమైన, క్రమమైన భాగమని మైక్రోసాఫ్ట్ ప్రతినిధి వివరిం చారు. ఉద్యోగుల తొలగింపులు ఉన్నప్పటికీ, కంపెనీ భవిష్యత్ వృద్ధితో పాటు కస్టమర్లు, భాగస్వాములకు ప్రాధాన్యత ఇవ్వడం కొనసాగిస్తామని తెలిపారు. అందుకు అనుగుణంగా అవసరమైన చోట్ల పెట్టుబడులు పెట్టేందుకు తాము సిద్ధమని స్పష్టం చేశారు. ఇప్పటికే మైక్రోసాఫ్ట్ ఈ

## మైక్రోసాఫ్ట్‌లో మరోసారి లేఆఫ్స్..





యేడాది పలు రౌండ్ల లేఆఫ్స్ ప్రకటించింది. జనవరిలో తన గేమింగ్ విభాగం నుంచి దాదాపు 2వేల మందికి ఉద్వాసన పలికింది. గత నెలలో అజూర్ క్లౌడ్ యూనిట్, హోలోలెన్స్ మిక్స్- రియాలిటీ టీమ్‌తో సహా వివిధ విభాగాలలో సుమారు వెయ్యి ఉద్యోగాల్లో కోత విధించింది. కంపెనీ తన వర్క్‌ఫోర్స్‌ను క్రమబద్ధీకరణ చరిత్రలో అతిపెద్ద కొనుగోలు అయిన చడానికి కొనసాగుతున్న ప్రయత్నం యాక్టివిజన్ బ్లిజార్డ్‌ను 69 బిలియన్ లో భాగంగా మైక్రోసాఫ్ట్ మరో డాలర్లు వెచ్చించి కొనుగోలు చేసిన రౌండ్ తొలగింపులను ప్రారంభిం అనంతరం ఈ తొలగింపులు చింది. బాధిత ఉద్యోగుల జరిగినట్లు తెలుస్తోంది. కచ్చితమైన

## వాణిజ్యం

ముంబై, జులై 6: దేశంలోని బ్యాంకింగ్ రంగాన్ని రిజర్వ్ బ్యాంక్ కనిపెట్టుకుని ఉంటుంది. ఎందుకంటే బ్యాంకింగ్ రంగం నేరుగా ఆర్థిక వ్యవస్థపై ప్రభావాన్ని చూపిస్తుంది. ఈ క్రమంలో నిబంధనలు పాటించని కంపెనీలపై కఠినంగా వ్యవహరించిన తీరు మనం ఎప్పట్ను చూ గమనిస్తూనే ఉన్నాం. వివరాల్లోకి వెళితే, తాజాగా ప్రభుత్వ యాజమాన్యంలోని పంజాబ్ నేషనల్ బ్యాంకుపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా పెనాల్టీ విధిస్తున్నట్లు ప్రకటించింది. పొందిన కస్టమర్ల గుర్తింపు, వారి చిరునామా లకు సంబంధించిన రికార్డులను భద్రపరచడం లో కూడా ప్రభుత్వ బ్యాంకు విఫలమైందని రిజర్వ్ బ్యాంకు తన ప్రకటనలో స్పష్టంచేసింది.

## పిఎన్‌బికి ఆర్‌బిఐ పెనాల్టీ..

నిబంధనలు పాటించనందుకు గాను రూ.1.31 కోట్ల భారీ జరిమానాను విధించింది. రాయితీ లు, రివార్డులు, రియంబర్స్‌మెంట్‌ల ద్వారా ప్రభుత్వం నుంచి స్వీకరించడిన మొత్తాలకు వ్యతిరేకంగా రెండు రాష్ట్ర ప్రభుత్వ యాజ మాన్యంలోని కార్పొరేషన్‌లకు బ్యాంకు వర్కింగ్ కేపిటల్ డిమాండ్ రుణాలను మంజూరు చేసినందుకు గాను పెనాల్టీ విధించ బడిందని ఆర్‌బిఐ స్పష్టం చేసిం ది. అంతేకాకుండా కొన్ని ఖాతాల్లో వ్యాపార సంబంధాల సమయంలో సెంట్రల్ బ్యాంకు ఆర్‌బిఐ మార్చి 31, 2022 నాటికిబ్యాంకు ఆర్థికస్థితికి సంబంధించిన పర్యవేక్షక మూల్యాం కనం కోసం చట్టబద్దమైన తనిఖీని నిర్వహిం చింది. ఈ క్రమంలో పంజాబ్ నేషనల్ బ్యాంకు ఆర్‌బిఐ ఆదేశాలను, దానికి సంబంధించిన సంబంధిత కరస్పాండెన్స్‌లను పాటించడం లేదని పర్యవేక్షక నిర్ధారణ ఆధారంగా నోటీసు పంపబడింది.




ముంబై, జులై 6: బలహీనమైన డిమాండ్, ద్రవ్యోల్బణం, ప్రతికూల వాతావరణ పరిస్థితులు, తక్కువ వ్యవసాయ-ఉత్పత్తి వృద్ధి కారణంగా ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్ (ఎఫ్ఎంసిజి) స్టాక్లు 2024లో ఇప్పటి వరకు రాణించలేదు. గ్రామీణ డిమాండ్‌లో పునరుద్ధరణ, వాల్యూమ్, మార్జిన్ ఫ్రంట్‌లో కనిపించే గ్రీన్ షూట్‌లతో ఎఫ్ఎంసిజి రంగం ఇప్పుడు క్రమంగా పుంజుకునే మార్గం ప్రతి పదికన ట్రాక్షన్‌ను పొందే అవకాశం కనిపిస్తోంది. సాధారణ రుతుపవనాల అంచనాలు గ్రామీణ డిమాండ్‌కు సహాయపడతాయి. ఇది రంగానికి వెన్నెముకగా ఉంటుంది అని నిపుణులు అన్నారు. దేశీయ మార్కెట్లలో తయా రు చేసిన లేదా దిగుమతి చేసు

## ఎఫ్ఎంసిజి సంస్థలపై నిపుణుల సలహాలు..

లో ఉండని డి-స్ట్రీట్ నిపుణులు, బ్రోకరేజీలు అంచనా వేస్తున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ -జూన్ త్రైమాసికంలో చాలా కంపెనీలకు వినియోగ దారు ప్రధాన వస్తువుల వృద్ధిపథం మెరుగుపడిందని మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. 'అధిక అమ్మ కాలు, రాబడి పెరు గుదల డిఫెన్సివ్ స్టాక్‌లకు కొనుగోలు అవకాశాలను పెంచుతాయి. ఇది బద్దలుకొట్టే అంచన ఉన్నా యి. నిపుణులు సానుకూల దృక్పథాన్ని కొనసాగిస్తు న్నారు. స్థిరమైన ఆర్థిక వ్యవస్థ ద్వారా ఎఫ్ఎంసిజి రంగం భవిష్యత్తు వృద్ధికి అవ కాశం ఉంది' అని చెప్పారు. స్టాక్ స్వల్ప కాలిక కదలికలను అంచనా వేయడం కష్టంగా ఉన్నప్పటికీ, ఎఫ్ఎంసిజి ప్యాక్, మొత్తంగా, మధ్యస్థం నుండి దీర్ఘకాలిక కున్న ముడి పదార్థాలపై ఆధారపడిన రంగానికి వస్తువుల ధరలపై ద్రవ్యోల్బణం చూపిం దని వివరించారు. గత మూడు నెలల్లో, ద్రవ్యోల్బణం తగ్గుదలతో గృహ, వ్యక్తిగత సంరక్షణ కేటగిరీలు, ఎంపిక చేసిన ఆహారం, పానీయాల కేటగిరీలు, ఎంపిక చేసిన ఆహారం, పానీయాల కేటగిరీలలో ఎఫ్ఎంసిజి సీనియర్ తెలిపారు.



ఉంటుంది. ఇది భారతదేశంలో ప్రాసెస్ చేసిన క్రెడిట్ కార్డు బిల్లు చెల్లిం పులను గణనీయంగా ప్రభావితం చేస్తుంది. క్రెడ్, ఫోన్‌పే, బిల్‌డెస్క్ వంటి ఫిన్‌టెక్ వ్యాపారాలు ఈ నిర్ణయం గా గణనీయంగా పడిపోయే అవకాశంఉందని నిపుణులు చెబుతున్నారు. 20 మిలియన్ క్రెడిట్ కార్డులను కలిగి ఉన్న హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, 14 మిలియన్లను కలిగిఉన్న యాక్సిస్ బ్యాంకు ఇంకా భారత్ బిల్ పేమెంట్ సిస్టమ్‌ని ప్రారంభించలేదు. అందువల్ల క్రెడ్, ఫోన్ పే వంటి నాన్-కంప్లైంట్ రుణదాతలు ఇకపై వారికి లేదా ఏదైనా ఇతర బిబిపిఎస్ సభ్యుల ప్లాట్‌ఫామ్‌కు కార్డు బకాయిల ను నిర్వహించడానికి అనుమతి ఉండదు. లావాదేవీ వాల్యూమ్ లలో గణనీయమైన క్షీణత గురించి ఫిన్‌టెక్‌లు ఆందోళన చెందు తున్నాయని నిపుణు లు పేర్కొంటున్నారు. ఇండియాలో క్రెడిట్ కార్డ్ హోల్డర్‌లకు వారి నెల వారీ బిల్లులను చెల్లించడానికి ముఖ్య

న్యూఢిల్లీ, జులై 6: 2024లో ఇప్పటికే రెండు త్రైమాసికాలు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో భారతదేశంలో క్రెడిట్ కార్డుల చెల్లింపు విషయంలో జులై 1 నుంచి కీలక నిబం ధనలు అమల్లోకి వచ్చాయి. జులై 1 నుంచి హెచ్‌డిఎఫ్‌సి, యాక్సిస్‌బ్యాంకు

## క్రెడిట్ కార్డుల ఖాతాదారులకు అలర్ట్..

వంటి ప్రధాన బ్యాంకుల క్రెడిట్ కార్డులు ఉన్న కస్టమర్‌లు ఇకపై తమ క్రెడిట్ కార్డ్ బిల్లులను సెటిల్ చేయడానికి థర్డ్ పార్టీ యాప్‌ను ఉప యోగించలేరు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించే భారత్ బిల్ పేమెంట్ సిస్టమ్‌తో ఈ యాప్‌ల అనుసంధానం లేకపోవ డం వల్ల ఆర్‌బిఐ ఈ తాజా నియమాలను అమల్లోకి తీసుకొచ్చింది. కస్ట మర్లు తమ క్రెడిట్‌కార్డుబిల్లు చెల్లింపులను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా లేదా నేరుగా బ్యాంకుల సొంత ప్లాట్ ఫామ్‌ల ద్వారా చేయాల్సి




ఎంపికలు ఉన్నాయి. ఆటో-డెబిట్‌ల నెట్‌బ్యాంకింగ్, థర్డ్ పార్టీ అప్లికేషన్లు, థర్డ్ పార్టీ దరఖాస్తు ప్రక్రియ జూన్ 30న ముగుస్తుంది. ఈ సమయంలో మొదటి రెండు ఆపరేషన్ మోడ్‌లు కొనసాగుతాయి. బిబిపిఎస్ వెబ్‌సైట్ ప్రకారం కేటగిరీ క్రెడిట్ కార్డు కింద భారత్ బిల్ చెల్లింపుల‌పై ప్రత్యక్షంగా ఉన్న బ్యాంకులుగా ఏయూ స్మాల్ ఫైనాన్స్‌బ్యాంకు, బ్యాంకు ఆఫ్ బరోడా, కెనరాబ్యాంకు, ఫెడరల్‌బ్యాంకు, ఐసిఐసిఐ, ఐడిబిఐ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, కోటక్ మహీంద్రా, పంజాబ్ నేషనల్ బ్యాంకు, సరస్వత్ బ్యాంకు ప్రారంభించలేదు.

ముంబై, జులై 6: కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్ అతి త్వరలో ఈ ఆర్థిక యేడాదికిగాను పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు రెడీ అవుతోంది. ఈ సందర్భంగా ఉద్యోగులకు సంబంధించిన పలు నిబంధనలు మారున్నా ఇప్పటికే కీలక నిర్ణయం తీసుకుంది. ప్రావిడెంట్ ఫండ్ నుంచి ఎస్ఐపిస్ వరకు కీలక రూల్స్ ఛేంజ్ చేసింది. కాగా ఎప్పటి నుంచో ఉన్న డిమాండ్‌పై తాజాగా దృష్టిపెడుతున్నట్లు ఆర్థిక శాఖ వర్గాలు చెబుతున్నాయి. దశాబ్దం పాటు స్తబ్దుగా ఉన్న చేసింది. సామాజిక భద్రత కోడ్ 2020 ప్రకారం లక్షలాది మంది అసంఘటిత, గిగ్, ప్లాట్ ఫారమ్, వ్యవసాయ కార్మికులను ప్రావిడెంట్ ఫండ్ కిందకు చేర్చాలని కార్మికసంఘాలు పిలుపు నిచ్చాయి. ఈ ప్రయ త్నంలో భాగంగా రాబోయే బడ్జెట్‌లో

## ప్రావిడెండ్ ఫండ్‌లో కీలక మార్పులు..

ప్రావిడెంట్ పరిమితిని పెంచేందుకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 15 వేలుగా ఉన్న ఈ లిమిట్‌ను 25వేలకు పెంచవచ్చని కూడా నివేదికలు వెలువడుతున్నాయి. ఈ నవరణతో సామాజిక భద్రత పథకం పరిధి ని విస్తరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కేంద్రం చివరిగా 2014 లో ఉద్యోగుల భవిష్యనిధి కింద వేతనాల పరిమితిని సవరించింది. 1 సెప్టెం బర్, 2015 నుంచి పీఎఫ్ మొత్తాన్ని 6వేల500 నుంచి 15వేలకి పెంచింది. కాగా ఇప్పటివరకు దాదాపు 9 సార్లు ఈవిధంగా లిమిట్ కి మార్పులు సామాజిక భద్రతా నిధిని ఏర్పాటు చేయాలని కోరు తున్నాయి. ఈ మేరకు ఆర్థిక మంత్రి నిర్మలమ్మ ను గత నెలలో కలిసిన తర్వాత 10కేంద్ర కార్మిక సంఘాలు ప్రకటన విడు దల చేశాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.